# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 210 | ఆదివారం 27-7-2025 | పేజీలు : 12 | వెల-3




పల్లె వెలుగు నంద్యాల.

## అంతరించిపోతున్న అడవి సంపద.

పట్టణానికి భారీగా తరలివస్తున్న అడవి కలప.

ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి.

చోద్యం చేస్తూ మామూళ్ల మత్తులో అధికారులు .

తనిఖీలు శూన్యం.



## పలాస అభివృద్ధికి మాస్టర్‌ప్లాన్

పలాస-కాశీబుగ్గ మునిసిపాలిటీ వ్యూ

భవిష్యత్ అవసరాల దృష్ట్యా

మునిసిపాలిటీలో మార్పులు

కొత్తగా 21 రెవెన్యూ గ్రామాలు చేరిక

గెజిట్ నోటిఫికేషన్‌పై అభిప్రాయాల స్వీకరణ

2లో

పలాస-కాశీబుగ్గ మునిసిపాలిటీని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు రంగం సిద్ధమవుతోంది. భవిష్యత్ అవసరాల దృష్ట్యా మాస్టర్‌ప్లాన్ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు పలాస-కాశీబుగ్గ మునిసిపాలిటీని సుడా(శ్రీకాకుళం పట్టణాభివృద్ధి సంస్థ) పరిధిలోకి తీసుకువచ్చి 2046 సంవత్సరం వరకూ అవసరాలకు తగిన విధంగా అభివృద్ధి చేయనుంది. దీనికి సంబంధించి జేసీ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ ఇటీవల గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. 30 రోజుల్లోగా ప్రజలు తమ అభిప్రాయాలు చెప్పేందుకు గడువు విధించారు. అనంతరం మాస్టర్‌ప్లాన్ అమలుకు శ్రీకారం చుట్టే అవకాశం ఉంది. జిల్లాకేంద్రమైన శ్రీకాకుళం తర్వాత శరవేగంగా అభివృద్ధి చెందుతున్న

## ఉచిత బస్సులో రాష్ట్రమంతా తిరగొచ్చు



ప్రత్యేకంగా ఐదు రకాల బస్సులు

2లో

ఆటోడ్రైవర్లకు ప్రత్యేక పథకం.. త్వరలో వివరాలు

మంత్రి లోకేశ్ చొరవతోనే: మంత్రి అచ్చెన్నాయుడు



## పెట్టుబడుల సాధనే లక్ష్యం

బ్రాండ్ ఏపీ ప్రచారంపైనా దృష్టి

సింగపూర్‌లో సీఎం చంద్రబాబు బిజీ షెడ్యూల్

5 రోజులు.. 29 కార్యక్రమాలు మంత్రులు, పారిశ్రామికవర్గాలతో చర్చలు

2లో

ఆ దేశాధ్యక్షుడితోనూ సమావేశం

నేడు తెలుగు డయాస్పోరా భేటీకి హాజరు

విదేశాల్లో ఏపీ యువతకు ఉద్యోగాలపై చర్చ

పీ4లో భాగస్వామ్యం కావాలని పిలుపు

## అశోక్ గజపతిరాజు కి శుభాకాంక్షలు: నారా లోకేశ్

## తెలంగాణకు గురుశిష్యుల ద్రోహం

బనకచర్లతో గోదావరి జలాలకు ఎసరు

నది జలాల వాటాలు ముందుగా తేల్చండి

లేదంటే మరో తెలంగాణ ఉద్యమం తప్పదు: హరీశ్



గోవా గవర్నర్ గా అశోక్ గజపతిరాజు నేడు ప్రమాణ స్వీకారం

2లో

హాజరైన ఏపీ మంత్రి నారా లోకేశ్



# అంతరించిపోతున్న అడవి సంపద.

రాష్ట్రములో అడవి సంపద అంతరించిపోతున్నది. నంద్యాల జిల్లాకు భారీగా అడవి కలప పట్టణానికి చేరుతుంది. అడవి నుండి పట్టణానికి తరలిస్తున్న కల్పకు ఎటువంటి అనుమతులు లేకుండా తరలిస్తుండడంతో, ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండిపడుతున్నది. అడవి నుండి తరలిపోతున్న అడవి సంపద పై తనిఖీలు చేయవలసిన అధికారులు చోద్యం చేస్తూ మామూళ్ల మత్తులో జోగుతున్నారని విమర్శలు గుప్పుమంటున్నాయి. పట్టణానికి తరలివస్తున్న అడవి కల్పపై అధికారులు తనిఖీలు శూన్యమని, అధికారులకు ప్రతినెల మామూలు చేరుతుండడంతో అధికారులు తమ సీట్లకే పరిమితమై ఫెవికిక్కుల అతుక్కుపోయారని పలువురు నుండి విమర్శలు వస్తున్నాయి. పట్టణానికి చేరుతున్న అడవి కల్పపై పట్టణ ప్రజలకు చాలా అనుమానాలు దారితీస్తుందని, అడవి సంపద ఈతరంగా అనుమతులు లేకుండా తరలిస్తే ప్రభుత్వానికి చాలా నష్టం వాటిల్లుతుందని, ప్రజల్లో గుసగుసలు మొదలయ్యాయి. నంద్యాల జిల్లాలో అటవీ శాఖ అధికారులు జిల్లా స్థాయిలో ఉన్న ఏమాత్రం తనిఖీలు చేయకపోవడంతోనే అడవి కల్పకు ఎటువంటి అనుమతులు లేకుండా పట్టణానికి పట్టపగలే వ్యాపారుల వద్దకు తరలి వస్తుందని పలువురు వాబోతున్నారు. నంద్యాల జిల్లాలో చాలాచోట్ల అడవికల్ప తెప్పించి కొంతమంది వ్యాపారులు కోట్లకు పడిగెత్తారని, అడవి కల్ప ఎకరాలు చేస్తున్న వ్యాపారులకు ప్రభుత్వ అనుమతులు ఉన్నాయో లేదో అటవీ శాఖ అధికారులు పరిశీలించవలసి ఉందని పలువురు చర్చించుకుంటున్నారు. నంద్యాల జిల్లాకు తరలివస్తున్న అడవి కలపాపై జిల్లా అటవీ అధికారులు ప్రత్యేక నిఘా ఉంచి ప్రభుత్వానికి ఆదాయం చేకూర్చేలా చర్యలు తీసుకుంటూ, అనుమతులు లేకుండా అడవి కల్ప విక్రయాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటూ, జిల్లాలో అటవీ అధికారులు మమ్మరముగా తనిఖీలు చేయాలని పలువురు కోరుతున్నారు.

**అడవి కల్పపై ప్రత్యేక నిఘా ఉంచాం.**

**అనుమతులు లేకుండా అడవి కల్ప తరలిస్తే కఠినమైన చర్యలు చేపడతాం.**

**అటవీ శాఖ జిల్లా డి ఎఫ్ ఓ నాగమనేశ్వరి.** అడవి కల్పపై ప్రత్యేక నిఘా ఉంచామని, అడవి కల్ప అనుమతులు లేకుండా తరలిస్తే ఎంతటి వారైనా వారిపై కఠిన చర్యలు చేపడతామని అటవీ శాఖ జిల్లా డి ఎఫ్ ఓ నాగమనేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా డి ఎఫ్ ఓ మాట్లాడుతూ జిల్లాలో అడవి నుంచి వస్తున్న కలపపై ప్రత్యేక నిఘా ఉంచుతామని, దొంగ చాటుగా అడవి కల్ప జిల్లాకు తరలించి అమ్మకాలు చేస్తూ అధికారులకు ఎటువంటి మామూలు ఇవ్వడం లేదని ఇవన్నీ అవాస్తవమని తెలిపారు. జిల్లాకు తరలిస్తున్న అడవి కల్పపై ప్రత్యేక నిఘా ఉంచి ప్రభుత్వానికి ఆదాయం చేకూర్చేలా చర్యలు తీసుకుంటూ, జిల్లాలో మమ్మరంగా తనిఖీలు నిర్వహించి అడవి సంపదను కాపాడుదామని తెలిపారు.

# పారిశుధ్య కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్‌లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిం చాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి అన్నారు. శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చాడ వెంకటరెడ్డి హైద రా బాద్‌లో తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కలిశారు. దక్షణ కాశి గా పేరుగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో కొన్ని సంవత్సరాలుగా కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో దాదాపు 200 మంది పారిశుధ్య కార్మికులు విధులు నిర్వహిస్తున్న వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని మంత్రి కొండా సురేఖకు చాడ వెంకటరెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లా ఏఐటీయూసీ నాయకులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భం గా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ దేవస్థానంలో పనిచేస్తున్న పారి శుధ్య కార్మికులకు కాంట్రాక్టర్ ద్వారా సంగం వేతనం మాత్రమే వస్తుందని ఆ వేతనాలు కూడా గత మూడు నెలలుగా ఇవ్వడం లేదన్నారు. కాంట్రాక్టు పద్ధతిలో కాకుండా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉద్యోగులుగా గుర్తించి కార్మికులకు నెలకు రూ.26వేలు ఇవ్వా లని, ఐడీ కార్డులు, ఈఎస్ఐ, పీఎఫ్, హెల్త్‌కార్డులు, ప్రమాధ బీమా సౌకర్యం రూ.25లక్షలు కల్పించాలని మంత్రిని కోరారు. కార్మికులకు రోజుకు ఎనిమిద గంటల పని విధానాన్ని అమలు చేస్తూ, అదనపు పని గంటలకు అదనపు వేతనం చెల్లించాలని, రిటైర్మెంట్ తరువాత పెన్షన్ సౌకర్యల కల్పించాలని కోరారు. వేములవాడ దేవాలయానికి నిత్యం పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా అదనపు సిబ్బంది ని నియమించాలని కోరారు. మంత్రికి వినతిపత్రం అందించిన వారిలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు అజ్జ వేణు, ప్రధాన కార్యద ర్శి కదారి రాములు, కార్మికులు వి కీతవ్వ, రేణుక ఉన్నారు.

# తెలంగాణకు గురుశిష్యుల ద్రోహం

రేవంత్‌రెడ్డి పాలనలో తెలంగాణ అస్తిత్వం ప్రమాదంలో పడిందని, బనకచర్ల ప్రాజెక్టుతో గోదావరి జలాలను ఆంధ్రాకు తరలించే కుట్ర జరుగుతోందని బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. తెలంగాణ నీళ్లు ఆంధ్రాకు, నిధులు రాహుల్‌కు వెళ్తున్నాయని విమర్శించారు. గురు శిష్యులైన చంద్రబాబు, రేవంత్‌రెడ్డి కలిసి తెలంగాణకు ద్రోహం చేస్తున్నారని విమర్శించారు. గోదావరి జలాల్లో ఆంధ్రా, తెలంగాణ వాటాలు తేల్చిన తర్వాతే బనకచర్లపై ముందుకు సాగాలని డిమాండ్ చేశారు. లేదంటే మరో తెలంగాణ ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఉప్పల్ నియోజకవర్గంలోని మల్లాపూర్‌లో శనివారం నిర్వహించిన బీఆర్ఎస్‌వీ రాష్ట్ర స్థాయి సదస్సులో గోదావరి జలాలు–బనకచర్ల ప్రాజెక్టుపై ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ద్రోహులెవరన్న దానిపై చరిత్ర రాస్తే మొదటి పేరు చంద్రబాబు, రెండో పేరు రేవంత్‌రెడ్డిదే ఉంటుందని వ్యాఖ్యానించారు. నాడు తెలంగాణ ఉద్యమానికి ద్రోహం చేసిన రేవంత్‌రెడ్డి... నేడు గోదావరి జలాలను ఆంధ్రాకు కట్టబెట్టేందుకు అండగా నిలుస్తున్నారని ఆరోపించారు. "62వేల కోట్లుగా ఉన్న రాష్ట్ర బడ్జెట్‌ను బీఆర్ఎస్ దిగిపోయే నాటికి 3లక్షల కోట్ల దాకా తెచ్చాం. కేంద్రాన్ని ఒప్పించి రాష్ట్రపతి ఉత్తర్వుల్లో మార్పులు చేసి 95శాతం ఉద్యోగాలు తెలంగాణ యువకులకే వచ్చేలా చేశాం. తెలంగాణ ఉద్యమంలో ముందుండి కొట్లాడిన విద్యార్థులకు.. రాజకీయ పదవులు ఇచ్చాం.

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, ఆంధ్రాలోని టీడీపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కలిసి తెలంగాణ హక్కులకు భంగం కలిగించే కుట్రలు పన్నుతున్నాయి. తెలంగాణ పల్లెల్లో తెలంగాణకు మరోసారి జరుగుతున్న అన్యాయాన్ని విద్యార్థులుగా మీరంతా పల్లెలకు వెళ్లి ప్రజలకు తెలియజేయాలి. గురు శిష్యులు చంద్రబాబు, రేవంత్‌లు తెలంగాణకు చేస్తున్న ద్రోహాన్ని పూసగుచ్చినట్లు చెప్పాలి." అని సూచించారు.

# ఉచిత బస్సులో రాష్ట్రమంతా తిరగొచ్చు

మహిళలు రాష్ట్రమంతటా ప్రయాణించేలా ఉచిత బస్సు పథకానికి రూపకల్పన జరుగుతోందని మంత్రి అచ్చెనాయుడు వెల్లడించారు. ఆగస్టు 15 నుంచి ఈ పథకం అమలవుతుందని గుర్తుచేశారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం అన్నవరంలో శనివారం జరిగిన 'సుపరిపాలన–తొలిఅడుగు' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇటీవల ఆర్టీసీ అధికారులతో తాను, మంత్రి లోకేశ్ సమావేశమయ్యామన్నారు. ఆ సందర్భంలో, రాష్ట్ర మహిళలు పనిలేకుండా ప్రయాణించరని, దానికి అనుగుణంగా ఉచిత ప్రయాణం జిల్లాకే పరిమితం కాకుండా రాష్ట్రమంతా అమలు చేయాలని లోకేశ్ ఆదేశించినట్లు తెలిపారు. ఈ మేరకు ఐదు రకాల బస్సులను ప్రవేశపెడుతున్నామన్నారు. అదే సమయంలో ఆటోడ్రైవర్లు ఇబ్బంది పడకుండా వారికి ప్రత్యేక పథకం అమలు చేస్తామని, దాన్ని త్వరలోనే వెల్లడిస్తామని స్పష్టం చేశారు. ఇటీవల బాధితులకు సీఎం సహాయనిధి ద్వారా ఇస్తున్న సాయంలో అధికశాతం నాటి ప్రభుత్వంలో నాసిరకం మద్యం తాగి కిడ్నీ, లివర్ పాడైన కేసులు ఉన్నాయని తెలిపారు. అన్నదాత సుఖీభవ కింద 54లక్షల మంది రైతులకు మూడు విడతల్లో కేంద్రం ఇచ్చే రూ.6 వేలతో కలిపి రూ.20 వేలు అందజేస్తామన్నారు. పరిశ్రమల స్థాపన కోసం సీఎం అహర్నిశలూ కష్టపడుతున్నా, కొందరు పారిశ్రామికవేత్తలు 'మీ రాష్ట్రంలో అవినీతి భూతం ఉందని, అది ఉంటే తాము రాలేమ'ని చెబుతున్నారని వ్యాఖ్యానించారు. రాష్ట్ర భవిష్యత్ కోసం, మరోసారి ఆ భూతం రాకుండా తరిమికొట్టాల్సిన బాధ్యత ప్రజల చేతిలోనే ఉందని అచ్చెన్న అన్నారు.

# పెట్టుబడుల సాధనే లక్ష్యం

పెట్టుబడుల సాధనే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సింగపూర్ పర్యటన సాగనుంది. బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ప్రమోషన్ కూడా అందులో భాగం కానుంది. శనివారం రాత్రి 11 గంటలకు హైదరాబాద్ నుంచి బయలుదేరిన చంద్రబాబు నేతృత్వంలోని బృందం ఆదివారం ఉదయం సింగపూర్‌కు చేరుకున్నదే తడవుగా బిజీబిజీగా గడపనుంది. ఐదు రోజుల పర్యటనలో భాగంగా చంద్రబాబు ప్రముఖ పారిశ్రామికవేత్తలు, సంస్థల ప్రతినిధులుతో భేటీ అవుతారు. ఈ పర్యటనలో సీఎం మొత్తం 29 కార్యక్రమాల్లో పాల్గొంటారు. అందులో 6 ప్రభుత్వ భేటీలు, 14 వన్ టు వన్ సమావేశాలు, 4 సందర్శనలు, మూడు రౌండ్ టేబుల్ సమావేశాలు, ఒక డయాస్పోరా సమావేశం, ఒక రోడ్‌షో కార్యక్రమం ఉన్నాయి. రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా ఐటీ, పరిశ్రమలు, అర్బన్ డెవలప్‌మెంట్, క్రీడలు, నౌకాశ్రయాలు, ఫిన్‌టెక్ రంగాల్లో అంతర్జాతీయ భాగస్వామ్య అవకాశాలపై పారిశ్రామికవేత్తలతో సీఎం చర్చలు జరపనున్నారు. ఈ పర్యటనతో అంతర్జాతీయ పెట్టుబడుల రాకకు గేట్‌వేగా ఏపీ మారనుంది. క్రీడారంగం అభివృద్ధితోపాటు పోర్టు ఆధారిత పరిశ్రమల అభివృద్ధికి ముందడుగుగా నిలవనుంది. **తొలి రోజు నుంచే బిజీ.. బిజీ..** సింగపూర్ చాంఘీ విమానాశ్రయం నుంచి హోటల్ కు చేరుకున్న వెంటనే చంద్రబాబు షెడ్యూల్ మొదలవుతుంది. తొలుత సింగపూర్‌లోని భారత్ హైకమిషనర్ శిల్పక్ అంబులేతో భేటీ అవుతారు. ఉదయం 11.30కు నిర్మాణ రంగంలో ప్రపంచవ్యాప్తంగా పేరొందిన సింగపూర్‌కు చెందిన కన్సెల్టెన్సీ సంస్థ సుర్బనా జురాంగ్ ప్రతినిధులతో సమావేశం అవుతారు.

మధ్యా హ్నం 12.30 గంటలకు ఎవర్‌సెండాయ్ ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ తన్‌శ్రీ డాటో నాథన్‌ను కలసి మాట్లాడతారు. ప్రపంచస్థాయి స్ట్రక్చరల్ స్టీల్ అండ్ కన్‌స్ట్రక్షన్ కంపెనీగా ఎవర్‌సెండాయ్‌కి గుర్తింపు ఉంది.

# పలాస అభివృద్ధికి మాస్టర్‌ప్లాన్

పలాస–కాశీబుగ్గను పూర్తిస్థాయిలో పట్టణీకరించేందుకు ఈ మాస్టర్‌ప్లాన్ ఎంతో దోహదం చేస్తుంది. ప్రస్తుతం పలాస–కాశీబుగ్గ పరిధిలో మొత్తం 25 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. మాస్టర్‌ప్లాన్‌లో కొత్తగా 21 రెవెన్యూ గ్రామాలను చేర్పించారు. అందులో కైజోల, సున్నాడ, శాసనం, రాజగోపాలపురం, కంబిరిగాం, ఈదురాపల్లి, కేదారిపురం, సొగిడియా, పండాశాసనం, బ్రాహ్మణతర్లా, అనంతగిరి, కిష్టపురం, లక్ష్మీపురం, గరుడఖండి, బట్టుపాడు, మహదేవపురం, గోపాలపురం, నగరంపల్లి, పెద్దబడాం, రాజాం గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాలన్నీ పలాస–కాశీబుగ్గ మునిసిపాలిటీలో మాస్టర్‌ప్లాన్ కింద వస్తాయి. ఇప్పటికే దీనికి సంబంధించి సమగ్ర సర్వే నిర్వహించి సుడా పట్టణాభివృద్ధిలోకి తీసుకురానున్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా 20, 40 అడుగుల వెడల్పుతో రహదారులు నిర్మాణం జరగనున్నాయి. మొత్తం ఈ ప్రాంతాలన్నీ జోన్లవారిగా విభజించి అభివృద్ధి చేయనున్నారు. రెసిడెన్సియల్ కాంప్లెక్స్‌లు, పారిశ్రామికవాడలు, కమర్షియల్ ప్రాంతాలు, అగ్రికల్చర్ జోన్లు, విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణాలు, పెట్రోలు బంకులు మొత్తం అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుంది. పథకమంతా జాతీయరహదారికి అనుసంధానం చేసి గ్రామాలు, పట్టణాభివృద్ధి జరిపేందుకు పొందిపరిచారు. ఇప్పటికే పలాస–కాశీబుగ్గ.. జీడి పారిశ్రామికవాడగా ప్రపంచస్థాయిలో గుర్తింపు పొందిన విషయం విధితమే. మన జీడిపప్పుకు జాతీయస్థాయి అవార్డు కూడా లభించింది. ఈ నేప?థ్యంలో మాస్టర్‌ప్లాన్ భవిష్యత్ అవసరాలకు అమలైతే జిల్లాకేంద్రం తరువాత ఆ స్థాయిలో జంట పట్టణాలు సుందరీకరణకు అవకాశం ఉంటుందని జంట పట్టణ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. **అభివృద్ధి అవసరం** భవిష్యత్ అవసరాలకు పలాస–కాశీబుగ్గ అభివృద్ధి చేయడం ఎంతో అవసరం ఉంది. శరవేగంతో పట్టణీకరణ జరుగుతున్న సమయంలో మాస్టర్‌ప్లాన్ అమలైతే విశాలమైన రహదారులు, ప్రజలకు అవసరమయ్యే అభివృద్ధి జరుగుతుంది. దీనికి సంబంధించి ముసాయిదా ఇప్పటికే విడుదల చేశాం. ప్రజల అభ్యంతరాలు స్వీకరించి దానికి అనుగుణంగా అభివృద్ధి చేస్తాం.

# 'ప్లీజ్.. మమ్మల్ని కాపాడండి'

## లారీ చక్రాల కింద ఇరుక్కుపోయిన బీటెక్ విద్యార్థిని ఆర్తనాదాలు

## షాద్‌నగర్‌లో ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన ట్యాంకర్ లారీ

## తండ్రీకూతుళ్ల దుర్మరణం

రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రీ కూతుళ్లు మరణించారు. అయితే, లారీచక్రాల మధ్య ఇరుక్కుపోయిన కూతురు(బీటెక్ విద్యార్థిని) మృత్యువుతో పోరాడుతూ.. 'ప్లీజ్ మమ్మల్ని కాపాడండి' అంటూ ఆర్తనాదాలు పెట్టడం అక్కడున్న వారి హృదయాలను కలచివేసింది. షాద్‌నగర్‌కు చెందిన మశ్చేందర్ (48) రియల్ ఎస్టేట్ వ్యాపారి కాగా ఆయన ఏకైక కుమార్తె మైత్రి(23) శంషాబాద్‌లోని వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ఫైనలియర్ చదువుతోంది. ఎప్పట్లాగే శనివారం ఉదయం కుమార్తెను బస్టాండ్‌లో దింపేందుకు మశ్చేందర్ ద్విచక్రవాహనంపై బయలుదేరగా.. షాద్‌నగర్ కూడలిలో ఆయిల్ ట్యాంకర్ లారీ ఢీకొట్టింది. మశ్చేందర్ అక్కడికక్కడే మరణించగా.. తీవ్రంగా గాయపడిన మైత్రి లారీ వెనుక చక్రాల మధ్య ఇరుక్కుపోయింది. కొన ఊపిరితో ఉన్న మైత్రి.. 'మమ్మల్ని కాపాడండి.. మా కుటుం బ సభ్యులకు సమాచారం ఇవ్వండి' అని అక్కడున్న వారిని వేడుకుంది. ఓ బుక్‌స్టాల్ యజమాని మైత్రి ఫోన్ తీసుకుని ఆమె కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చే యత్నంలో ఉండగా.. మైత్రి స్నేహితురాలి నుంచి ఫోన్ వచ్చింది. బుక్‌స్టాల్ యజమాని.. ఆమెకు పరిస్థితిని వివరించగా.. ఆమె మైత్రి కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చింది. వారు ఘటనాస్థలికి చేరే లోపే మైత్రి కూడా ప్రాణాలు కోల్పోయింది. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా, తండ్రీకూతుళ్ల మృతిపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, విచారం వ్యక్తం చేశారు.



# ప్రజలు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## డాక్టర్ అజ్మీర ప్రశాంత్ నాయక్

ములుగు జిల్లా బ్యూరో,(పల్లె వెలుగు జూలై 26 : ఏటూర్ నాగారం పరిసర ప్రాంత గ్రామాల ప్రజలకు అతిసార వ్యాధి వైరస్ లు మరియు బ్యాక్టీరియా, పరాన్న జీవుల సంక్రమిస్తుంది. వర్షాకాలంలో కలుషితమైన ఆహారం, నిల్వ ఉన్న ఆహార పదార్థాలు తినడం వల్ల అతిసార వ్యాధి సమస్యలు వస్తాయని వైద్య నిపుణులు డాక్టర్ అజ్మీర ప్రశాంత్ నాయక్ ప్రజలకు సూచనలు చేశారు ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలు వారి వారి ఇంటి చుట్టూ ఉన్న పరిసరాల శుభ్రత పాటించి దోమలు రాకుండా చూసుకోవాలి. ప్రతి ఒక్కరూ ఇంటిలో దోమతెరలు వాడుకోవాలి ప్రతి ఒక్కరూ ఇంటి ముందు నీటి నిల్వ ఉంచకుండా పూల కుండి లో మురికి కాలువలో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. నీళ్లు నిల్వ ఉండడం వల్ల మలేరియా డెంగ్యూ జ్వరాలు వచ్చే ప్రమాదం ఉంది అని పరిశుభ్రత పాటించకుండా అనారోగ్యంతో బాధపడాల్సి వస్తుంది ప్రతి ఒక్కరు. అవగాహనతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, మరియు అతిసార వ్యాధిపట్ల కూడా జాగ్రత్తలుతీసుకోవాలన్నారు.

అతిసారా వ్యాధి లక్షణాలు: -వాంతులు, విరేచనాలు కడుపునొప్పి, పొత్తి కడుపు వందెసినట్లుందుట, దాహం మరియు నోరు ఎండిపోవడం ఇలాంటి లక్షణాలు కనబడిన వెంటనే వైద్య నిపుణులు సంప్రదించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు వర్షాకాల సీజన్లో పాటించవలసిన జాగ్రత్తలు:- మూత్ర, మలవిసర్జనల తరువాత, శుభ్రత పాటించాలి అన్నం తినే ముందు శుభ్రంగా చేతులు కడుక్కోవాలి. కాచి చల్లార్చిన నీరు గాలి వేడివేడి ఆహార పదార్థాలు తినాలి. ఆహార పదార్థాలపై మూతలు ఉండాలి. వ్యక్తిగత శుభ్రత, పరిసరాల శుభ్రత చాలా ముఖ్యం. రోడ్ల పక్కల ఉండే ఆహారం తినకపోవడం మంచిది. కావున తగిన జాగ్రత్తలతో పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని డాక్టర్ ప్రశాంత్ నాయక్ ప్రజలకు వివరించారు



# భద్రాచలం వద్ద 32 అడుగులు దాటిన గోదావరి నీటిమట్టం

తెలంగాణలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు భారీగా వచ్చి చేరుతుండటంతో భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. శనివారం ఉదయం ఏడు గంటల సమయానికి గోదావరి నీటిమట్టం 32.5 అడుగులకు పైగా నమోదైంది. నీటిమట్టం పెరుగుదల కారణంగా స్నాన ఘట్టాల వద్ద మెట్లు వరద నీటిలో మునిగిపోయాయి. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద ప్రవాహం కొనసాగితే భద్రాచలం వద్ద నీటిమట్టం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. దుమ్ముగూడెం మండలం పరిధిలోని పర్ణశాల వద్ద నార చీరల ప్రదేశానికి వరద నీరు చేరడంతో పర్యాటకులను అనుమతించడం లేదు.

చర్ల మండలంలోని తాలిపేరు జలాశయానికి ఎగువ ప్రాంతం నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. భద్రాచలం పట్టణంలోకి స్లూయిజ్‌ల ద్వారా వరద నీరు ప్రవేశించకుండా నిరోధించడానికి అధికారులు మోటార్లను ఏర్పాటు చేశారు.

# పంచాయతీలలో పడకేసిన అభివృద్ధి



### జిల్లా అంతటా ఇదే పరిస్థితి
### నిధులు లేవంటున్న అధికారులు
### 15వ ఆర్థిక సంఘం నిధులు ఏమైనట్లు?
### చేతులెత్తేస్తున్న సర్పంచులు

బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 26: గ్రామ పంచాయతీల పరిధిలో అభివృద్ధి అటకెక్కింది. నిధులు లేక పంచాయతీలు నీరసించి చిక్కి శల్యమై పోతున్నాయి. నిధుల గురించి అడిగే నాథుడు లేడు సరి కదా, పట్టించుకునే దిక్కు కూడా కరువైపోయింది. గ్రామపంచాయతీలలో అది చేయండి ఇది చేయండి అంటూ ఉన్నతాధికారులు ఆర్డర్లు వేయడమే తప్ప, పంచాయతీలకు నిధులు మంజూరు కావడం లేదన్న విషయాన్ని ఉన్నత అధికారులు పూర్తిగా విస్మరిస్తున్నారు. ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక పంచాయతీ కార్యదర్శులు తలలు పట్టుకొని కూర్చుంటున్నారు. నంద్యాల జిల్లాలోని 428 గ్రామపంచాయతీలలో పరిస్థితులు ఇదేవిధంగా తయారయ్యాయి. 15వ ఆర్థిక సంఘానికి సంబంధించిన నిధులను కేంద్ర ప్రభుత్వం మూడు నెలల క్రితమే మొదటి గ్రాంటును రాష్ట్ర ప్రభుత్వ ఖజానాలో జమ చేసిందన్న విషయం బహిరంగ రహస్యమే అయినప్పటికీ మరి రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలకు నిధులు ఎందుకు మంజూరు చేయడం లేదన్న విషయాన్ని అందరూ చర్చించుకుంటున్నారు. ప్రొద్దున్నే గ్రామ పంచాయతీల కు పరిగెత్తండి! పారిశుద్ధం విషయంలో చర్యలు తీసుకోండి! లేకపోతే మీ పట్ల కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుంది అంటూ రాష్ట్ర పంచాయతీ అధికారులు ఆర్డర్లు వేస్తున్నారే కానీ ఆర్థిక సంఘం నిధుల మంజూరు విషయంలో వారు సైతం నోరు మెదపడం లేదు. ఆరు నెలలుగా హరిత రాయబారులకు జీతాలు లేవు. పంచాయతీ సిబ్బందికి సైతం జీతాలు రాకపోవడంతో వారి కుటుంబాలు పస్తులు ఉండే పరిస్థితులు ఏర్పడ్డాయి. గ్రామాలలో ఎలాగోలా హరితరాయబార్లను బుజ్జగించుకొని పనులు చేయిస్తూ పంచాయతీ కార్యదర్శులు కాలం వెళ్లబుచ్చుతూ ఉన్నారు. జీతాలు అదిగో వస్తాయి ఇదిగో వస్తున్నాయి అంటూ హరిత రాయబారులను మభ్యపెడుతున్నారు. కొంతమంది గ్రామ పంచాయతీ కార్యదర్శులు దాతలపై ఆధారపడుతున్నారు. గ్రామీణ రక్షిత మంచినీటి సరఫరాలకు సంబంధించి న పైపులకు లీకేజీలు ఏర్పడుతూ ఉండటంతో గ్రామంలో పలువురిని బ్రతిమాలుకొని లీకులను పూడ్చుకునే పనిలో పడుతున్నారు. కొంతమంది పంచాయితీ కార్యదర్శులు ఉన్నతాధికారుల పోరు పడలేక 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు అవుతాయన్న ఆశతో వేలకు వేలు అప్పులు తెచ్చి మరి శానిటేషన్ విషయంలో ఖర్చులు చేస్తున్నారు. మరి కొంతమంది సర్పంచులు అయితే ఇప్పటికే సిమెంటు రోడ్ల విషయంలోనూ శానిటేషన్ల విషయంలోనూ కల్వర్టుల విషయంలోనూ, లక్షలు ఖర్చు చేశాము వాటికి సంబంధించి నిధులు ఏమాత్రం మంజూరు కాలేదు ఇక పంచాయతీలకు రూపాయి కూడా ఖర్చు చేసేందుకు తమ వద్ద పైసా కూడా లేదంటూ సర్పంచులు చేతులు ఎత్తేస్తున్నారు. నీటి సరఫరాకు



సంబంధించిన మోటార్లు సైతం కాలిపోయి రోజులు గడుస్తున్నప్పటికీ మరమ్మతుల విషయంలో మాత్రం కార్యదర్శిలు ఏమి చేయలేక మౌనంగా ఉండిపోతున్నారు. చివరకు వీధిలైట్లు కాలిపోతే కూడా ఒక బలుపు వేసేందుకు కూడా పంచాయతీల లో పైసా కూడా లేదంటే పరిస్థితి ఎలా ఉందో ఊహించుకోవచ్చు. ఒక్క బండి ఆత్మకూరు గ్రామపంచాయతీకి గత ఏడాది అక్టోబర్ గ్రాంటుకు కు సంబంధించి 21 లక్షలు, ఈ ఏడాది మార్చి కి సంబంధించి 21, లక్షల నిధులు రావాల్సి ఉంది. 15వ ఆర్థిక సంఘానికి సంబంధించి నిధుల మంజూరు విషయంలో ఎవరు పట్టించుకోవడంలేదని ప్రజలు సైతం వాపోతున్నారు. బండి ఆత్మకూరు మండలంలోని 20 గ్రామ పంచాయతీలు నిధుల లేమితో కొట్టుమిట్టాడుతూ ఉన్నాయి. పరిస్థితులు ఇలాగే కొనసాగితే మునుముందు ప్రజలతో తాము శాపనార్థాలు తినాల్సి వస్తుందని కార్యదర్శులు లో లోపలే మదన పడుతున్నారు.

## రేపు గిరిజనుల ఆత్మీయ ముఖ్య నేతల సమావేశం.
### గిరిజనులకు పిలుపునిచ్చిన ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్.



పల్లె వెలుగు నంద్యాల.రేపు రాష్ట్రంలో ఉన్న గిరిజన సంఘ నాయకులతో, మేధావులతో ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. శనివారం నంద్యాల జిపిఎస్ కార్యాలయం నుండి ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం సిద్ధించి 78 సంవత్సరాలు కావస్తున్న గిరిజన బ్రతుకులు ఏం మాత్రం మారలేదని అన్నారు. మన దేశ సంస్కృతిని, నాగరికతను నేటికీ కాపాడుకుంటూ ఆ మహోన్నత సాంప్రదాయాల ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటుతున్న ఏకైక జాతి గిరిజన జాతి అన్నారు. గిరిజన హక్కులను కాపాడుకునేందుకు, మన జాతి మనుగడ పెంచేందుకు, అందరం ఏకమై సంకటితం కావడానికి మేధావులతో అభిప్రాయ సేకరణ, భవిష్యత్ కార్యాచరణ కొరకై దిశా నిర్దేశ గురించి చర్చించుకొనుటకు రేపు ఆదివారం ఉదయం 10:30 గంటలకు నంద్యాల పట్టణంలో ఉన్న హోటల్ సూరజ్ గ్రాండ్ నందు గిరిజన సంఘ ముఖ్య నేతలతో మేధావులతో ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నామని, అందుకు ప్రతి ఒక్క గిరిజనుడు హాజరై ఈ సమావేశం విజయవంతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలో ఉన్న మేధావులు, ముఖ్య నేతలు వివిధ సంఘ నాయకులు హాజరవుతున్నట్లు తెలిపారు. రేపు జరగబోయే ఆత్మీయ సమావేశానికి వందలాదిమంది వచ్చి జయప్రదం చేయాలని జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ గిరిజనులకు పిలుపునిచ్చారు.

## 150 లీటర్ల బెల్లం ఊటలు ధ్వంసం





హొళగుంద. పల్లె వెలుగు జులై 26 మండలంలోని నేరనికి తాండ గ్రామ చుట్టుపక్కల కొండ ప్రాంతాలలో శనివారం హొళగుంద ఎస్ ఐ దిలీప్ కుమార్, ఆలూరు ఎక్స్ఛేంజ్ సిఐ లలిత పోలీసులు దాడులు చేసి 150 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు ఎస్ ఐ దిలీప్ కుమార్ తెలిపారు. అనంతరం ఆ చుట్టుపక్కల గ్రామాల్లో కౌన్సిలింగ్ నిర్వహించామన్నారు. వంటసారా తయారీ, అమ్మకం, రవాణా వంటి కార్యకలాపాలు నిర్వహిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించామన్నారు. ఈ దాడుల్లో వారి వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు.

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్రం
# ముస్లింల మనోభావాలను గాయపరిచేలా ఉంది.

### ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం డి యూ నుస్.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్రం ముస్లింల మనోభావాలను గాయపరచిందని, ఈ చిత్రం ముస్లింలను కించపరచటానికి తీసినట్లు ఉందని, ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ ఎండీ యూనుస్ అన్నారు. పవన్ కళ్యాణ్ పూర్తిగా ఆవాస్తవాలతో, కల్పనలతో ఈ చిత్రాన్ని తీయడమే కాక చారిత్రక కథాంశంతో ఈ చిత్రాన్ని నిర్మించామని నిర్మాత దర్శకుడు కథానాయకుడు పెద్ద ఎత్తున ప్రచారం చేయటం విచారకరమని ఎస్ ఎండీ యూనుస్ అన్నారు. వాస్తవంగా చరిత్రలో హరిహర వీరమల్లుకి ఔరంగజేబుకి ఎటువంటి సంబంధం లేదని అన్ని తెలిసినప్పటికీ కావాలని ఉద్దేశపూర్వకంగా హిందువులను రెచ్చగొట్టాలని ఇటువంటి చిత్రం నిర్మించడం పైగా ముస్లింలను కించపరిచే విధంగా నిర్మించటం సరైన పద్ధతి కాదని అన్నారు. ఉపముఖ్యమంత్రిగా ఉన్న పవన్ కళ్యాణ్ మతసమైక్యతను కాపాడే విధంగా మాట్లాడాలని కేవలం మైనార్టీలను కించపరుస్తూ సనాతన ధర్మం అని మాట్లాడటం ఎంతవరకు సబబు అని ఆయన ప్రశ్నించారు. ఎవరి మతాన్ని వారు గౌరవించడం ఆ మతాన్ని సంబంధించి ఎటువంటి కార్యక్రమాలు అయినా చేయటం తప్పు కాదని ఆ పేరు మీద ఇతర మతాలను కించపరచటం ఇందులోకి లాగటం సరి కాదని ఆయన అన్నారు. సాక్షాత్తు ఉప ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి తాను నటించే పాత్ర గురించి పూర్తిగా తెలుసుకొని నటించాలని, ఆ పాత్ర వలన ఇతరుల మనోభావాలు దెబ్బతింటాయేమో అని ఆలోచించాలని అలా కాకుండా పవన్ కళ్యాణ్ ఈ పాత్రలో నటించడమే కాకుండా దీనికి చారిత్రిక నేపథ్యం జోడించటం బాధాకరమని ఖాజావలి అన్నారు. ఒకవేళ ఇటువంటి కల్పిత పాత్రలు వేసేటప్పుడు సినిమా కేవలం కల్పితమని అని ప్రచారం చేయాలని, ఆ విధంగా కాకుండా వాస్తవంగా ఇది జరిగినదే అని ప్రచారం చేయటం ఉద్దేశపూర్వకంగా ముస్లింలను కించపరచటానికి యత్నించటమేనని ఖాజావలి అన్నారు. ఇప్పటికైనా చిత్ర నిర్మాత దర్శకుడు కదా నాయకుడు ఈ సినిమా కేవలం కల్పితమేనని మీడియాలో ప్రకటనలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ముస్లింలను ప్రతి నాయకులూగా చూపటం ఫ్యాషన్ అయిందని ఈ విధానాన్ని మానుకోవాలని ఆయన హితవుపలికారు. ఇటీవల వచ్చిన కన్నప్ప సినిమాలో బ్రాహ్మణులను కించపరిచే విధంగా ఉన్న పదాలను సెన్సార్ బోర్డు తొలగించిందని మరి ఇటువంటి చిత్రాల విషయంలో ఎందుకు తన వైఖరి అవలంబిస్తుందో అర్థం కావటం లేదని ఆయన అన్నారు. ఏదేమైనాప్పటికీ పవన్ కళ్యాణ్ ముస్లింల మనోభావాలను గాయపరిచారని దీనికి సమాధానం చెప్పవలసిన బాధ్యత ఉపముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ కి ఉందని ఆయన అన్నారు.

## గిరిపుత్రుల సన్నిధికి పోలీసులు
### బెడ్ షీట్లు పలకలు పంపిణీ





బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 26: అందరిలా వారికి వర్క్ టు రూల్ నియమ నిబంధనలు అంటూ లేవు. ఏ గ్రామంలో ఆత్మహత్య జరిగిందన్న విషయం తెలిసినా, శాంతి భద్రతల విషయంలో గ్రామాలలో ఏలాంటి సంఘటనలు జరిగినా వేళా పాళా అంటూ ఏమి లేదు. పోలీస్ సిబ్బందితో గ్రామాలలోకి పరుగులు తీయాల్సిందే. ఇలాంటి సంఘటనలతో పోలీసులు అనునిత్యం విధి నిర్వహణలో తలమునకలవుతూ ఉంటారు. ఇలాంటి పరిస్థితులు పోలీసులకు ఎప్పుడూ ఉండేవేగా! ఓసారి అలా అటవీ ప్రాంతాల సమీపంలో ఉన్న గ్రామాలకు వెళ్లి కాశింత ప్రశాంతత పొందుదామంటూ శనివారం పోలీసులు బయలుదేరారు. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారాయణపురం గ్రామానికి సమీపంలో ఉన్న నారపురెడ్డి కుంట చెంచు గూడేనికి బయలుదేరి వెళ్లారు. నంద్యాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి తో పాటు, బండి ఆత్మకూరు ఎస్సై జగన్మోహన్ పోలీసు సిబ్బందితో గూడేనికి చేరుకున్నారు. అక్కడ ఉన్న గిరిజన పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులతో గిరిజనులతో పోలీసు సిబ్బంది ముచ్చటించారు. వారి యోగి క్షేమాలను గురించి విచారించారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో గిరిజనులు చలిగాలు లకు ఇబ్బందులు పడుతున్నారన్న విషయాన్ని గుర్తించారు. 40 మంది చెంచు కుటుంబాలకు బెడ్ సీట్లను పంపిణీ చేశారు. విద్యార్థినీ విద్యార్థులకు పలకలు పంపిణీ చేయడంతో పాటు తినుబండారాలను సైతం పిల్లలకు పంపిణీ చేశారు. గిరిజన పుత్రుల పట్ల మమకారం మానవత్వం చూపిన సీఐ శ్రీనివాస్ రెడ్డి ఎస్ఐ జగన్మోహన్లను అభినందించి తీరాల్సిందే!

## 20 23 సార్వత్రిక ఎన్నికల ద్వారా తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి రావడానికి బిజెపి ఆధ్వర్యంలో కేంద్ర ఎన్డీఏ ప్రభుత్వం తీసుకున్న రాజ్యాంగ క్యాబినెట్ నిర్ణయాలు విరుద్ధం.

### రాయలసీమ సాగు నీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జ దశరథ రామిరెడ్డి.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. 2023 సార్వత్రిక ఎన్నికల ద్వారా తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి రావడానికై బిజెపి ఆధ్వర్యంలోని కేంద్ర ఎన్ డి ఎ ప్రభుత్వం తీసుకున్న రాజ్యాంగ విరుద్ధమైన క్యాబినెట్ నిర్ణయాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరీ ముఖ్యంగా అత్యంత వెనుకబడిన రాయలసీమ జిల్లాల సాగునీటి హక్కులకు షరాఘాతమైనప్పటికి, అప్పుడు అధికారంలో వున్న వైయస్ఆర్ సిపి ప్రభుత్వం వ్యతిరేకించకపోవడం, ఇప్పుడు రాష్ట్రంలో అధికారంలో వున్న తెలుగుదేశం ఆధ్వర్యంలోని ఎన్డీయే ప్రభుత్వం కూడా ఆంధ్రప్రదేశ్ కు జరిగే తీవ్ర నష్టాన్ని పట్టించుకోకుండా ఉదాసీనంగానే వ్యవహరిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీరని ద్రోహం చేస్తున్నాయని, రాయలసీమ సాగునీటి సాధని సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి మండిపడ్డారు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు తెలంగాణ ప్రభుత్వం కెసి కెనాల్ నీటి వాటాపై వినిపిస్తోన్న వాదనలపై బొజ్జా స్పందిస్తూ పలు కీలక అంశాలను ప్రస్తావించారు. శనివారం నంద్యాల సమితి కార్యాలయంలో బొజ్జా మాట్లాడుతూ ప్రపంచ వారసత్వ సాగునీటి సంపదగా గుర్తింపు పొందిన అత్యంత పురాతనమైన కేసి కెనాల్ కు బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన 39.9 టి ఎం సి ల నీటి వాటాను 18.51 టి ఎం సి లకు తగ్గించి, ఆదా అయిన నీటిని తెలంగాణకు కేటాయించాలని తెలంగాణ ప్రభుత్వం బ్రిజేష్ కుమార్ ముందు వాదనలో వినిపిస్తోందనీ ఇది కేవలం కేసీ కెనాల్ నీటి హక్కులకు తగ్గించడానికి చేస్తున్న ప్రయత్నం మాత్రమే కాదనీ ఇలాంటి వాదనలనే ఆంధ్రప్రదేశ్లోని అన్ని ప్రాజెక్టుల మీద తెలంగాణ ప్రభుత్వం చేస్తున్నదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ వలన ఇలాంటి అసంబద్ధమైన వాదనలను తెలంగాణ ప్రభుత్వం చేయడానికి అవకాశమిచ్చిందనీ, కొత్త టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ ప్రకారం బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ నీటి వాటాలను కేటాయిస్తే రాయలసీమలో ఉన్న అన్ని ప్రాజెక్టులు కేవలం "స్మారక చిహ్నాలు"గా మిగిలడమే గాక ఎడారి ప్రాంతంగా మారే ప్రమాదం పొంచి ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పార్లమెంట్ లో రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన అంతర్ రాష్ట్ర జల వివాదాల చట్టం ప్రకారం కృష్ణా జలాల పంపిణీకి బచావత్ ట్రిబ్యునల్ ఏర్పాటు చేసారనీ, అదే బచావత్ ట్రిబ్యునల్ కృష్ణా జలాలపై ఆధారపడి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిర్మించిన, నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు అన్నింటికీ నీటి కేటాయింపులు కల్పించిందనీ, ప్రాజెక్టుల వారీగా కేటాయించిన నీటిని ఆ ప్రాజెక్టులకే కొనసాగించే విధంగా బ్రిజేష్ కుమార్ కు "టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్" ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టంలో కూడా పొందుపరిచిన విషయాన్ని బొజ్జా గుర్తు చేసారు. ఈ విధంగా హక్కులు పొందిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మరీ ముఖ్యంగా రాయలసీమ ప్రాజెక్టుల నీటి హక్కులను తగ్గించి, ఆ విధంగా ఆదా అయిన నీటిని తెలంగాణ ప్రాజెక్టులకు కేటాయించుకునే అవకాశం కల్పించే లాగా బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కు "కొత్త టర్మ్స్ ఆఫ్ రెఫెరెన్సు"ను ఇస్తూ కేంద్రంలో ఉన్న బిజెపి ఆధ్వర్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం తెలంగాణ శాసనసభ ఎన్నికలకు ముందు అక్టోబర్ 4, 2023 న క్యాబినెట్ నిర్ణయం తీసుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీవ్ర ద్రోహం తలపెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకునేలా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం మీద ఒత్తిడి తేవాలని పాలకుల దృష్టికి తీసుకొచ్చినా నేటి వరకు ఆ దిశగా చర్యలు తీసుకోలేదని విమర్శించారు. రాష్ట్ర విభజన అంశాలను త్వరగా పూర్తిచేసి రెండు రాష్ట్రాల మధ్య సఖ్యత ఏర్పాటు చేయవలసిన బిజెపి ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం అందుకు విరుద్ధంగా రాజకీయ లబ్ధి కోసం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల జుట్లకు ముడివేసి లాభం పొందాలని ఎదురుచూస్తున్నదనీ, ఇలాంటి దిగజారుడు



బిజెపి పార్టీ చర్యలను ఆంధ్రప్రదేశ్ సమాజం ప్రశ్నించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. తమ అధినాయకులను గుడ్డిగా నమ్ముతూ జరుగుతున్న పరిణామాల పట్ల నిర్లిప్తంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాజం మేల్కొనాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. మన నీటి హక్కులపై ప్రజా ప్రతినిధుల ఇప్పటికైనా దృష్టి పెట్టిలాగా సమాజం ఒత్తిడి పెంచాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని గౌరవించి కొత్త టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ ను రద్దు చెయ్యాలని, ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ చేపట్టడానికి ప్రజాప్రతినిధుల బాధ్యత చేపట్టాలని బొజ్జా విజ్ఞప్తి చేశారు.

## మట్టి మిద్దెలతో జాగ్రత్త..
### -తహశీల్దార్ రమాదేవి.



మహానంది, పల్లె వెలుగు మహానంది మండలంలో కురుస్తున్న వర్షాల కారణంగా మట్టి మిద్దెలలో ఉండే ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తహశీల్దార్ పి .రమాదేవి పేర్కొన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ.. మండలంలో కురుస్తున్న వర్షాలకు పురాతన మట్టిమిద్దలు నాని పోవడంతో, ఎప్పుడైనా అవి కులవచ్చని తెలిపారు.దానివల్ల ఎప్పుడైనా ప్రాణాపాయ పరిస్థితులు కలిగే ప్రమాదం పొంచి ఉందన్నారు. ఇలాంటి మిద్దెలలో, కూలిపోయే పూరి పాకలలో కూడా, ప్రజలు ఉండరాదని, సురక్షిత ప్రదేశాలలో ఉండాలని ఆమె తెలిపారు.ఈ విషయాలను ఆయా గ్రామాల, వీఆర్వోలు, తలారుల ద్వారా ప్రజలకు సమాచారం చేరవేసి, అప్రమత్తతను కలిగించామని తెలిపారు.

# శిథిలావస్థలో ఉన్న భవనంలో పాఠశాలను కొనసాగిస్తుండడంపై గిరిజన సంక్షేమ వసతి గృహ అధికారులపై కలెక్టర్ ఆగ్రహం





## ఆళ్లగడ్డలోని గిరిజన సంక్షేమ వసతి గృహం ఆకస్మిక తనిఖీ శిథిలావస్థలో ఉన్న భవనాల్లో విద్యార్థులను ఉంచొద్దండిలి జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి

ఆళ్లగడ్డ ప్రతినిధి, జూలై, 26 : పల్లె వెలుగు ఆళ్లగడ్డలో శిథిలావస్థలో ఉన్న భవనంలో గిరిజన సంక్షేమ విద్యార్థులకు పాఠశాలను కొనసాగిస్తుండడంపై గిరిజన సంక్షేమ వసతి గృహ నిర్వాహకులు, ఇంజనీరింగ్ అధికారులపై జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణం వేరొక గృహంలో వసతి మరియు పాఠశాలను ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. శనివారం ఆళ్లగడ్డలోని గిరిజన సంక్షేమ వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా భవనాన్ని పరిశీలించారు. భవనం చాలా చోట్ల శిథిలావస్థకు వచ్చిందని వెంటనే వసతి గృహంలో ఉన్న 192మంది విద్యార్థులను ఇళ్లకు పంపించి వేరొక వసతి గృహంలో ఏర్పాటు చర్యలు తీసుకోవాలని వసతి గృహ అధికారులను ఆదేశించారు. భవనం శిథిలావస్థలో ఉందని గత ఐదు రోజుల క్రితం పత్రికల్లో వార్తలు వచ్చినా కూడా చర్యలు తీసుకోకపోవడం పై గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారులపై కలెక్టర్ తీవ్రంగా మండిపడ్డారు. జిల్లాలో అధిక వర్షాల వల్ల శిథిలావస్థలో ఉన్న భవనానికి ఏ సమయంలోనైనా ఏదైనా ప్రమాదం జరిగితే అందులో ఉన్న విద్యార్థుల పరిస్థితి ఏంటి అని సంక్షేమ వసతి గృహ అధికారులను ప్రశ్నించారు.లి ఆళ్లగడ్డ లోని కందుకూరు రోడ్డు నందు ఉన్న నూతన భవనంలోకి మార్చనున్నట్లు అధికారులు ఈ సందర్భంగా కలెక్టర్కు వివరించారు. నూతనంగా ఏర్పాటు చేస్తున్న గృహంలోకి విద్యార్థులను జాగ్రత్తగా తరలించాలన్నారు. నూతన భవనంలోకి మార్చిన వెంటనే విద్యార్థుల చదువుకున్న దృష్టిలో ఉంచుకొని వెంటనే పాఠశాలను ప్రారంభించాలని కలెక్టర్ పేర్కొన్నారు. మార్చిన భవనంలో విద్యార్థులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అన్ని మౌలిక వసతులు ఉండేటట్టు చూడాలని ప్రిన్సిపల్ కు సూచించారు. అదేవిధంగా కందుకూరు రోడ్డు నందు నూతనంగా ఏర్పాటు చేస్తున్న గిరిజన సంక్షేమ వసతి గృహాన్ని కూడా కలెక్టర్ పరిశీలించారు. నాణ్యతతో పనులు చేపట్టి పాఠశాలను త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను, పాఠశాల సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు.

జిల్లాలో వివిధ భవనాల్లో నిర్వహిస్తున్న వసతి గృహాలలో ఏవైనా శిథిలావస్థలో ఉంటే సదరు భవనాలలో ఎటువంటి పరిస్థితులలో విద్యార్థులను ఉంచకూడదని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం పడకండ్లలో శిథిలావస్థలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలనుకూడా కలెక్టర్ పరిశీలించారు. పాఠశాల ఆవరణం, వంట గది పరిశుభ్రంగా లేవని, పాఠశాల గదులన్నిటికీ చీలికలు, ప్యాచ్ వర్క్ ఉండడాన్ని గుర్తించి వెంటనే పాఠశాలను పరిశీలించి అందుకు తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. జిల్లాలో అధిక శాతం వర్షపాతం నమోదవుతున్న కారణంగా వసతి గృహాలు నిర్వహిస్తున్న భవనాల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సంక్షేమ వసతి గృహ అధికారులను ఆదేశించారు.లి ఈ కార్యక్రమంలో ఏపీ గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మీ గుర్రప్ప, ఇంజనీరింగ్ విభాగపు అధికారులు, గురుకుల పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ వాహనాలు నడిపే డ్రైవర్లు క్లీనర్లు ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించలి..

### గడివేముల ఎస్సై సి సి నాగార్జున రెడ్డి.



గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా గడివేముల మండలం పరిధిలోగల అన్ని ప్రైవేటు స్కూల్ వాహన డ్రైవర్లకు క్లీనర్లకు నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా మరియు ఏ ఎస్ పి మంద జావలి మేడం వారి ఆదేశాల మేరకు డ్రైవర్లకు ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, పాఠశాలల బస్సులకు ఎలాంటి నిబంధన ఉండాలి? పాఠశాల బస్సు డ్రైవర్‌కు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలి. నిబంధనల కాపీని జతపరచాలి.750 కిలోమీటర్లకు పైగా బరువు ఉంటే హెవీ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలి. ఐదు సంవత్సరాలు సీనియారిటీ ఉండాలి. 60 సంవత్సరాల దాటిన వ్యక్తి డ్రైవింగ్ చేయకూడదు. బస్సులకు పసుపు కలర్ రంగు ఉండాలి. చిల్డ్రన్స్ బొమ్మలు కూడా ఉండాలి. డోర్ పక్కన పాఠశాల అడ్రస్ ఫోన్ నెంబర్ ఏర్పాటు చేసుకోవాలి. అలాగే బస్సులో ఎమర్జెన్సీ దారి ఏర్పాటు చేసుకోవాలి. డ్రైవర్ వెనుక భాగంలో రూట్ మ్యాప్ ఉండాలి. 15 సంవత్సరాలు పూర్తయిన వాహనానికి తిప్పకూడదు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి డ్రైవర్ మెడికల్ సర్టిఫికెట్ తెచ్చుకోవాలి. వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను ఎల్లప్పుడూ వాహనం నందు ఉంచుకోవాలి. నిబంధనలను పాటించకుండా తిరిగె వాహనాలపై, డ్రైవర్లకు సంబంధించిన వాటిపైన చర్యలు ఉంటాయని గడివేముల ఎస్ఐ సిసి నాగార్జున రెడ్డి తెలిపారు.

## రాళ్లవాగును సందర్శించిన అధికారులు



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 26 : వెలుగోడు లోని రాళ్లవాగు కబ్జాకు గురైన విషయం తెలిసి ఉన్నతాధికారులు శనివారం వాగును పరిశీలించారు. రాళ్ళవాగు కబ్జాకు గురై చెంచు కాలనీ కాలేజీ బైపాస్ రోడ్డుపై నీరు ప్రవహిస్తూ ఉండటంతో ప్రజలు స్కూలు విద్యార్థిని విద్యార్థులు రోగులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. గత రెండు మూడు సంవత్సరాలుగా ప్రజలు ఈ సమస్యను ఎదుర్కొంటూ ఉన్నారు. ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో వారి ఆదేశాల మేరకు స్థానిక మండల శాఖ అధికారులు ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి రాళ్లవాగును సందర్శించి చర్చించారు. రాళ్ల వాగు ఆక్రమణల విషయంతో పాటు మురుగు కాలువల పరిస్థితులను కూడా పరిశీలించారు. సమస్యను త్వరలో పరిష్కరిస్తామని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ శ్రీనివాసులు గౌడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్ రెడ్డి, మండల సర్వే ఉపేంద్ర డిప్యూటీ మండల అధికారి మురారి, మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి నరేంద్ర, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు

## పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం

### ఆదోని శాసనసభ్యులు డాక్టర్ పార్థసారధి వాల్మీకి.



ఆదోని పల్లె వెలుగు జూలై పేద ప్రజలు వైద్యం కోసం ఖర్చు చేసిన డబ్బులను తిరిగి సీఎం సహాయ నిధి కింద పొందవచ్చని దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి అన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎం సహాయ నిధి కింద వచ్చిన రూ 5,32,485/- విలువగల చెక్కులను 15 మందికి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు అనారోగ్య పరిస్థితులలో ఆసుపత్రిలో వైద్య ఖర్చుల కోసం మితిమీరిన ఖర్చు చేసిన వారు సీఎం సహాయ నిధి కింద తిరిగి పొందే తోకరాన్ని కూటమి ప్రభుత్వం పెట్టిందని, అందరూ సద్వినియం చేసుకోవాలని కోరారు.

## మ్యుటేషన్ విధానాన్ని జాగ్రత్తగా నిర్వహించాలి

### నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన ఆటో మ్యుటేషన్ (యజమాని పేరు ఆన్లైన్లోనే మారడం) విధానాన్ని సచివాలయాల అడ్మిన్లు జాగ్రత్తగా నిర్వహించాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. శనివారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో మ్యుటేషన్ విధానంపై అడ్మిన్లతో సమావేశం నిర్వహించారు. జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కమిషనర్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ సేవల్లో పారదర్శకత పెంచేందుకు వీలుగా ఆగస్టు 1 నుండి ఆటో మ్యుటేషన్ ప్రక్రియను సరికొత్త విధానంలో అమలుల్లోకి తీసుకొస్తుందన్నారు. ఇందులో 4 రకాలుగా మ్యుటేషన్ ప్రక్రియ ఉంటుందన్నారు. ఇళ్ళులు, ప్లాట్లకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేయించుకున్న వెంటనే ఆన్లైన్ విధానంలో ఆటో మ్యుటేషన్ (ఆన్‌లైన్‌లో పేరుతో ఆస్తి బదలాయింపు) జరుగుతోందని, అదేవిధంగా ఆస్తి పన్ను విధింపునకు అడ్మిన్‌ల లాగిన్‌లకు దరఖాస్తులు వస్తాయని, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి, ప్రక్రియ పూర్తి చేయాలని కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, ఆర్ఓ జునైద్, ఆర్ఐలు, తదితరులు పాల్గొన్నారు.



## సమాచార హక్కు చట్టం 2005 గురించి అవగాహన సదస్సు నంద్యాల జిల్లా సహకార అధికారి వారి కార్యాలయంలో..



నంద్యాల ప్రతినిధి:: జులై 26 (పల్లె వెలుగు) స్థానిక నంద్యాల పట్టణంలో సమాచార హక్కు చట్టం 2005 గురించి. అవగాహన సదస్సును జిల్లా సహకార అధికారి నంద్యాల, వారి కార్యాలయం నందు జరిగింది. ఈ కార్యక్రమంలో అప్పిలేట్ అధికారి శ్రీ. ఎన్.రామాంజనేయులు మాట్లాడుతూ పి ఐ ఓ మరియు ఏపీఐఓ వారి యొక్క విధులు, బాధ్యతలు మరియు 2005 సమాచార హక్కు చట్టము గురించి మరియు రికార్డుల నిర్వహణ, పరిశీలన మరియు సమాచారం అడిగిన వ్యక్తులకు చట్ట ప్రకారం నిర్ణీత గడువులోగ ఇచ్చుట గురించి అనగాహన కల్పించినారు మరియు విభాగ సహకార అధికారి కార్యక్రమం, నంద్యాల మరియు జిల్లా సహకార ఆడిట్ అధికారి కార్యలయం సిబ్బందికి 2005 సమాచార హక్కు చట్టం గురించి అవగాహన కల్పించడం జరిగింది.

## మహానందీశ్వరుని సేవలో ఉన్నతాధికారులు..



మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రంలో శనివారం స్టేట్ హైవేస్ ఎస్ ఈ శ్రీనివాస్ రెడ్డి, కర్నూల్ ఎస్ఈ మహేశ్వర్ రెడ్డి, నంద్యాల ఈఈ శ్రీధర్ రెడ్డి పూజలు నిర్వహించారు. ముందుగా వీరికి ఆలయ ఏఈఓ మధు, పర్యవేక్షకులు అంబటి శశిధర్ రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం అధికారులు శేష వస్త్రాలతో సత్కరించగా, వేద పండితులు రవిశంకర అవధాని వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ప్రజలు నాణ్యమైన ఉచిత ఇసుకను వినియోగించండి.

### ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వాల్మీకి.



ఆదోని పల్లె వెలుగు జూలై 26 భవన నిర్మాణం చేసే ప్రజలందరూ ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఉచిత నాణ్యమైన ఇసుక ను వాడుకోవాలని ఆదోని శాసనసభ్యులు డాక్టర్ పార్థసారథి వాల్మీకి అన్నారు.ఈరోజు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆదోనిలో కొంతమంది అక్రమంగా ట్రాక్టర్లు మరియు టిప్పర్లలో వాగులు వంకలు పొలాల్లో నుంచి నాణ్యతలేని ఇసుకను తీసుకొని అమ్ముతున్నారని దాన్ని కొనుగోలు చేసి భవన నిర్మాణదారులు ఎవరూ కూడా ఎక్కువ ధర వెచ్చించి మోసపోకూడదని అలాగే ఈ ఇసుక నిర్మాణాలకు పనికిరాదని తెలియజేశారు. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా వాగుల్లో తెచ్చే ఇసుక ఒక టిప్పర్ ధర 18000 ఉంటుంది కానీ ప్రభుత్వం అందించే ఇసుక రీచ్ లో నుంచి వచ్చే నాణ్యమైన ఇసుక 4200 మాత్రమే ఉంటుందని అన్నారు. అక్రమంగా తరలిస్తున్న సంబంధిత అధికారులు వాటిని సీజ్ చేయాలని, అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు మంచి విధంగా ప్రయత్నం చేయాలని అలాగే రోడ్లమీద జరుగుతున్న ఇసుక ట్రాక్టర్లను మరియు టిప్పర్లను తనిఖీ చేసి వారి వద్ద ప్రభుత్వ చలాన్లు ఉన్నాయా లేదా అని పరిశీలించాలని తెలియజేశారు.

## ఆటంకాలు లేకుండా తాగునీటి సరఫరా

### నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో నగరంలోని సంతోష్ నగర్ వద్ద పైప్‌లైన్ లీకేజీ కారణంగా తాగునీటి సరఫరాకు ఏర్పడిన ఆటంకాలను త్వరితగతిన అధిగమించి, సాధారణ పరిస్థితులు తీసుకొచ్చేందుకు అధికారులు అవసరమైన చర్యలు ఎప్పటికప్పుడు తీసుకోవాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన టెలికాన్ఫరెన్స్ ద్వారా ఇంజనీరింగ్ విభాగ అధికారులు, అమెనిటీస్ కార్యదర్శులతో తాగునీటి సరఫరాపై సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. శుక్రవారం నుండి తాగునీటి సరఫరా ప్రారంభమవ్వగా, మూడు రోజులపాటు నీళ్ళు లేకపోవడం వల్ల దూర ప్రాంతాలకు నీళ్ళు వెళ్ళేందుకు సమయం పడుతుందన్నారు. ఫిర్యాదు చేసిన సుమారు 60 ప్రాంతాల ప్రజలకు ప్రత్యామ్నాయంగా ట్యాంకర్ల నీళ్ళను అందిస్తున్నామని, ఆదివారం రాత్రిలోపు నగర వ్యాప్తంగా తాగునీటి సరఫరా చక్కబడుతుందన్నారు. పరిస్థితి అదుపులో వచ్చేంతవరకు అధికారుల పర్యవేక్షణ నిరంతరాయంగా ఉండాలని కమిషనర్ ఆదేశించారు.

## భార్య పెట్టిన కండిషన్ ను ఇప్పటికీ పాటిస్తున్నాను: మురళీమోహన్!

టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్ బాబు, త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్ లో 2005లో వచ్చిన 'అతడు' చిత్రం ఎంత పెద్ద హిట్టో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ సినిమాను జయభేరి ఆర్ట్స్ బ్యానర్ పై ప్రముఖ నటుడు మురళీమోహన్ నిర్మించారు. ఇప్పుడు టాలీవుడ్ లో రీ రిలీజ్ ట్రెండ్ నడుస్తుండడంతో, అతడు మూవీని కూడా కొత్త హంగులతో మరోసారి ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. ఆగస్టు 9న అతడు రీ రిలీజ్ అవుతోంది. ఈ నేపథ్యంలో, మురళీమోహన్ మీడియాతో మాట్లాడుతూ అనేక ఆసక్తికర విషయాలు వెల్లడించారు. అతడు సినిమాలో మీరెందుకు నటించలేదని ఓ మీడియా ప్రతినిధి మురళీమోహన్ ను అడిగారు. అందుకాయన బదులిస్తూ, తన భార్య పెట్టిన కండిషన్ కారణంగానే తాను ఆ సినిమాలో నటించలేదని తెలిపారు. "అతడు సినిమాలో నాకు పాత్ర ఇవ్వలేదు. నేను సినీ పరిశ్రమలోకి రావాలనుకున్న తొలినాళ్లలో మా ఆవిడ ఓ కండిషన్ విధించింది. నేను ఎవరి వద్దకు వెళ్లి పాత్రను అడగకూడదు అని స్పష్టం చేసింది. కెరీర్ అంతా కూడా నా వద్దకు వచ్చిన పాత్రలనే చేస్తూ వచ్చాను. ఇప్పటికీ అదే రూల్ పాటిస్తున్నాను. అందుకే అతడు చిత్రంలో నేను కనిపించలేదు" అని మురళీమోహన్ వివరించారు. ఇక, మహేశ్ బాబు, త్రివిక్రమ్ ఓకే అంటే అతడు చిత్రానికి సీక్వెల్ తీస్తానని వెల్లడించారు. ఆ సినిమాను వాళ్లిద్దరితో తప్ప వేరే వాళ్లతో అయితే తీయనని స్పష్టం చేశారు.

## ఢిల్లీలో సిద్ధరామయ్య, డీకే శివకుమార్ ఓఎస్డీల పరస్పర దాడి!

కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ల ఓఎస్డీలు ఇటీవల ఢిల్లీలో పరస్పరం దాడి చేసుకున్నట్లు మీడియా కథనాలు వస్తున్నాయి. ముఖ్యమంత్రి మార్పు అంశం కర్ణాటక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. ఐదేళ్లూ తానే ముఖ్యమంత్రిని అని సిద్ధరామయ్య చెబుతుండగా, కాంగ్రెస్ అధిష్ఠానం ఏం చెబితే అదే తనకు శిరోధార్యం అని డీకే శివకుమార్ చెబుతున్నారు.

# రాయలసీమ అభివృద్ధి చేయడమే బిజెపి ధ్యేయం.

**రాయలసీమ సమస్యలను ప్రభుత్వాలు,పాలకులు పట్టించుకోలేదు.**

**రాయలసీమలో సమస్యలు ప్రకటనలకే పరిమితం చేశారు.**

**28 నా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి. ఎన్.మాధవ్ నంద్యాలకు రాక.**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటుదాం.**

**బిజెపి నాయకులు,కార్యకర్తలు శోభాయాత్రను విజయవంతం చేయండి.**

**బిజెపి నంద్యాల జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు.**



నంద్యాల ప్రతినిధి:: జూలై 26 (పల్లె వెలుగు) రాయలసీమ అభివృద్ధి చేయడమే బిజెపి ధ్యేయమని,గత ప్రభుత్వాలు,పాలకులు రాయలసీమ సమస్యలు పట్టించుకోలేదని బిజెపి నంద్యాల జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు విమర్శించారు.నంద్యాల బిజెపి జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమ అభివృద్ధి చేయడమే ధ్యేయంగా బిజెపి పార్టీ అడుగులు వేస్తుందని అన్నారు.గత ప్రభుత్వాలు,పాలకులు రాయలసీమలో ఎన్నో సమస్యలు ఉన్నా విస్మరించారన్నారు. రాయలసీమలో సమస్యలు పరిష్కరించకుండా కేవలం ప్రకటనలకే పరిమితం అయ్యారన్నారు. బిజెపి రాష్ట్ర నూతన సారధి పి.వి. ఎన్.మాధవ్ అధ్యక్షులుగా అయిన తర్వాత మొట్టమొదటగా రాయలసీమను ఎన్నుకోవడం రాయలసీమ వాసుల అదృష్టం అన్నారు.రాయలసీమ టూరు నంద్యాల జిల్లాను ఎన్నుకోవడం ముఖ్య కారణం స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ లో బూత్ స్థాయినుంచి బలోపేతం చేయడానికి ఎన్నుకున్నారన్నారు.కూటమి ప్రభుత్వంలో ఒప్పందంలో భాగంగా వచ్చే ఎంపీటీసీ, జెడ్పీటీసీ,మున్సిపల్ కౌన్సిల్ ఎన్నికలు,లోకల్ బాడీ ఎన్నికల్లో బిజెపి పార్టీ సత్తా చాటేవిధంగా,పార్టీ కార్యకర్తల బలమైన నిర్మాణం,బలోపేతం చేయడమే లక్ష్యంగా చేయడమే ముఖ్య ఉద్దేశం అన్నారు.రాయలసీమకు అవసరమైన సమస్యలు గుర్తించడం,ఆ సమస్యలు గుర్తించి కూటమి ప్రభుత్వం ద్వారా సమస్యలు పరిష్కరించడమే ముఖ్య ఉద్దేశం అన్నారు.సంస్థాగత ఎన్నికల్లో భాగంగా బూత్ స్థాయినుంచి రాష్ట్ర కమిటీ నిర్మాణం,రాష్ట్ర అధ్యక్షుల నియామకం తో పూర్తి స్థాయి లో కార్యకర్తలను తయారుచేయడమే లక్ష్యం అన్నారు.రాయలసీమ అభివృద్ధి ధ్యేయంగా బిజెపి పార్టీ ముందుకు సాగుతుందని,గత ప్రభుత్వాలు,పాలకుల నిర్లక్ష్యం వల్ల రాయలసీమ సమస్యలు,సమస్యలుగానే మిగిలిపోయాయన్నారు.పాలకులు రాయలసీమ సమస్యలు ఉన్నా స్పందించకుండా కేవలం ప్రకటనలకే పరిమితం అయ్యారన్నారు.2017 లో మంచినీటి సమస్య పరిష్కారం కోసం చేపట్టిన అమృత స్కీమ్ నత్తనడక నడిచి 7,8 ఏళ్ళు గడిచినా సరైన ఫలితాలు చూపించలేకపోయారన్నారు.కేంద్ర నిధులతో జాతీయ రహదారులు,నూతన రైల్వే మార్గాలు,గ్రామాల్లో సి.సి.రోడ్లు,డ్రైన్ లు,మరుగుదొడ్లు,నివాస గృహాలు,ఉచిత రేషన్,పెన్షన్లు,ఉపాధి హామీ పథకాలు కేంద్ర ప్రభుత్వ నిధులతోనే రూపుదిద్దుకుంటున్నాయి అని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి లోతుగా చేరగానికి కొంత సమయం గ్యాప్ వచ్చిందని అన్నారు.ఈ నేపథ్యంలోనే బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి. ఎన్.మాధవ్ కేంద్ర నిధులు,పథకాలు ప్రజలకు పూర్తి స్థాయిలో చేరవేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు.అందులో భాగంగానే ఆయన 27 రాత్రి నంద్యాలకు చేరుకొని సూరజ్ గ్రాండ్ లో బసచేసి,28 న శాఖకు హాజరై ,7 గంటలకు పట్టణంలో ఒక ప్రాంతంలో చాయ్ పై చర్చ కార్యక్రమంలో భాగంగా స్థానిక సమస్యలపై ప్రజలతో ముచ్చటిస్తారని అన్నారు.జిల్లా పార్టీ కార్యాలయంలో 9 గంటలకు అల్పాహారం ముగించుకొని కాసేపు గ్రామ స్థాయి కార్యకర్తలను పలకరిస్తారన్నారు. పద్మావతి నగర్ ఆర్చి నుంచి శోభాయమానంగా,పట్టణ మంతా శోభ వచ్చేలా శోభాయాత్ర వేలాది బిజెపి నాయకులు,కార్యకర్తల మధ్య శోభాయాత్ర మున్సిపల్ కార్యాలయం మీదుగా సౌజన్య ఫంక్షన్ హాల్ వద్దకు చేరుకుంటుందని అన్నారు.అక్కడ సమావేశం అనంతరం సాయంత్రం జిల్లా పార్టీ కార్యాలయంలో 4 నుంచి 5 వరకు కేవలం మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ కార్యక్రమం ఉంటుందన్నారు.చిట్ చాట్లో జిల్లా సమస్యలు,రాయలసీమ సమస్యలు,రోడ్లు, రైల్వే,వ్యవసాయ, రావాల్సిన కళాశాలలు,కేంద్ర పథకాలు తో పాటు అన్ని సమస్యలు ఆయన దృష్టికి తీసుకొని రావాలన్నారు.సాయంత్రం స్టేట్ బ్యాంక్ కాలనీలో ప్రముఖ రామకృష్ణ విద్యా సంస్థల అధినేత జి.రామకృష్ణా రెడ్డి నివాసంలో రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ తో మేధావులు,వ్యాపార వర్గాలు,రాజకీయ పార్టీలకు అతీతంగా అందరూ వివిధ రంగాల్లో నెలకొన్న సమస్యలు,రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొనిపోయి సమస్యలు తీర్చే ప్రయత్నం చేయడ మన్నారు.రాష్ట్ర స్థాయి సమస్యలు కూటమి ప్రభుత్వంలో భాగస్వామి అయిన బిజెపి పార్టీ ప్రజల వెంట ఉంటుందని అనేదానికి నిదర్శనం అన్నారు.ప్రధానంగా నంద్యాల జిల్లాలో నెలకొన్నసమస్యలు,దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలు పరిష్కరించేందుకు మంచి అవకాశమన్నారు. బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ నంద్యాల పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో నిమ్మ కాయల సుధాకర్,కసెట్టి చంద్రశేఖర్,పసుపుల రవి కుమార్,ఉపేంద్రనాథ్ రెడ్డి,మురళీధర చౌదరి పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించండి.

## రాయలసీమ యూనివర్సిటీలో పోస్టర్ ఆవిష్కరించిన పిడిఎస్ఓ నాయకులు.




ఆదోని పల్లె వెలుగు జూలై 26 విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంస్థ (పిడిఎస్ఓ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కర్నూలు జిల్లా కమిటీ జూలై 15 నుంచి 31 వరకు జిల్లా, డివిజన్, మండల కేంద్రాల్లో ఆందోళనలకు పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా రాయలసీమ యూనివర్సిటీలో పోస్టర్ ఆవిష్కరణ చేసారు. పిడిఎస్ఓ రాష్ట్ర నాయకులు కె.తిరుమలేష్ మాట్లాడుతూ జాతీయ విద్యావిధానం-2020 రద్దు, పాఠశాలల విలీనం నిలిపివేత, మూసివేసిన పాఠశాలల పునఃప్రారంభం, పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల, కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడీ నియంత్రణ, డిగ్రీలో సింగిల్ మేజర్, ఇంటర్న్‌షిప్, సెమిస్టర్ విధానాల రద్దు,టీచింగ్ మరియు నాన్-టీచింగ్ ఖాళీల భర్తీ, వైద్య విద్య ప్రైవేటీకరణకు సంబంధించిన జీవో 107, 108 రద్దు, విశ్వవిద్యాలయాలు మరియు కళాశాలల్లో విద్యార్థి సంఘ ఎన్నికల నిర్వహణ వంటి డిమాండ్లతో ఈ ఆందోళనలు చేపడుతున్నామన్నారు. విద్యను వాణిజ్యీకరించే, సమాన అవకాశాలను హరించే విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఐక్యంగా పోరాడాలని పిడిఎస్ఓ కర్నూలు జిల్లా కమిటీ కోరుతోంది. కార్యక్రమంలో జిల్లా నాయకులు సురేంద్ర, రాజేష్, స్వామి, సమర్థ,హర్ష, కార్తీక్, రవి, మధు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదోని మున్సిపల్ ఎక్స్ అఫీషియో మెంబర్గా టీడీపీ ఎమ్మెల్సీ బిటి నాయుడు



ఆదోని పల్లె వెలుగు జూలై 26 ఆదోని మున్సిపల్ ఎక్స్ అఫీషియో మెంబర్గా టీడీపీ ఎమ్మెల్సీ బీటీ నాయుడును నియమిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ముఖేష్ కుమార్ మీనా ఉత్తర్వులు జారీ చేశారు. ఎమ్మెల్యేల కోట కింద రెండవసారి ఎమ్మెల్సీగా ఎన్నికైన బీటీ నాయుడును ఆదోని మున్సిపాలిటీ కార్యాలయంలో ఎక్స్ అఫీషియో మెంబర్గా ప్రోటోకాల్ పాటించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ కార్యాలయానికి రాష్ట్ర ప్రభుత్వ పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా శుక్రవారం రాత్రి ఉత్తర్వులు పంపడం జరిగింది. ఎమ్మెల్యేల కోటా రెండవసారి బిటి నాయుడు ను ఎమ్మెల్సీగా ఎన్నుకోవడం జరిగింది. 2009, 2014 రెండుసార్లు కర్నూలు పార్లమెంట్ నుండి ఎంపీగా పోటీ చేసి, అనంతపురం జిల్లా టిడిపి ఇన్చార్జిగా, టిడిపి పార్టీలో రెండుసార్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, వాల్మీకి బోయ ఫెడరేషన్ చైర్మన్గా, కర్నూలు జిల్లా టిడిపి అధ్యక్షుడిగా, పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అసెంబ్లీ ఉపనాయకుడిగా అప్పటి ప్రభుత్వం తీరుపై ఎనలేని పోరాటాలు చేసి పార్టీకి ఎనలేని సేవలు చేయడంతో టిడిపి జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బిటి నాయుడు పార్టీకి చేసిన సేవలను గుర్తించి రెండవసారి ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్సీ బీటీ నాయుడు ఎం.ఏ, ఎల్.ఎల్.బి పూర్తిచేసి న్యాయవాది వృత్తిలో 20 ఏళ్లకు పైగా జిల్లా కోర్టు నుండి హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయవాదిగా, విద్యావేత్తగా, మచ్చలేని రాజకీయ నాయకుడిగా పార్టీకి విధేయుడిగా పనిచేయడంతోనే టిడిపి పార్టీ చరిత్రలో వరుసగా రెండవసారి ఎమ్మెల్సీగా బిటి నాయుడుకు అవకాశం ఇచ్చి పార్టీ చరిత్ర తిరగ రాశారని చెప్పవచ్చు. పార్టీకి విధేయుడిగా ఉన్నటువంటి ఎమ్మెల్సీ బీటీ నాయుడును ఆదోని అభివృద్ధి పథంలో నడపాలన్న సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఆదోని మున్సిపాలిటీలో ఎక్స్ అఫీషియో మెంబర్గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆదోని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంలో, నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు, క్యాబినెట్ మంత్రుల దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించుకునే సిద్ధత, పట్టుదల కలిగిన ఎమ్మెల్సీ బీటీ నాయుడును ఆదోని మున్సిపల్ ఎక్స్ అఫీషియో మెంబర్గా నియమించడం పట్ల నియోజకవర్గంలోని ప్రజలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, బిటి నాయుడు శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్రం ముస్లింల మనోభావాలను గాయపరిచి కించపరచడానికి తీసినట్లు ఉంది.

**హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎండి యూనుస్.**



నంద్యాల ప్రతినిధి:: జూలై 26 (పల్లె వెలుగు) రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్రం ముస్లింల మనోభావాలను గాయపరచిందని ఈ చిత్రం ముస్లింలను కించపరచటానికి తీసినట్లు ఉందని ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ ఎండీ యూనుస్ అన్నారు. పూర్తిగా అవాస్తవాలతో కల్పనలతో ఈ చిత్రాన్ని తీయడమే కాక చారిత్రక కథాంశంతో ఈ చిత్రాన్ని నిర్మించామని నిర్మాత దర్శకుడు కథానాయకుడు పెద్ద ఎత్తున ప్రచారం చేయటం విచారకరమని ఎస్ ఎండీ యూనుస్ అన్నారు. వాస్తవంగా చరిత్రలో హరిహర వీరమల్లుకి ఔరంగజేబుకి ఎటువంటి సంబంధం లేదని అన్ని తెలిసినప్పటికీ కావాలని ఉద్దేశపూర్వకంగా హిందువులను రెచ్చగొట్టాలని ఇటువంటి చిత్రం నిర్మించడం పైగా ముస్లింలను కించపరిచే విధంగా నిర్మించటం సరైన పద్ధతి కాదని ఎస్ ఎండీ యూనుస్ అన్నారు. ఉపముఖ్యమంత్రిగా ఉన్న పవన్ కళ్యాణ్ మతసామరస్యాన్ని కాపాడే విధంగా మాట్లాడాలని కేవలం మైనార్టీలను కించపరుస్తూ సనాతన ధర్మం అని మాట్లాడటం ఎంతవరకు సబబు అని ఆయన ప్రశ్నించారు. ఎవరి మతాన్ని వారు గౌరవించడం ఆ మతాన్ని సంబంధించి ఎటువంటి కార్యక్రమాలు అయినా చేయటం తప్పు కాదని ఆ పేరు మీద ఇతర మతాలను కించపరచటం ఇందులోకి లాగటం సరి కాదని ఆయన అన్నారు. సాక్షాత్తు ఉప ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి తాను నటించే పాత్ర గురించి పూర్తిగా తెలుసుకొని నటించాలని ఆ పాత్ర వలన ఇతరుల మనోభావాలు దెబ్బతింటాయేమో అని ఆలోచించాలని అలా కాకుండా పవన్ కళ్యాణ్ ఈ పాత్రలో నటించడమే కాకుండా దీనికి చారిత్రక నేపథ్యం జోడించటం బాధాకరమని భాజపలి అన్నారు. ఒకవేళ ఇటువంటి కల్పిత పాత్రలు వేసేటప్పుడు సినిమా కేవలం కల్పితమని అని ప్రచారం చేయాలని ఆ విధంగా కాకుండా వాస్తవంగా ఇది జరిగినదే అని ప్రచారం చేయటం ఉద్దేశపూర్వకంగా ముస్లింలను కించపరచటానికి యత్నించటమేనని భాజపలి అన్నారు. ఇప్పటికైనా చిత్ర నిర్మాత దర్శకులు కదా నాయకుడు ఈ సినిమా కేవలం కల్పితమేనని మీడియాలో ప్రకటనలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ముస్లింలను ప్రతి నాయకులుగా చూపటం ఫ్యాషన్ అయిందని ఈ విధానాన్ని మానుకోవాలని ఆయన హితవుపలికా రు. ఇటీవల వచ్చిన కన్నప్ప సినిమాలో బ్రాహ్మణులను కించపరిచే విధంగా ఉన్న పదాలను సెన్సార్ బోర్డు తొలగించిందని మరి ఇటువంటి చిత్రాల విషయంలో ఎందుకు మె తక వైఖరి అవలంబిస్తుందో అర్థం కావటం లేదని ఆయన అన్నారు. ఏదేమైనాప్పటికీ పవన్ కళ్యాణ్ ముస్లింల మనోభావాలను గాయపరిచారని దీనికి సమాధానం చెప్పవలసిన బాధ్యత ఉపముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ కి ఉందని ఆయన అన్నారు.బి

## ఘనంగా శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామికి పూజలు.



రుద్రవరం. పల్లె వెలుగు : మండల కేంద్రం రుద్రవరం సమీపంలో వెలసిన శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామికి శనివారం ఘనంగా పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వారణాసి గోపి శర్మ ఆధ్వర్యంలో ధూప దీప నైవేద్యాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు వెంకటేశ్వర స్వామికి కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పూజా కార్యక్రమాలకు హాజరైన భక్తులకు నిర్వాహకులు అల్పాహారం ఏర్పాటు చేశారు.

# ప్రభుత్వని వ్యతిరేకించి గుర్తింపు లేని రంగయ్య ఆర్.ఎం.పి హాస్పిటల్



ప్రొద్దుటూరు జూలై 26 పల్లె వెలుగు ప్రొద్దుటూరులో రామేశ్వరంలో ఉన్నటువంటి రంగయ్య ఆర్.ఎం.పి హాస్పిటల్ను బహుజన్ సమాజ్ పార్టీ ప్రొద్దుటూరు ఇంచార్జ్ %ద% జిల్లా కార్యదర్శి తిట్ల రవికుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు 21 7 2025వ తేదీన డిప్యూటీ డిఎంహెచ్వో గారు హాస్పిటల్లో పరిశీలించడం జరిగింది ఆ యొక్క హాస్పిటల్ లో ఆ యొక్క హాస్పిటల్లో రంగయ్య ఆర్ఎంపి ఐవి ఫ్లూయిడ్స్,సూదులు, యాంటీబయటిక్ మందులు ఇస్తున్నట్లు మరియు రంగయ్యకు ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్ లేకుండా అనుభవం సర్టిఫికెట్ పెట్టుకొని అన్నీ రకాల జబ్బులకు వైద్యం చేస్తున్నారు. అలాగే ల్యాబ్ కూడ నడుపుతున్నారు.ఈ ల్యాబ్ లో అన్నీ రకాల రక్త పరీక్షలు చేస్తున్నారు. కాని ల్యాబ్ కూడ %ఖుఖుఖుఎమిఎ% నందు రిజిస్టర్ కాలేదు. అందువలన రంగయ్య ప్రథమ చికిత్సా కేంద్రం నియమ నిబంధనలకు అతిక్రమించి వైద్యం చేస్తున్నారు కనుక ఈ ప్రథమ చికిత్సా కేంద్రాన్ని మూసివేయడం జరిగినది

## రైతులకు యూరియా పంపిణీ చేసిన గ్రామ -సర్పంచ్

పాములపాడు జూలై 26 పల్లె వెలుగు -పాములపాడు మండలంలోని, జూటూరు గ్రామ పంచాయతీ రైతుభరోసా కేంద్రంలో మండల అగ్రికల్చర్ అధికారి-ఎన్.వి.మహేశ్వర్ రెడ్డి తో, కలిసి గ్రామ సర్పంచ్ నాయిని.సావిత్రమ్మ రైతులకు యూరియాను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నాయిని.సావిత్రమ్మ, ఏవో- ఎన్.వి.మహేశ్వర్ రెడ్డి లు మాట్లాడుతూ యూరియా కొరతతో గత 10,15 రోజులుగా రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా యూరియా లారీ లోడ్ ను తెప్పించి, పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇంకా రైతులు అవసరం మేరకు యూరియా అందుబాటులో పెట్టి, కొరత లేకుండా చూడడం మా బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు నాయిని.మద్దిలేటి, నాయిని.ఉపేంద్ర, పూసల కృష్ణ, నాయిని.మధు, తిరుపతయ్య, రైతు భరోసా కేంద్రం సిబ్బంది షబ్బీర్, మధు నాయక్, గ్రామ రైతులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రకృతి వ్యవసాయం పైన క్షేత్ర స్థాయి సిబ్బందికి మూడు రోజుల శిక్షణా కార్యక్రమం విజయవంతం

**నిత్యం రైతులకు అందుబాటులో ఉండి సిబ్బంది సేవలందించాలి**

ముద్దనూరు జూలై 26 పల్లె వెలుగు ముద్దనూరు మండలంలోని మండల పరిషత్తు సభా భవనంలో మూడో రోజు క్షేత్ర స్థాయి సిబ్బంది తో సమావేశాన్ని నిర్వహించినట్లు ఏడీ ఏ కె.రామ మోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడిఏ కె రామ మోహన్ రెడ్డి మాట్లాడుతూ సహజ సిద్ధ వ్యవసాయం గురించి సిబ్బందికి మూడు రోజుల పాటు శిక్షణ అందించి అవగాహన కల్పించినట్లు తెలిపారు.రైతు సేవా కేంద్ర పరిధిలో ఉన్న రైతులతో మమేకమై పని చేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం మండల వ్యవసాయ అధికారి కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ సహజ సిద్ధ పద్ధతులను అనుసరించి రైతులు పంటలు సాగు చేసేలా చూడాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో ముద్దనూరు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ రైతులకు పక్కతి వ్యవసాయము గురించి పూర్తి అవగాహన కల్పించి సహజ సిద్ధ పద్ధతుల గురించి వివరించాలి అన్నారు.ప్రతి రైతుకు పకృతి వ్యవసాయం పైన మక్కువ పెంచి రైతుకు ఉన్న పొలంలో కొద్ది విస్తీర్ణంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పంటలు సాగు చేసేలా ప్రోత్సహించాలి. అన్నారు.తదుపరి కొండాపురం మండల వ్యవసాయ అధికారి.రామాంజనేయులు రెడ్డి మాట్లాడుతూ ప్రతి పథకం గురించి అవగాహన పొంది రైతులకు సేవలు అందించాలి అన్నారు.ఈ కార్యక్రమంలో పక్కతి వ్యవసాయ సిబ్బంది నాగ సుబ్బారాయుడు,నుజహత్,వెంకట లక్ష్మీ, రామ సుధ ,ముని భూపాలుడు ,ఆత్మ సిబ్బంది ఏటీఎం,బిటియం,రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.




# ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలి

**నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ కోరారు. శనివారం బండిమెట్ట మున్సిపల్ పాఠశాల వద్ద రహదారిపై ఆక్రమించి ఏర్పాటు చేసిన 14 షాపులను శనివారం నగరపాలక అధికారులు తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో ట్రాఫిక్ ఇబ్బంది కలిగిస్తూ రహదారులను ఆక్రమించడం ఎంతమాత్రం సబబు కాదని, ప్రతి ఒక్కరూ నగరాభివృద్ధికి సహకరించాలని కమిషనర్ కోరారు. కార్యక్రమంలో సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, బిల్డింగ్ సూపర్వైజర్ మధుగోపాల్, ప్లానింగ్ కార్యదర్శులు, పాల్గొన్నారు.



# కూటమి పాలనలో పేదల ప్రజల జీవితాల్లో వెలుగులు.





## అభివృద్ధిని సంక్షేమాన్ని అడ్డుకునేందుకు జగన్ కుతంత్రలు టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్.

**పల్లె వెలుగు నంద్యాల.** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా నంద్యాల టౌన్ 32 వార్డ్ ఉడుమాల్పురం నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొన్నారు. అనంతరం నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి స్థానిక ప్రజల సమస్యలు తెలుసుకుని, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు సాధించిన ప్రగతిని వివరించారు. అనంతరం ప్రభుత్వ పనితీరును పై టిడిపి యాప్ నందు నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ జగన్ ఎన్ని కుతంత్రాలు చేసినా రాష్ట్రంలో అభివృద్ధిని ఆపలేరని, చంద్రబాబు గారి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ ఏడాదిలో అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. కూటమి పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. గత ఐదేళ్లలో వైసీపీ అసమర్థ, అరాచక, అవినీతి పాలనకు ప్రజలు భీతి చెందారన్నారు. జగన్ పాలన నచ్చకే ప్రజలు వైసీపీని 11 సీట్లే కే పరిమితం చేశారని అయినా బుద్ధి రాలేదని మండిపడ్డారు. చంద్రబాబుగారి పాలనానుభవంతో రాష్ట్రానికి రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని, రానున్న మూడేళ్లలో 10 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ను స్వర్ణాంధ్ర గా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్, డీఎస్సీ, త్వరలో మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం అమలు చేస్తున్నామన్నారు. జగన్ హయాంలో రాష్ట్రం ఆర్థిక పతనానికి గురైందనీఅన్నారు. ఇలాంటి వైసీపీ మళ్ళీ వస్తే రాష్ట్రం అభివృద్ధి చెందదని ప్రజలే చెబుతున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఉడుమాల్పురం టీడీపీ ఇంచార్జ్ కళ్యాణ్ కుమార్, లోకేశ్వర్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జె నాగేంద్రుడు, కే సుధాకర్ రెడ్డి మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కళాశాల విద్యార్థిని సంధ్యారాణికి బంగారు పతకం




**మహానంది, పల్లె వెలుగు** మహానంది ఫారంలోని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ కళాశాల చెందిన విద్యార్థినికి బంగారు పతకం లభించిందని వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వి.జయలక్ష్మి శనివారం తెలిపారు. కళాశాలకు చెందిన వల్లూరి. సంధ్యారాణి అనే విద్యార్థిని అగ్రహణమి (సేద్య విభాగం) లో విద్యనభ్యసిస్తూ శనగ పంటలో రైజోబియం సీవీడ్ ప్రభావం పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి నట్లు తెలిపారు. ఈనెల 24వ తేదీన విజయవాడలో విజయవాడలో ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం 57వ స్నాతకోత్సవ కార్యక్రమం జరిగిందన్నారు. సంధ్యారాణి తమ కళాశాలలో 2021 నుంచి 2024 వరకు తన విద్యాభ్యాసాన్ని కొనసాగించినట్లు తెలిపారు. ఈ విద్యార్థిని కళాశాల అధ్యాపకులు డాక్టర్ మల్లీశ్వర రెడ్డి పర్యవేక్షణలో తన పోస్ట్ గ్రాడ్యుకేషన్ పూర్తి చేసిందన్నారు.విశ్వవిద్యాలయం స్థాయిలో అధిక గ్రేడ్లు (ఓ జీ పీ ఏ) సాధించినట్లు పేర్కొన్నారు. అందువల్ల రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేత బంగారు పథకాన్ని అందుకున్నట్లు తెలిపారు. బంగారు పతకం సాధించిన విద్యార్థినికి తనతోపాటు, కళాశాల యాజమాన్యం విద్యార్థులు, అభినందనలు తెలిపారు.

# శ్రీ బాలశివ డిగ్రీ కళాశాలలో కార్గిల్ విజయ దివస్ వేడుకలు

## ఎందరో సైనికులకు ప్రాణత్యాగ ఫలితం కార్గిల్ పోరు విజయం విద్యార్థులు దేశభక్తిని అలవర్చుకోవాలి దేశ రక్షణకేతమఊపిరిగాజీవిస్తున్న నాదేశ సైనికులందరికీ నాసలామ్ జాతీయ జెండాలతో జేజేలు పలికిను ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్



**మైదుకూరు జులై 26 పల్లె వెలుగు** మైదుకూరులోని వనిపెంట రోడ్డులో ఉన్నటువంటి ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శ్రీ బాలశివ డిగ్రీ కళాశాలలో కార్గిల్ విజయ దివస్ వేడుకలు కళాశాల ప్రిన్సిపల్ ఎస్పి సురేష్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. జై జవాన్ అంటూ దేశ రక్షణ పై శ్రమిస్తున్న నా దేశ సైనికులు భారతీయులందరికీ ఉపాధ్యాయులు నమస్కారం తెలుపుతూ కార్గిల్ పోరులో అమరులైన వీర సైనికులకు పుష్పాంజలి ఘటించి మౌనం పాటించడం జరిగింది. ఈ సందర్భంగాఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ మాట్లాడుతూ కార్గిల్ విజయ దివస్ దినోత్సవం ప్రతి ఏటా జూలై 26న దేశవ్యాప్తంగా జరుపబడుతుంది. 1999, జూలై 26న భారతదేశ సైన్యం పాకిస్తాన్ సైన్యంపై విజయం సాధించిన దానికి గుర్తుగా ఈ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నారు. దేశ రాజధాని న్యూ ఢిల్లీలోని ఇండియా గేట్ వద్ద జరిగే వేడుకల్లో దేశ ప్రధాని పాల్గొని అమర జవానులకు నివాళులు అనిపిస్తారని 1999 మేలో భారత సరిహద్దుల వద్ద వాస్తవాదిన రేఖను దాటి మన దేశంలోకి అక్రమంగా ప్రవేశించిన పాకిస్తాన్ సైన్యాన్ని ఆపరేషన్ విజయ్ పేరుతో పాకిస్థాన్ దురాక్రమాలపై ఎదురు నిలిచి భారత సైనికులు 80 రోజులపాటు పోరాటం చేసిన భారత సైన్యం విజయం సాధించారు.ఈ పోరాటంలో 527 మంది భారత సైనికులు వీరమరణం పొందారని 1999 జులై 26 నాటికి ఆపరేషన్ విజయ విజయవంతంగా పూర్తి చేసిన భారత్ సైన్యం 2025 జూలై 26 నాటికి 26 సంవత్సరాలు పూర్తికావించుకొని కార్గిల్ విజయ దివస్ దినోత్సవాన్ని కళాశాల విద్యార్థుల మధ్య జాతీయ జెండాలతో ఆర్మీ సోల్జర్లకు సెల్యూట్ కొడుతూ వీరమరణం పొందిన వారికి మౌనాన్ని పాటిస్తూ పుష్పాంజలి ఘటించడం జరిగింది. ప్రతి విద్యార్థి దేశభక్తిని అలవర్చుకోవాలని చదువులతో పాటు సంస్కారాన్ని తీర్చిదిద్దుకోవడం విద్యార్థి పాత్ర ప్రధానమైనదిని ప్రతి విద్యార్థి దేశ సైనికులుగా ఉండాలని దేశం కోసం సైనికులు జీవితాలను బలి చేస్తుంటే కొంతమంది స్వార్థపరులు వారి విలాసాల కోసం దేశాన్ని బలి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు వేణుగోపాల్ నాయక్, రమేష్,శేఖర్, గంగులయ్య, ప్రసాద్ రెడ్డి, మహబూబ్ భాష, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

## ప్రభుత్వ విద్య బలోపేతానికై పోరాటం.

## జిల్లాలోనిప్రభుత్వ విద్య బలవపేతానికై 1000 కోట్లు విడుదల చేయాలి

## వలసలకు వెళ్తున్న మండలాలలో ప్రత్యేక హాస్టల్లో ఏర్పాటు చేయాలి.




**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జులై 26** ఎస్ఎఫ్ఐ 48వ జిల్లా క్లీనర్ సమావేశాలలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అబ్దుల్లా, రంగప్ప అన్నారు. ఎమ్మిగనూరులోని నలంద డిగ్రీ కళాశాలలో ఎస్ఎఫ్ఐ కర్నూలు జిల్లా 48 ప్లీనరీ సమావేశాలలో వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో పనులు లేక చాలామంది ప్రజలు ఉపాధి కోసం దూర ప్రాంతాలకు వెళ్తూ తమలాగే తమ పిల్లల జీవితం మారకూడదని వారని ప్రభుత్వ రెసిడెన్షియల్ లో చేర్పించి వారు దూర ప్రాంతాలకు వలసలకు వెళ్లాలని అనుకుంటే ప్రస్తుతం మాత్రం జిల్లా వ్యాప్తంగా ఏ రెసిడెన్షియల్ హాస్టల్ సీట్లు దొరకడం లేదన్నారు. ఈ ఇబ్బంది ముఖ్యంగా అమ్మాయిల చదువులకు ఆటంకంగా మారిందన్నారు ఒకవైపు కస్తూర్బా గాంధీ విద్యాలయాలలో సీట్లు రాక మరోవైపు సాంఘిక సంక్షేమ హాస్టల్లో సీట్లు రాకపోవడంతో ప్రైవేట్ రెసిడెన్షియల్ లో చదివించే స్తోమత వారికి లేకపోవడంతో వారితో పాటు దూర ప్రాంతాలకు వలసలకు తీసుకెళ్తున్నారని అన్నారు. తమ తోటి వయసు పిల్లలతో బడిలో ఆడుతూ పాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువుకోవాల్సిన విద్యార్థులు ఎక్కడో కూలిగా మారుతూ భవిష్యత్తును నిర్వీర్యం చేసుకునే దుస్థితి కర్నూలు జిల్లా వ్యాప్తంగా మారిందన్నారు. ఇంత జరుగుతున్న జిల్లా విద్యాశాఖ అధికారులు నిమ్మకి మీరే తిన్నట్టు వ్యవహరిస్తున్నారని ఇప్పటికైనా జిల్లా వ్యాప్తంగా ఒక సర్వే నిర్వహించి పనులకు వలసలకు వెళ్తున్న విద్యార్థులను బడిలో చేర్పించాలన్నారు. ప్రస్తుతం సంక్షేమ హాస్టల్ లో, గురుకులాలలో, కస్తూర్బా గాంధీకి బాలికల విద్యాలయాలలో, చదువుతున్న విద్యార్థులకు మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని. అలాగే పేరుకు మాత్రమే యూనివర్సిటీలుగా ఉన్న రాయలసీమ యూనివర్సిటీ, క్లస్టర్ యూనివర్సిటీ, ఉర్దూ యూనివర్సిటీలు అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని, ఆదోని మెడికల్ కాలేజ్ ప్రవేట్ స్వీకరణను నిలిపివేసి ప్రభుత్వమే నిర్మాణం పూర్తి చేసి అడ్మిషన్లు ప్రారంభించే విధంగా జిల్లాలోని ఎమ్మెల్యేలందరూ కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, సాయి ఉదయ్, విజయ్ జిల్లా నాయకులు రాము తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఫార్మాసిటికల్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

## రెగ్యులర్ ఫ్యాకల్టీ లేకుండా కళాశాల నడుపుతున్న వైనం.. సీనియర్ విద్యార్థులతో జూనియర్ విద్యార్థులకు క్లాసులు నిర్వహణ... రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆర్ఎస్ఓ డిమాండ్...



**ప్రొద్దుటూరు జూలై 26 పల్లె వెలుగు** పొద్దుటూరు పట్టణంలో మండల రెవెన్యూ అధికారి ఎమ్మార్వో గంగయ్య గారికి రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జగన్, లింగమయ్య మాట్లాడుతూ, ప్రొద్దుటూరు నియోజకవర్గ పరిధిలోని పెద్ద శెట్టిపల్లె లోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర ఫార్మాసిటికల్ కళాశాల యజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా రెగ్యులర్ ఫ్యాకల్టీని మెయింటైన్ చేయకుండా సీనియర్ విద్యార్థులచే జూనియర్ విద్యార్థులకు బోధన చెప్పించడం నీచమైన చర్యా అని వారు విమర్శించారు, ఎటువంటి ల్యాబ్ ఎక్విప్మెంట్ లేకుండా విద్యార్థులకు ఎటువంటి ల్యాబ్ సౌకర్యం కల్పించకుండా లెక్చరర్స్ కూడా అన్ క్వాలిఫైడ్ వారు ఉన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు, విద్యార్థులకు సరిపడు మరుగుదొడ్లు లేక ఒకటో రెండో ఉన్న అవి కూడా మెయింటెన్స్ లేక విద్యార్థులు కళాశాల బయటికి వచ్చే పరిస్థితి ఉందని వారన్నారు, కళాశాలలో సీటు వచ్చిన విద్యార్థుల దగ్గర యూనివర్సిటీ ఫీజు కంటే ఎక్కువ వసూలు చేస్తున్నారని, విద్యార్థులకు ఎగ్జామ్స్ జరిగే సందర్భంలో వారికి హాల్ టికెట్లు ఇవ్వకుండా అటెండెన్స్ షార్టేజ్ ఫీజు ఇలా ఎన్నో రకరకాల ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారని వారన్నారు, ఈ కళాశాల ఆవరణంలో నర్సింగ్ కళాశాల ఫిజియోథెరపీ కళాశాలాలూ నడుపుతూ వాటిలో కూడా సరైన ఫ్యాకల్టీ లేకుండా విద్యార్థులకు సరిపడు ఎక్విప్మెంట్ లేకుండా కళాశాలలు ఏర్పాటు చేసుకొని విద్యార్థులకు సరైన బోధన అందించకుండా ధనార్జన ధ్యేయంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారని తక్షణమే ఈ కళాశాల యాజమాన్యంపై సంబంధిత అధికారులకు తెలియపరచి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం..

# ప్రమాదవశాత్తు మృతి చెందిన ఎద్దు

## నష్టపోయిన రైతు జాలవాడి గుడిపి సునీల్ కుమార్





**పెద్దకడబూరు పల్లె వెలుగు జూలై 26** పెద్దకడబూరు మండలం కేంద్రమైన జాలవడి గ్రామంలో ఎద్దు మృతి రోదిస్తున్న రైతు జి సునీల్ కుమార్ తండ్రి సాల్మన్ , శనివారం రోజున నాకు ఉన్న రెండు ఎద్దులతో , మా గ్రామంలో ఉన్న , బోయ సుంకేసుల ఈరన్న కుమారుడు చంద్ర, అనే వ్యక్తి ప్రత్తి పొలం లో గుంటక పనులు కోసం వెళ్ళాను పనులు పూర్తి చేసిన తరువాత, దాదాపు మూడు గంటల సమయంలో నా యొక్క రెండు ఎద్దులను గడ్డి ఉన్న ఒకేచోట రెండు ఎద్దులను కట్టి వేశాను, నేను ఒక అరగంట సమయంలోనే అన్నం తిని నా ఎద్దుల దగ్గరికి వెళ్లి చూస్తే నా రెండు ఎద్దులలో ఒక ఎద్దు, ప్రమాదవశాత్తు చనిపోవడం జరిగినది , అది ఎందు వలన చనిపోయినదో నాకు అర్థం కావట్లేదు , నేను మొన్ననే అనగా నేల క్రితం నా యొక్క జీవనార్థం కోసం, అప్పు చేసి ఒక లక్ష ఇరవై వేల రూపాయలు ఈ రెండు ఎద్దులను కొన్నాను, నా యొక్క జీవనం కోసం నేను తీసుకున్నాను కానీ ఎద్దు చనిపోవడంతో నా యొక్క బాధ ఏమి చేయాలో, నా కుటుంబం అస్తవ్యస్తమైపోతుంది , ఈ ఎద్దును నేను మరలా కొనలేను ఇప్పుడే నా పరిస్థితి బాగాలేదు నా కుటుంబ పోషణ కూడా చాలా దుర్భరమైన స్థితిలో ఉన్నాను, కనుక ఈ ఎద్దుకు ప్రభుత్వం తరుపున ఆర్థిక సహాయం మంజూరు చేయగలరని కోరుచున్నాను.

# రాయలసీమ వ్యాప్తంగా ఉన్న జూనియర్ కళాశాల సమస్యలను పరిష్కరించాలని



## విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో నూతన బాధ్యతలు చేపట్టిన కళాశాలల ఆర్జెడి సురేష్ బాబు గారిని ఆహ్వానిస్తూ కళాశాల ల విద్యారంగ సమస్యలు తెలియజేయడం జరిగింది

**కడప ఇన్చార్జ్ జూలై 26 పల్లె వెలుగు** రాయలసీమ వ్యాప్తంగా ఉన్న జిల్లాలలో కళాశాల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వం ఏదైతే విద్యార్థుల కోసం ప్రభుత్వ కళాశాలని ఏర్పాటు చేయడం జరిగిందో ఆ కళాశాలల బాగోగులను సరి చేయడంలో ముందుకెళ్లాలని అలాగే కార్పొరేట్ ప్రైవేట్ కళాశాలలు పై నిఘా ఉంచాలని అలాగే కర్నూలు తిరుపతి కడప అనంతపురం సత్యసాయి చిత్తూర్ నంద్యాల అన్నమయ్య జిల్లాల లోని ప్రైవేట్ కార్పొరేట్ ఒకేష నల్ కళాశాలల యాజమాన్యాలు అపార్ట్మెంట్లలో కమర్షియల్ కాంప్లెక్స్ లలో అనుమతి లేని బిల్డింగ్లలో కళాశాలలు ఏర్పాటు చేసి హాస్టల్స్ బిల్డింగ్ ఏర్పాటు చేసి నిర్వహించడం జరుగుతోంది వీటి పైన కూడా నిఘా ఉంచి ప్రతి జిల్లాల ఆర్ఐఓల, డివి ఈవోలపై చర్యలు తీసుకోవాలని ఇటువంటి కళాశాలలను వెంటనే రద్దు చేయాలని ఈ సందర్భంగా కోరారు ప్రభుత్వ,ఎయిడెడ్ కళాశాలలోని పోస్టులను,లెక్చరర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రగతిశీల విద్యార్థి యువజన సమైక్య (పిఎస్వైఎఫ్) రాష్ట్ర కన్వీనర్ ఓబులేష్ కత్తి,తెలుగు రాష్ట్ర విద్యార్థి సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇండ్ల జయరాజ్,రాయలసీమ విద్యార్థి అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బందెల ఓబులేసు లతోపాటు విద్యార్థి యువజన నాయకులు బయన్న, ప్రవీణ్,రాజు తదితరులు పాల్గొన్నారు

## మైదుకూరు నియోజకవర్గం దువ్వూరు మండలం ఇడమడక గ్రామానికి చెందిన వైసిపి నాయకులు శ్రీకాంత్ బావ వీరభద్రుడు డాబా కూల్చివేత పై ఎంపీ అవినాష్ రెడ్డి కామెంట్స్

**కేవలం రెడ్ బుక్ రాజ్యాంగంలో భాగంగా రాజకీయ కక్షతో స్థానిక ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ ఆదేశాలతో రెవెన్యూ పోలీసు సిబ్బంది డాబాను కూల్చారు.**



దువ్వూరు మండలం జులై 26 పల్లె వెలుగు కేసీ కెనాల్%ొ%దేవాదాయ శాఖ%ొ% జాతీయ రహదారి అధికారులతో నోటీసులు ఇప్పించి%ొ% ఆయా శాఖలకు అభ్యంతరాలు లేకపోయినా%ొ% ఎన్ని విధాల పాచికలు వేసినా.. ఏమి చేయలేకపోయామే అనే అక్కస్సుతో%ొ% రాజకీయ కక్షలో భాగంగా%ొ% రెవెన్యూ పోలీస్ అధికారులను పురమాయించి అధికార దర్పంతో స్థానిక ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ బలవంతంగా కూల్చి వేయించారు. స్థానిక ఎమ్మెల్యే కడుపు కొట్టే రాజకీయం చేస్తున్నారు. తప్పుడు రాజకీయాలు కడుపు కొట్టే రాజకీయాలు మానుకోమని.. ఇది మంచి పద్ధతి కాదు అని హితవు పలుకుతున్నాము.

**ప్రభుత్వం అన్ని రకాలుగా విఫలం చెందింది** సూపర్ సిక్స్ అని అధికారంలోకి వచ్చి ఏ హామీని అమలు చేయలేదు అమలు చేస్తున్న పెన్షన్లలో కూడా కోతలు విధించి 14 నెలలలోనే 5 లక్షల మంది పెన్షన్లకు కోత విధించింది తగ్గించారు. పెన్షన్లు ఇచ్చే ఉద్దేశంతో ప్రతి నెల ఏదో ఒక జిల్లాకు పర్యటించి ఒకరికో ఇద్దరికో నాలుగు వేల పెన్షన్లు ఇచ్చేందుకు%ొ% రాష్ట్ర ఆదాయం నుంచి రెండు కోట్లు రూపాయలు ఖర్చు చేస్తున్నారు. ముఖ్యమంత్రి కి పబ్లిసిటీ పిచ్చి పరాకాష్టకు చేరుకుంది. ఇది సబబు కాదు. ప్రజల సొమ్మును అన్యాయంగా వృధా చేస్తున్నారు.

**ఫ్రీ బస్సును అమలు చేయలేదు** ఆడబిడ్డకు సంవత్సరానికి 18000 ఇస్తామన్న హామీని అడిగితే%ొ% వారి మంత్రి ఆంధ్ర రాష్ట్రాన్ని అమ్ముకున్నా.. ఇవ్వలేము అని అనడం దారుణం. ఎన్నికల ముందు హామీ ఇచ్చేటప్పుడు తెలవదా గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి కోవిడ్ వచ్చినా.. రాష్ట్ర ఖజానాకు ఆదాయం లేకున్నా%ొ%కారణాలు వెతకకుండా ఎన్నికల హామీలు ఇచ్చిన విధంగా నవరత్నాలలో భాగంగా ప్రతి దానిని నెరవేర్చారు. గత ప్రభుత్వ కాలంలో 3 లక్షల కోట్లు అప్పు చేస్తే రాష్ట్రం శ్రీలంక అవుతుంది మరో సోమాలియా అవుతుంది అన్నారు. నేడు కేవలం 14 నెలల లోనే రెండు లక్షల కోట్లు అప్పు చేశారు. ఇప్పుడు రాష్ట్రం ఏమవుతుందో ప్రజలు ఆలోచించాలి.. అప్పు చేసినా కూడా సంక్షేమ పథకాలు అమలు చేయలేని అసమర్ధ నాయకుడు చంద్రబాబు. అసమర్ధ ప్రభుత్వం ఇది. ప్రభుత్వ అసమర్థతను ప్రశ్నిస్తున్నందుకు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు ఎక్కడికి వెళ్లిన ప్రజల నుండి జగన్కు వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు గతంలో చంద్రబాబు హయాంలో 43 వేల బెల్ట్ షాపులు ఉండేవి మళ్లీ నేడు అవే కొనసాగుతున్నాయి గతంలో మీ ప్రభుత్వం కంటే జగన్ ప్రభుత్వంలో మద్యం షాపుల ద్వారా రాష్ట్ర ఖజానాకు ఆదాయం పెరిగింది చంద్రబాబు చేసిన స్కాములను అన్నింటిని అధిగమించి మద్యం శాఖ ద్వారా రాష్ట్రానికి ఆదాయం పెంచితే%ొ% దీనిని చంద్రబాబు స్కాం అంటూ%ొ % జగన్ చుట్టూ ఉన్న కీలక నాయకులను ఎలాగైనా స్కామ్ లో ఇరికించి ఇబ్బందులకు గురి చేయడం ద్వారా పార్టీని నిర్వీర్యం చేయాలని కుటిల పన్నాగాలు చేస్తున్నారు. అందులో భాగమే నేడు జరుగుతున్న వైసీపీ నాయకుల అరెస్టులు మీరు చేస్తున్న తప్పు పనులను అన్నింటినీ ప్రజలు గమనిస్తున్నారు. సమయం సందర్భం వస్తే మళ్లీ తిరుగులేయలేని పరిస్థితుల్లో ఉండేటట్లు ప్రజలు సమాధానం చెబుతారు. తప్పుడు రాజకీయాలు అసత్య ప్రచారాలు అక్రమ అరెస్టులు మానుకోండి.

**సూపర్ సిక్స్ ను అమలు చేయండి** ప్రతి నెల ఆడబిడ్డలకు 1500 నిరుద్యోగులకు 3000 రైతులకు సంవత్సరానికి 20,000 రైతు భరోసా ఇవ్వండి. 50 సంవత్సరాలకే ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీలకు పెన్షన్లు అన్నావు ఇవి ఏమి అమలు చేయలేదు . దీనిపైన దృష్టి పెట్టండి

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పందికోన ఈరన్న తెలుగుదేశం పార్టీ నాయకులు



ఎమ్మిగనూరు పల్లె వెలుగు జులై 26 ప్రజల గుండెల్లో చిరస్థాయిగా పేరు సంపాదించుకున్న ప్రజల మనిషి స్వర్గీయ బీవీ మోహన్ రెడ్డి ముద్దుల తనయుడు ఎమ్మిగనూరు నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ బి వి జయా నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక 90వ బూత్ న్యూ ఇందిరానగర్ కాలనీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇల్లు ఇవ్వాలని .బాబు ధ్యేయం దినికి అనుగుణంగా అర్హులైన వారు సంక్షేమ పథకాలు ఇవ్వడమే లక్ష్యంగా ప్రతి ఒక్క పేదవారిని కలిసి బాబు సంక్షేమ పథకాలని వివరించి వారికి సంక్షేమ ఫలాలు అందించడమే ముందుకు సాగుతున్నాము మన మంచి ప్రభుత్వం చంద్రన్న ప్రభుత్వం అని ప్రతి గడపకు వెళ్తున్నప్పుడు ప్రజలకు చెబుతున్నారు ఈ కార్యక్రమంలో వాల్మీకి గిడ్డయ్య పాల్గొన్నారు

## ఆకస్మికంగా విమల పాఠశాల సందర్శన:

### విద్యార్థులకు ట్రాఫిక్ పై హెల్మెట్ పై అవగాహన కల్పించారు:

### సీఐ- దస్తగిరి బాబుఎస్సై - చిన్న పేరయ్య మరియు సిహెచ్ఓ:




శిరివెళ్ళ: పల్లె వెలుగు– మండ ల పరిధిలోని యర్రగుంట్ల సమీ పంలో విమల పాఠశాలను శిరివెళ్ళ సబ్ డివిజన్ పరిధిలో ని ఎరగుంట్ల ఎస్‌హెచ్ఓ మరియు సీఐ దస్త గిరి బాబు ఎస్సై ఫీరయ్యలు కలిసి శనివారం 26వ తేదీన సందర్శించారు. ఈ సంద ర్భంగా పాఠశాల విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు మరియు హెల్మెట్ ధరించే అవసరం, మత్తు పదార్థాల వాడకం దుష్పరిణామాలు, బాల్య వివాహాల తీవ్రత, పి ఓ సి ఎస్ ఓ చట్టం పరిధిలో వచ్చే నేరాల గురించి అవగాహన, మరియు 'శక్తి' మొబైల్ యాప్ వినియో గం గురించి విస్తృతంగా అవగా హన కల్పించారు. ఈ కార్యక్ర మంలో విద్యార్థులు ఉత్సాహం గా పాల్గొన్నారు. మరియు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రశ్నలు అడిగి సమాధానాలు పొందారు. విద్యార్థుల్లో చట్టపరమైన అవగాహన పెంపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ తరహా కార్యక్రమాల ద్వారా యువత ను నేరాల నుండి దూరంగా ఉంచడం, సమాజంలోని హాని కర పరిస్థితులపై ముందస్తు జాగ్రత్త తీసుకోవడం సాధ్యమ వుతుందని శిరివెళ్ళ –సి ఐ దస్తగ

## లింగాపురం ఏ జి ఆర్ బ్యాంక్ చైర్మన్ గా సిద్ధారెడ్డి నాగముని రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి

**కొండారెడ్డి మాట్లాడుతూ లింగాపురం ఏ జి ఆర్ బ్యాంక్ చైర్మన్ గా సిద్ధారెడ్డి నాగముని రెడ్డి మరియు డైరెక్టర్లుగా లక్ష్మీనారాయణమ్మ,రామకృష్ణ గారికి శుభాకాంక్షలు తెలియజేసి సొసైటీని అభివృద్ధి చేసి మంచి పేరు తెచ్చుకోవాలని తెలియజేయడం జరిగింది.**



ప్రొద్దుటూరు మండలం జులై 26 పల్లె వెలుగు లింగాపురం ఏ జి ఆర్ బ్యాంక్ చైర్మన్ గా సిద్ధారెడ్డి నాగముని రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి గారు,మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య గారు,మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి గారు,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామి రెడ్డి గారు,నాయకులు బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి గారు,నంద్యాల ఆనంద్ భార్గవ్ రెడ్డి గారు,కొత్తపల్లె పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి గారు,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ అన్నవరం రాంమోహన్ రెడ్డి లిలింగాపురం ఏజిఆర్ బ్యాంక్ చైర్మన్ గా సిద్ధారెడ్డి నాగముని రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి కొండారెడ్డి మాట్లాడుతూ లింగాపురం ఏజిఆర్ బ్యాంక్ చైర్మన్ గా సిద్ధారెడ్డి నాగముని రెడ్డి మరియు డైరెక్టర్లుగా లక్ష్మీనారాయణమ్మ,రామకృష్ణ గారికి శుభాకాంక్షలు తెలియజేసి సొసైటీని అభివృద్ధి చేసి మంచి పేరు తెచ్చుకోవాలని తెలియజేయడం జరిగింది. ప్రొద్దుటూరు మండలం లింగాపురం ఏజిఆర్ బ్యాంక్ చైర్మన్ గా సిద్ధారెడ్డి నాగముని రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి ,మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య ,మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి ,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామి రెడ్డి ,నాయకులు బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి ,నంద్యాల ఆనంద్ భార్గవ్ రెడ్డి ,కొత్తపల్లె పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి ,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ అన్నవరం రాంమోహన్ రెడ్డి గారు,టౌన్ బ్యాంక్ చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి గారు,లింగాపురం సొసైటీ అధికారులు పాల్గొన్నారు.,టౌన్ బ్యాంక్ చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి ,లింగాపురం సొసైటీ అధికారులు పాల్గొన్నారు.లి

## మాజీ ఎమ్మెల్యే రఘురాం రెడ్డి కామెంట్స్

### రెడ్ బుక్ రాజ్యాంగం ఎలా నడుస్తుంది అనేదానికి నిదర్శనమే ఈ ఇడమడక గ్రామం వద్ద జరిగిన సంఘటనలు



దువ్వూరు మండలం జులై 26 పల్లె వెలుగు 40 సంవత్సరాలుగా ఎవరికి అభ్యంతరం లేకుండా జీవనం సాగిస్తున్న రెండు కుటుంబాలపై రాజకీయ కక్షతో ఆర్థికంగా నష్టపరచాలని ఉద్దేశంతోనే సుధాకర్ యాదవ్ అధికార దర్పంతో రెవెన్యూ పోలీసు అధికారులతో కూల్చివేశారు. అధికారులు జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని కేసీ కెనాల్ మరియు జాతీయ రహదారి ఆక్రమణలను అన్నింటినీ గుర్తించి ఖాళీ చేపించండి. వైఎస్ఆర్సిపి పార్టీ వారు చేసిన ఆక్రమణలను స్వచ్ఛందంగా ఖాళీ చేస్తాము. కేవలం వైఎస్ఆర్సిపి వారి ఆక్రమణలపైనే చర్యలు తీసుకోవడం అధికారులకు పద్ధతి కాదు. టిడిపి నాయకులు నిర్దాక్షిణ్యంగా ప్రవర్తిస్తున్నారు. మా జీవన భృతి పోతుంది కూల్చివేస్తే మందు తాగి చస్తామంటే పక్కకు వెళ్లి చావండి అని అనడం దారుణం రైతులకు యూరియా కొరత ఉంది.. ఇప్పుడు పంట పండించుకునే సమయం..జిలుగలు కావాలని రైతులు అడుగుతున్నారు.. మా ప్రభుత్వంలో విత్తనాల కొరతలేదు..ప్రస్తుతం వరికి గిట్టుబాటు ధర లేదు.. యూరియా దొరకడం లేదు.. మందు పుష్కలంగా దొరుకుతోంది..ఎవరైనా ఏదైనా మాట్లాడితే కక్ష సాధింపు తప్పుడు కేసులు పెడుతున్నారు.. కక్ష సాదింపు తో ఒకరి మాటలు విని అధికారులు తప్పు చేస్తే అనుభవించాల్సింది మీరే..తప్పు చేస్తే చర్యలు తీసుకోండి..మంత్రి అచ్చం నాయుడు ఆడబిడ్డ నిధి ఇవ్వాలంటే రాష్ట్రాన్ని అమ్మాలి అంటున్నాడు..నిరుద్యోగ భృతి అన్నారు ఒకరికైనా ఇచ్చారా..మా ప్రభుత్వంలో ప్రతి నెల పింఛన్లు వాలంటీర్లు ఇచ్చేవారు.. నేడు ముఖ్యమంత్రి ఇస్తున్నాడు..ప్రభుత్వం 14 మాసాలలో 1,85,000 కోట్లు అప్పు చేసింది..గత ప్రభుత్వంలో జగన్ అప్పు చేస్తే శ్రీలంక అవుతుందనే వారు.. లక్షల కోట్లు ప్రజలకు పంచారు..అభివృద్ధి సంక్షేమం లేదు కక్ష సాధింపు మాత్రమే జరుగుతుంది..ప్రజల్లో తిరుగుబాటు రాబోతోంది.. మేము కాదు చెప్పేది టిడిపి నాయకులే తర్జనభజనలు పడుతున్నారు..ప్రభుత్వం సుపరిపాల నా అని ప్రజల్లోకి వెళ్ల లేకపోతున్నారు.. కొద్ది రోజులు పోతే ప్రజలు నిలేసే రోజులు వస్తాయి. .ప్రజా సమస్యలపై పోరాడేందుకు సిద్ధంగా ఉన్నాం..

## పల్లెనిద్ర కార్యక్రమం :

### ఆళ్లగడ్డ డిఎస్పీ ప్రమోదర్ - సిఐ దస్తగిరి బాబు - ఎస్సై చిన్న పీరయ్య






శిరివెళ్ళ :- పల్లె వెలుగు మండల పరిధిలోని - గోవింద పల్లె- గ్రామంలో శనివారం సాయంత్రం ఆళ్లగడ్డ డిఎస్పి- శిరివెళ్ళ సిఐ, ఎస్ఐ మరియు పోలీస్ సిబ్బందితో కలిసి పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పి ప్రమోద్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఫ్యాక్షనిజం వలన సంభవించే ప్రమాదాల గురించి మరియు ప్రాణ నష్టం, కుటుంబాల వినాశనం వంటి విషయాలపై అవగాహన కలిగించారు. ఫ్యాక్షన్ కలహాలకు దూరంగా ఉండాలని శాంతియుత జీవనం కొనసాగించాలని సూచించారు. గ్రామంలో ఉన్న రౌడీ షీటర్లకు మళ్లీ నేర కార్యకలాపాల్లో పాల్గొంటే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పేదరిక నిర్మూలనకు పి-4 విధానం

### సమాజ అభివృద్ధికి అందరూ భాగస్వాములు కావాలి,,,,, సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ,,,,,,




ఎమ్మిగనూరు పల్లె వెలుగు జులై 26 పేదరిక నిర్మూలనకు పి-4 విధానం సమాజ అభివృద్ధికి అందరూ భాగస్వాములు కావాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయం నందు స్వర్ణాంధ్ర విజన్ 2047 ప్లాన్ లో భాగంగా పేదరిక నిర్మూలన పి 4 (ప్రభుత్వ - ప్రైవేట్ - ప్రజల - భాగస్వామ్యం) విధానంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సర్పంచులు, ఎంపిటిసి, వార్డు మెంబర్స్, పరిశ్రమ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలోని పేద, నిరుపేద కుటుంబాలను ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చేయడం. ఇందుకోసం ప్రభుత్వంతో పాటు ప్రైవేట్ రంగం మరియు ప్రజల భాగస్వామ్యం అవసరమని తెలిపారు. సమాజంలో ఉన్నత స్థాయిలో ఉన్న 20 శాతం సంపన్నులు అట్టడుగున ఉన్న 10 శాతం నిరుపేద కుటుంబాలకు వ్యక్తిగతం, కుటుంబం, సంస్థ లేదా సామాజిక రూపంలో సహాయం చేయాలని సూచించారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో మొత్తం 7,730 కుటుంబాలు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నాయని వాటిలో రూరల్ 4,957 అర్బన్ 2,366 కుటుంబాలు ఉన్నాయని వీటిలో 2,172 కుటుంబాలకు 363 మార్గదర్శులు ముందుకు వచ్చారని తెలిపారు. సబ్ కలెక్టర్ కార్యాలయం తరుపున రెండు కుటుంబాలను దత్తత తీసుకున్నానని, ప్రతి ఒక్క ఉద్యోగి కూడా సమాజంలో అట్టడుగునా ఉన్న కుటుంబాలకు ఫైనాన్షియల్ గా కానీ నాన్ ఫైనాన్షియల్ గా కానీ, మార్గదర్శులుగా ముందుకు రావాలని సూచించారు. పి4 విధానాన్ని విజయవంతం చేసి నియోజకవర్గ ఆర్థిక, సామాజిక అభివృద్ధి సాధించడం ముఖ్యమని, ఇది ముఖ్యమంత్రి దూరదృష్టి యుక్త ఆలోచన అని అన్నారు. సమాజంలో సహాయం చేసే మనసు ఉన్న చాలా మంది ఉన్నారని వారు ఈ యెక్క అవకాశాన్ని ఉపయోగించుకొని ఆర్థిక, సామాజిక , నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని అన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ డి ఆర్ డి ఏ పి డి రమణారెడ్డి, ఎమ్మిగనూరు మండల అధికారి బిసి సంక్షేమ అధికారి ప్రసున్న, తాసిల్దారులు శేష ఫణి, శ్రీనివాసులు, రాజేశ్వరి, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు



## రామాలయంలో వైభవంగా శ్రావణమాసంప్రత్యేక పూజలు

### సీతారామచంద్ర స్వామికి వెండి గొడుగులు. విల్లు అందజేత



భూపాలపల్లి జులై 26 పల్లె వెలుగు ప్రతినిధి: గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా శనివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు.అదేవిధంగా గణపురం మండల కేంద్రానికి చెందిన రాచర్ల సరోజన ఆనందం (ఎల్ఐసి) దంపతులు శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి వారికి వెండి గొడుగులను విల్లు ను శ్రావణ శనివారం సందర్భంగా ఆలయంలోఅందజేయడం జరిగింది ఈ సందర్భంగా రాచర్ల ఆనందం మాట్లాడుతూ..స్వామివారికి వెండి గొడుగులను విల్లును అందజేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన గౌడ్ కమిటీ సభ్యులు బండారు శంకర్,మూల శ్రీనివాస్,బటిక స్వామి,మాదాసు అర్జున్,మాదాసు మొగిలి,బూర రాజగోపాల్,దైవాల భద్రయ్య,ఉయ్యాల బిక్షపతి,పాండవుల భద్రయ్య,భక్తులు నేరెళ్ల శంకర్,కటుకూరి రాజయ్య,పాసికంటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పట్టపగలు దొంగతనం

### వృద్ధ దంపతులను బురిడీ కొట్టించి నగలతో పరార్

ప్రొద్దుటూరు జులై 26 పల్లె వెలుగు ప్రొద్దుటూరు స్థానిక నెహ్రూ రోడ్డు నందు నివాసం ఉంటున్న బద్వేలు గురివిరెడ్డి, లక్ష్మీదేవి దంపతులు సచివాలయ సిబ్బందినంటూ వృద్ధ దంపతుల ఆధార్ అప్డేట్ చేయాలంటూ బురిడీ భర్త గురువు రెడ్డికి మాయ మాటలు చెప్పి మున్సిపల్ కార్యాలయానికి పంపించిన కేటుగాడు పెన్షన్ ఆధార్ అప్డేట్ కోసం లక్ష్మీదేవి మెడలో అలాగే చేతిలో ఎటువంటి బంగారు ఆభరణాలు ఉండకూడదని మాయమాటలు చేతిలోని గాజులు మెడలోని సరుడు టేబుల్ మీద పెట్టిన లక్ష్మీదేవి హాల్లో వెలుతురు సరిగాలేదని బెడ్ రూమ్ లోకి వెళ్ళమని చెప్పిన కేటుగాడు బెడ్ రూమ్ లోకి వెళ్ళగానే బయటనుంచి వాకిలి గడియ వేసి బంగారు నగలతో కేటుగాడు మాయం లబోదిబోమంటున్న బాధితులు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు... దర్యాప్తు చేస్తున్న పోలీసులు...



# బిసిలపట్ల కాంగ్రెస్ పార్టీ కి చిత్తశుద్ధి లేదు

## కాంగ్రెస్ పార్టీ బిసిలకు 42% రిజర్వేషన్లు కల్పించే అంశంపై బిజెపి పై చేస్తున్న అసత్య ప్రచారాన్ని ఖండిస్తున్న.. బిజెపి నేత, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు శ్రీ తల్లోజు ఆచారి గారు.

పల్లె వెలుగు న్యూస్: రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముఖ్యమంత్రి, మంత్రులు, బిసిలకు 42% రిజర్వేషన్ అమలు చేస్తున్నామని, దానికోసం ఆర్డినెన్స్ తీసుకొచ్చామని గొప్పలు చెప్పుకుంటున్నారు.

ఇది పూర్తిగా బిసిలను మోసం చేసే ప్రక్రియ మాత్రమే.నిజంగానే బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉంటే, బిల్లులో సరైన ప్రక్రియ చేపట్టే వారే తప్పా ఆర్డినెన్స్ తీసుకురాకపోయేవారు. 42% బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలనే అంశంపై కాంగ్రెస్ పార్టీ పెట్టిన బిల్లుకు అసెంబ్లీ లో బిజెపి పూర్తి మద్దతు తెలిపింది.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మేనిఫెస్టో లో బిసిలకు 42% రిజర్వేషన్లను కల్పిస్తామని హామీ ఇచ్చారే తప్పా, కేంద్ర ప్రభుత్వం ఇస్తేనే రిజర్వేషన్లు ఇస్తాం అని చెప్పలేదు.దొంగ చాటుగా 10 శాతం రిజర్వేషన్లు ముస్లింలకు, బిసిల రిజర్వేషన్లలో కలిపి బిసిలకు అన్యాయం చేస్తుంది కాంగ్రెస్ పార్టీ.50 శాతం ఉన్న బిసిలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వకుండా, 12 శాతం ఉన్న ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లను బిసిల్లో కలపడంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి బిసిల పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏంటో స్పష్టమవుతుంది. కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్లను బిసిలకు కల్పించండి, కేవలం 12 శాతం ఉన్న ముస్లింలను బిసిల్లో కలపకండి అని బిజెపి నిలదీస్తే, బిజెపి అడ్డుపడుతుందని అబాండాలు వేస్తుంది. 20 వేల కోట్లు బిసిలకు స్పెషల్ ఫండ్ కేటాయిస్తామని చెప్పారు, ఈ కేటాయింపు ను ఎవరు ఆపుతున్నారో కాంగ్రెస్ పార్టీ నాయకులు బిసిలకు సమాధానం ఇవ్వాలి. రాష్ట్ర ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన నామినేటెడ్ పోస్టుల్లో ఎన్ని బిసిలకు ఇచ్చారో చెప్పాలి, వీరికి ఎవరు అడ్డుపడుతున్నారో చెప్పాలి. ఇప్పటికే కెసిఆర్ ప్రభుత్వంలో 34 శాతం ఉండాల్సిన రిజర్వేషన్లను 24 శాతానికి తీసుకొచ్చి బిసిలకు అన్యాయం చేసారు, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలను బిసిల్లో చేర్చి మళ్లీ అన్యాయం చేస్తుంది. రాజ్యాంగం ప్రకారం మత ప్రాతిపాదికన రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగ వ్యతిరేకమే అవుతుంది. రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉన్న బిల్లును కేంద్ర ప్రభుత్వం ఎలా ఆమోదిస్తుంది. ఇవన్నీ తెలిసే కావాలనే బిల్లు పెట్టి, ముస్లిం లను కలిపి బిల్లు చేసారు, ఇది కేవలం బిసిలను మోసం చేసే కుట్ర మాత్రమే.



# గిరిజన యూనివర్సిటీ భూములను ఇతర వ్యాపార సముదాయాలకు కేటాయిస్తే ఊరుకునేది లేదు

## అలాంటి ప్రయత్నాలను విరమించుకోవాలి

## అవసరమైతే న్యాయ పోరాటాలకు సిద్ధమవుతాం

## ఎస్ హెచ్ ఆర్ సి. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య



ములుగు జిల్లా ప్రతినిధి జులై 26 (పల్లె వెలుగు న్యూస్ ) ములుగు జిల్లా: గిరిజన విశ్వవిద్యాలయానికి సేకరించిన భూములను విశ్వవిద్యాలయానికి మాత్రమే ఉపయోగించు కోవాలని ఇతర వ్యాపార సముదాయాలకు కేటాయిస్తే ఊరుకునేది లేదని అలాంటి ప్రయత్నాలను విరమించుకోవాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎస్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. యూనివర్సిటీకి సంబంధించిన భూములలో పెట్రోల్ బంకు లాంటి వ్యాపార సముదాయాలు నిర్మించే ప్రయత్నాలు చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. గిరిజన యూనివర్సిటీ కోసం సేకరించిన భూముల విషయంలో చాలామంది దళిత, గిరిజన నిరుపేదలు కూడా తమకున్న భూములను ఇచ్చి ప్రభుత్వానికి సహకరించారని ఆయన అన్నారు. తమ ప్రాంతంలో ఒక గొప్ప విశ్వవిద్యాలయం ఏర్పాటు కావడం కోసం ములుగు జిల్లాలోని ప్రతి ఒక్కరూ గర్వంగా భావించారని, ఎంతోమంది నిరుపేదలకు ఉపాధి లభిస్తుందనే ఆశలు జిల్లా ప్రజల్లో ప్రబలంగా ఉన్నాయని ఆయన అన్నారు. యూనివర్సిటీ కోసం సేకరించిన భూములను విశ్వవిద్యాలయం కోసం కాకుండా ఇతర వ్యాపార సముదాయాలైన పెట్రోల్ బంకులు లాంటి నిర్మాణ ప్రయత్నాలను విరమించుకోవాలని ఆయన సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు. విశ్వవిద్యాలయం పూర్తిస్థాయి రూపాంతరం చెందిన తర్వాత మిగులు భూములను ప్రభుత్వం అక్కడ పరిస్థితులు బట్టి ఉపయోగించుకోవచ్చని ఆయన సూచించారు. ఆలు లేదు చూలు లేదు అన్నట్లు పూర్తి నిర్మాణాలు కాకముందే వ్యాపార సముదాయాలకు కేటాయించడానికి ప్రయత్నాలు చేయడం సరైన నిర్ణయం కాదని ఆయన అన్నారు. ఈ విషయంలో న్యాయపోరాటం కోసం అవసరం అయితే సుప్రీంకోర్టు మెట్లు ఎక్కడానికి కూడా సిద్ధంగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. కొంతమంది స్వార్థం కోసం విశ్వవిద్యాలయానికి సంబంధించిన భూములను ఎవరికి అప్పచెప్పవద్దని ఆయన అధికారులను వేడుకున్నారు. గిరిజన విశ్వవిద్యాలయ పనులు ఎంతవరకు జరిగాయో వాటికి సంబంధించిన శ్వేత పత్రం విడుదల చేయాలని, ప్రజలకు జవాబుదారీగా ఉండాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ విషయంలో ములుగు జిల్లా కలెక్టర్, యూనివర్సిటీ వీసీ స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ హెచ్ ఆర్ సి ములుగు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి

## అమ్రాబాద్ లో ప్రజా సమస్యలే బిజెపిని గెలిపిస్తుంది:- బిజెపి నాగర్ కర్నూల్ మహిళా మోర్చా అధ్యక్షురాలు బల్మూరు జానకి



అచ్చంపేట జులై 26 పల్లె వెలుగు దినపత్రిక అమ్రాబాద్ మండల కేంద్రం %విశ% ఫంక్షన్ హాల్ లో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల మండల అధ్యక్షులు బొద్దుపల్లి శ్రీనివాస్ గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూల్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బల్మూరు జానకి గారు పాల్గొని మాట్లాడుతూ రాబోయే %పూజ ్గూఇ% స్థానిక ఎన్నికలు మన పార్టీకి అత్యంత కీలకం మన ప్రాంత ప్రజల ఆశలు ఆశయాలు మన బీజేపీ పార్టీ పైనే ఉన్నాయి మనం ఈ ఎన్నికల్లో కీలక పాత్ర పోషించబోతున్నాం ప్రతి ఇంటికి వెళ్లి మన పార్టీ చేసిన అభివృద్ధి పనులను మనం రాబోయే రోజుల్లో చేసే అభివృద్ధి కార్యక్రమాలను మనం చెప్పి మన అభ్యర్థులను పెద్ద ఎత్తున గెలిపించుకోవాలని ప్రజలకు మనము ఎప్పుడూ అందుబాటులో ఉంటే ప్రజలంతా మన వైపు చూస్తారు ఈ ప్రాంత ప్రజల సమస్యలను అర్థం చేసుకొని వాటిని పరిష్కరించడానికి మనం కృషి చేస్తే వారితో ఒకరిగా కలిసిపోవాలి నిజాయితీ నిబద్ధతతో పని చేస్తేనే ప్రజల మద్దతు లభిస్తుంది మన గెలుపు మన పార్టీ గెలుపు మన ప్రాంత ప్రజల గెలుపు కావాలని మనమందరం అహర్నిశలు కష్టపడి మన ఐక్యత మన బలం మనం కష్టపడితే విజయం మనదే ప్రజలకు సేవ చేయడమే మన లక్ష్యం ఎన్నికల్లో మనం సత్తా చాటుదాం రానున్న రోజుల్లో ఎంపీటీసీ జడ్పిటిసి ఎలక్షన్లో పెద్ద ఎత్తున విజయం సాధించి తీరుతామని వారు మాట్లాడారు ఈ కార్యక్రమంలో బిజెపి నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు గారు మాజీ మండల అధ్యక్షులు గోలి రాజుగారు కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నోముల చంద్రయ్య గౌడ్ గారు గాదే అశోక్ బట్టి పరమేష్ ఏలిజాల చంద్రయ్య నోముల రాజు గౌడ్ నోముల శంకర్ గౌడ్ భోగరాజు శంకర్ నోముల లక్ష్మీనారాయణ గౌడ్ పరమేష్ శంకర్ ప్రసాద్ వెంకన్న ప్రశాంత్ కదారి లక్ష్మణ్ నితీష్ భరత్ రాజు అభిరామ్ అజయ్ నితీష్ నోముల శంకర్ గౌడ్ మాదని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొనడం జరిగింది

# అక్షర స్కూల్ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

## విద్యార్థిని చితకబాదిన అక్షర స్కూల్ టీచర్

## భయంతో లాడుతున్న విద్యార్థి



పల్లె వెలుగు న్యూస్ తలకొండపల్లి : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో అక్షర స్కూల్ విద్యార్థిని చితకబాదిన టీచర్, సాయంత్రం ఇంటికి రాగానే విద్యార్థి తన తల్లిదండ్రులతో విడుస్తూ దెబ్బలు చూపించగా ఏళ్ల అయ్యలు కనిపించడంతో అక్షర స్కూల్ యాజమాన్యాన్ని విద్యార్థి తల్లిదండ్రులు కొట్టిన దెబ్బలని చూపించగా మేము కొట్టలేదని బుక్కు ఇస్తున్నారు. విద్యార్థులు చదువుకోవడానికి వేల రూపాయలు ఖర్చు చేసి చదివిస్తుండగా కొందరు టీచర్స్ వారికి విద్యార్థుల పట్ల ఎందుకు ఇంత కూరగా వివరిస్తున్నారు అని తల్లిదండ్రులు వాపోతున్నారు . తక్షణమే అక్షర స్కూల్ యజమాన్యం పై చర్యలు చేపట్టి తగిన న్యాయం విద్యార్థికి జరగాలని తల్లిదండ్రులు కోరుకుంటున్నారు ఇలా ఏ విద్యార్థిని కొట్టకూడదని తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సహకరించాలి

## కీసర మండల ఎంఈఓ జమదాగ్ని



జులై .26. పల్లె వెలుగు దినపత్రిక. దమ్మాయిగూడ: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు దాతలు ముందుకు రావాలని కీసర మండల విద్యాధికారి జమదాగ్ని అన్నారు. మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడ మున్సిపాలిటీ లోని అహ్మద్ గూడ వీకర్ సెక్షన్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో పై కంప్యూటర్స్ ఆఫీస్ (ఎంసీఓ) ఐటీ కంపెనీ ఆధ్వర్యంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కార్యక్రమం నిర్వహించారు. 131 మంది విద్యార్థులకు ప్లేట్స్, పెన్సిల్స్, పాఠశాలకు క్రీడా సామాగ్రి, ప్రింటర్, టీవీ, మైక్ సెట్ మొత్తం రూ. 1.50 విలువ గల వస్తువులను పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ జమదాగ్ని హాజరై ప్రారంభించి చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. విద్యార్థులకు ప్లేట్స్, పెన్సిల్స్ పాఠశాలకు క్రీడా సామాగ్రి, టీవీ, ప్రింటర్, మైక్ సెట్ బహుకరించిన ఎంసీఓ ఐటీ కంపెనీని అభినందించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంసీఓ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ బాపి రాజు, జయ ప్రకాష్, శ్రీ ఎ, సూర్య, కిరణ్.బి, ఇతర ఎంసీఓ ఉద్యోగులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి. సునిత, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.





# బి.ఆర్.ఎస్ నుంచి భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు !





నాగర్ కర్నూల్ జులై 26 పల్లె వెలుగు దినపత్రిక నాగర్‌కర్నూల్ మండలం గుడిపల్లి గ్రామం లో%దీ=ూ% పార్టీకి చెందిన అనేకమంది ప్రముఖ గ్రామ నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి అధిక ఉత్సాహంతో చేరిక. కాంగ్రెస్ పార్టీ లోకి అడుగుపెట్టిన వారికిఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి గారుకండువా కప్పి, ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ . ప్రజల మద్దతుతో, నాయకుల విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీ బలోపేతమవుతుంది. గ్రామీణాభివృద్ధికి ఇది కొత్త దిశగా మారుతుంది." అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులుపార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్-కుప్పం డిపో

చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు జులై 29 కుప్పం : ఎన్ఎంయుఏ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, విజయవాడ, గవర్నర్ పేట్-1%ు%పాత బస్టాండ్ స్థలాలను షాపింగ్ మాల్, ప్రైవేటు వ్యక్తులకు ప్రభుత్వం అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ, కుప్పం డిపో ఎన్ ఎం యు ఏ ఆధ్వర్యంలో ఎర్ర బ్యాడ్జీలు ధరించి, డిపో గేట్ వద్ద నిరసన కార్యక్రమాన్ని డిపో కార్యదర్శి జైపాల్ అధ్యర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కడప జోనల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జి.రహంతుల్లా, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డి.గణేష్, డిపో అధ్యక్షులు యస్.మునస్వామి, డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ యం.జి.ప్రసాద్ కుమార్, డిపో కార్యదర్శి ఈ.జయపాల్, డిపో సంయుక్త కార్యదర్శి జి.మునెప్ప, గ్యారేజ్ అధ్యక్షులు కె.దిలీప్ కుమార్, డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ వి.జయశంకర్, గ్యారేజ్ కార్యదర్శి

# తెలంగాణలో మరో మూడు రోజులు అతి భారీ వర్షాలు.. తస్మాత్ జాగ్రత్త.!

## నిరంతరాయంగా వర్షాలు కురుస్తున్న సందర్భంగా ములుగు జిల్లా మరియు నియోజకవర్గ పరిధిలో ఉండే ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు.



ములుగు జిల్లా ప్రతినిధి జులై 26 (పల్లె వెలుగు న్యూస్) విద్యుత్ తీగలు, కరెంటు స్తంభాలను, ట్రాన్స్ఫార్మర్లను తాకవద్దు. రోడ్లపై వెళ్లేటప్పుడు మ్యాన్ హోల్స్, డ్రైనేజీ లను గమనించండి. ఉధృతంగా ప్రవహించే చెరువులు, వాగుల వద్దకు వెళ్ళవద్దు. కూలిపోయే స్థితిలో ఉన్న పాత గోడలు, ఇండ్లలో ఉండవద్దు. వర్షం పడేటప్పుడు చెట్ల కింద నిలబడదు, కూర్చోవడం చేయవద్దు. చిన్నపిల్లలను ఆరుబయట ఆడుకోవడానికి పంపించవద్దు. ఏదైనా అనారోగ్య లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్లను సంప్రదించండి. ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే పోలీస్ లకు మరియు సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు సూచించారు.

# ఘనంగా సిఎల్ శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు



ఆమనగల్ జులై 26 పల్లెవెలుగు దినపత్రిక :బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,తలకొండపల్లి మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలను ఆమనగల్లు పట్టణంలోని శ్రీశైలం జాతీయ రహదారి పై బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు దేరంగుల వెంకటేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలకు ముఖ్యఅతిథిగా గిరిజన రాష్ట్ర నాయకుడు,బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు డా.పత్య నాయక్ విచ్చేసి అభిమానులు, కార్యకర్తల నడుమ సిఎల్ శ్రీనివాస్ యాదవ్ కేక్ కట్ చేశారు.అనంతరం కేక్ ను అభిమానులు,కార్యకర్తలు తినిపించారు.ఈ సందర్భంగా అభిమానులు పెద్ద సంఖ్యలో పూలమాలలు,పుష్పగుచ్చాలతో శ్రీనివాస్ యాదవ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.నియోజకవర్గంలోని పలు గ్రామాలనుండి పార్టీ శ్రేణులు,సిఎల్ శ్రీనివాస్ యాదవ్ అభిమానులు తరలివచ్చి బాణాసంచా పేల్చుతూ సంబరాలు చేసుకున్నారు.ఈ వేడుకల్లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్,మాజీ కౌన్సిలర్ వెంకటయ్య,మాజీ ఎంపీటీసీ పంతు నాయక్,మాజీ సర్పంచ్ శ్రీను నాయక్,మైనార్టీ నాయకులు ఖలీల్,గత్తి బాలస్వామి,యూత్ అధ్యక్షులు దేరంగుల వెంకటేష్,ఎస్సీ సెల్ అధ్యక్షులు లంఠం యాదయ్య,మున్సిపాలిటీ కార్యదర్శి శివకుమార్,వరకుప్పల గణేష్,మహేష్ నేత,నాగిళ్ల జగన్,గండికోట శంకర్,పరమేష్,శెట్టిపల్లి వెంకటయ్య,భీమయ్య,ఎనమళ్ళ రమేష్,పెద్దెల్లి రమేష్,లందం గిరి,గణేష్ నాయక్,బయ్య దేవేందర్, దేరంగుల రాము తదితరులు పాల్గొన్నారు.

# ఆవోపామహిళా విభాగ్ సేవ నిధి ద్వారా బీరువా పంపిణీ



ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 26 పల్లె వెలుగు ఆళ్లగడ్డ ఆవోపా విద్యానిధి చైర్మన్ భోగినేని సంజీవ వెంకట కృష్ణమూర్తి విశ్రాంతి ఉపాధ్యాయులు వారి మాతృమూర్తి బోగినేని వెంకటసుబ్బమ్మ వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం సేవా నిధి ద్వారా శనివారం సంజీవనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకుఆవోపా మహిళా విభాగ్ శాశ్వత నిధి ద్వారా 8 వేల రూపాయలు విలువచేసే బీరువాను వారికి అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూఆవోపా మహిళా విభాగ్ కు శాశ్వత నిధి ద్వారా 50వేల రూపాయలు ఇవ్వామన్నారు వాటిపై వచ్చే వడ్డీతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు మహిళా విభాగ్ అధ్యక్షులు కె శెట్టి సుజాత మాట్లాడుతూ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఇలాంటి కార్యక్రమాలు చేయడం దాతలను అభినందించారు. ఆంధ్రప్రదేశ్ఆవోపా ఉపాధ్యక్షులుకశెట్టి ప్రభాకర్ రావు మాట్లాడుతూ కృష్ణమూర్తి ఈ పాఠశాలలోనే ఉపాధ్యాయులుగా పనిచేసే రిటైర్మెంట్ అయిన తర్వాత ఈ పాఠశాలకు బీరువా అందజేయడం మంచి పరిణామము సంతోషదాయకమన్నారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తిని ఆయన అభినందించారు. ఆవోపా మహిళా విభాగ్ జాయింట్ సెక్రెటరీ లగిశెట్టి లలిత, పాల్గొన్నారు. ఈ సందర్భంగాపాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆవోపా మహిళా సేవా విభాగ్ వారి సేవలను కొనియాడారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

కల్వకుర్తి జులై26 పల్లె వెలుగు దినపత్రిక కల్వకుర్తి మండల పరిధిలోని వల్లపల్లి గ్రామానికి చెందిన పెద్దమొని రాములయ్య గురువారం ఉదయం అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కల్వకుర్తి మాజీ జెడ్పిటీసి జర్పుల దశరథ్ నాయక్ శనివారం ఉదయాన్నే స్థానిక నాయకులతో కలిసి రాములయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రాములయ్య కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బియ్యం ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించగా, చెంపల్లి గ్రామ యువ నాయకుడు శివ యాదవ్ 4500 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రమేష్ కల్వకుర్తి గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ వల్లపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ నాయకులు శివ యాదవ్ శ్రీశైలం యాదవ్ సాయిలు ప్రభాకర్ రామకృష్ణ నవీన్ శ్రీశైలం కాళిదాసు శివ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# మైదుకూరు నియోజకవర్గం దువ్వూరు మండలం ఇడమడక గ్రామానికి చెందిన వైసిపి నాయకులు శ్రీకాంత్ బావ వీరభద్రుడు డాబా కూల్చివేత పై ఎంపీ అవినాష్ రెడ్డి కామెంట్స్

## కేవలం రెడ్ బుక్ రాజ్యాంగంలో భాగంగా రాజకీయ కక్షతో స్థానిక ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ ఆదేశాలతో రెవెన్యూ పోలీసు సిబ్బంది డాబాను కూల్చారు.



**దువ్వూరు మండలం జులై 26 పల్లెవెలుగు** కేసీ కెనాల్ దేవాదాయ శాఖ జాతీయ రహదారి అధికారులతో నోటీసులు ఇప్పించి%ొ% ఆయా శాఖలకు అభ్యంతరాలు లేకపోయినా%ొ% ఎన్ని విధాల పాచికలు వేసినా.. ఏమి చేయలేకపోయామే అనే అక్కస్సుతో%ొ% రాజకీయ కక్షలో భాగంగా%ొ% రెవెన్యూ పోలీస్ అధికారులను పురమాయించి అధికార దర్పంతో స్థానిక ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ బలవంతంగా కూల్చి వేయించారు.

**స్థానిక ఎమ్మెల్యే కడుపు కొట్టే రాజకీయం చేస్తున్నారు.** తప్పుడు రాజకీయాలు కడుపు కొట్టే రాజకీయాలు మానుకోమని.. ఇది మంచి పద్ధతి కాదు అని హితవు పలుకుతున్నాము. ప్రభుత్వం అన్ని రకాలుగా విఫలం చెందింది సూపర్ సిక్స్ అని అధికారంలోకి వచ్చి ఏ హామీని అమలు చేయలేదు అమలు చేస్తున్న పెన్షన్లలో కూడా కోతలు విధించి 14 నెలలలోనే 5 లక్షల మంది పెన్షన్లకు కోత విధించింది తగ్గించారు. పెన్షన్లు ఇచ్చే ఉద్దేశంతో ప్రతి నెల ఏదో ఒక జిల్లాకు పర్యటించి ఒకరికో ఇద్దరికో నాలుగు వేల పెన్షన్లు ఇచ్చేందుకు%ొ% రాష్ట్ర ఆదాయం నుంచి రెండు కోట్లు రూపాయలు ఖర్చు చేస్తున్నారు. ముఖ్యమంత్రి కి పబ్లిసిటీ పిచ్చి పరాకాష్టకు చేరుకుంది. ఇది సబబు కాదు.ప్రజల సొమ్మును అన్యాయంగా వృధా చేస్తున్నారు. ఫ్రీ బస్సును అమలు చేయలేదు ఆడబిడ్డకు సంవత్సరానికి 18000 ఇస్తామన్న హామీని అడిగితే%ొ% వారి మంత్రి ఆంధ్ర రాష్ట్రాన్ని అమ్ముకున్నా.. ఇవ్వలేము అని అనడం దారుణం. ఎన్నికల ముందు హామీ ఇచ్చేటప్పుడు తెలవదా గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి కోవిడ్ వచ్చినా.. రాష్ట్ర ఖజానాకు ఆదాయం లేకున్నా%ొ%కారణాలు వెతకకుండా ఎన్నికల హామీలు ఇచ్చిన విధంగా నవరత్నాలలో భాగంగా ప్రతి దానిని నెరవేర్చారు.గత ప్రభుత్వ కాలంలో 3 లక్షల కోట్లు అప్పు చేస్తే రాష్ట్రం శ్రీలంక అవుతుంది మరో సోమాలియా అవుతుంది అన్నారు. నేడు కేవలం 14 నెలల లోనే రెండు లక్షల కోట్లు అప్పు చేశారు. ఇప్పుడు రాష్ట్రం ఏమవుతుందో ప్రజలు ఆలోచించాలి.. అప్పు చేసినా కూడా సంక్షేమ పథకాలు అమలు చేయలేని అసమర్ధ నాయకుడు చంద్రబాబు. అసమర్థ ప్రభుత్వం ఇది. ప్రభుత్వ అసమర్థతను ప్రశ్నిస్తున్నందుకు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు ఎక్కడికి వెళ్లిన ప్రజల నుండి జగన్కు వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు గతంలో చంద్రబాబు హయాంలో 43 వేల బెల్ట్ షాపులు ఉండేవి మళ్లీ నేడు అవే కొనసాగుతున్నాయి గతంలో మీ ప్రభుత్వం కంటే జగన్ ప్రభుత్వంలో మద్యం షాపుల ద్వారా రాష్ట్ర ఖజానాకు ఆదాయం పెరిగింది చంద్రబాబు చేసిన స్కాములను అన్నింటిని అధిగమించి మద్యం శాఖ ద్వారా రాష్ట్రానికి ఆదాయం పెంచితే%ొ% దీనిని చంద్రబాబు స్కాం అంటూ%ొ జగన్ చుట్టూ ఉన్న కీలక నాయకులను ఎలాగైనా స్కామ్ లో ఇరికించి ఇబ్బందులకు గురి చేయడం ద్వారా పార్టీని నిర్వీర్యం చేయాలని కుటిల పన్నాగాలు చేస్తున్నారు. అందులో భాగమే నేడు జరుగుతున్న వైసీపీ నాయకుల అరెస్టులు మీరు చేస్తున్న తప్పు పనులను అన్నింటినీ ప్రజలు గమనిస్తున్నారు. సమయం సందర్భం వస్తే మళ్లీ తిరుగులేయలేని పరిస్థితుల్లో ఉండేటట్లు ప్రజలు సమాధానం చెబుతారు. తప్పుడు రాజకీయాలు అసత్య ప్రచారాలు అక్రమ అరెస్టులు మానుకోండి. సూపర్ సిక్స్ ను అమలు చేయండి ప్రతి నెల ఆడబిడ్డలకు 1500 నిరుద్యోగులకు 3000 రైతులకు సంవత్సరానికి 20,000 రైతు భరోసా ఇవ్వండి. 50 సంవత్సరాలకే ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీలకు పెన్షన్లు అన్నావు ఇవి ఏమి అమలు చేయలేదు . దీనిపైన దృష్టి పెట్టండి

# మైనర్లు వాహనంతో పట్టుబడితే చర్యలు.



**కర్నూలుపల్లెవెలుగు .** మైనర్లు వాహనం నడుపుతూ పట్టుబడితే వాహనం ఇచ్చిన వారికి, తల్లిదండ్రులపై చర్యలుంటాయని కర్నూల్ ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్ తెలిపారు . కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్ పర్యవేక్షణలో కర్నూల్ నగరంలో లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపే మైనర్లపై చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. రాజ్ విహార్ సెంటర్ లో స్పెషల్ డ్రైవ్ నిర్వహిం చారు. లైసెన్స్ లేకుండా వాహనం నడుపుతున్న మైనర్ల ను పట్టుకున్నట్టు తెలిపారు. 15 మంది మైనర్ వాహనాలను కర్నూల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి కౌన్సెలింగ్ ఇచ్చి హెచ్చరించిన ట్టు తెలిపారు. మైనర్లు పట్టుబడితే తక్షణమే కర్నూల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ ఇస్తామని, మార్పు రాకుంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం లైసెన్స్ లే కుండా బండి నడపబోమని మైనర్లచేత ప్రతిజ్ఞ చే యించారు.వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్ నిబంధనల వీడియో షోలు మరియు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్లు మైనర్లకు చూపించారు. మొదటిసారిగా కౌన్సిలింగ్ చేసి ,రెండవసారి పట్టు బడితే జరిమానాలు విధించనున్నామని ట్రాఫిక్ సిఐ మనసురుద్దీన్ తెలిపారు.



# ఘనంగా శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామికి పూజలు.



**రుద్రవరం ప్రతినిధి జూలై 26 పల్లెవెలుగు** మండల కేంద్రం రుద్రవరం సమీపంలో వెలసిన శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామికి శనివారం ఘనంగా పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వారణాసి గోపి శర్మ ఆధ్వర్యంలో ధూప దీప నైవేద్యాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు వెంకటేశ్వర స్వామికి కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పూజా కార్యక్రమాలకు హాజరైన భక్తులకు నిర్వాహకులు అల్పాహారం ఏర్పాటు చేశారు.

# హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి.



**కేసముద్రం, జులై 26 పల్లెవెలుగు :**వస్తువుల ఎగుమతి, దిగుమతి చేస్తూ దేశ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న హమాలీల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. సంఘం రాష్ట్ర మహాసభల పిలుపులో భాగంగా జులై 31న జిల్లా కేంద్రాల్లో జరుగు ప్రదర్శన, ధర్నాలను జయప్రదం చేయాలనే ప్రచారంలో భాగంగా కేసముద్రంలో కరపత్రాలు ఆవిష్కరించారు. సుమారు నాలుగు కోట్ల మంది దేశవ్యాప్తంగా హమాలి కార్మికులు ఉన్నారని, రాష్ట్రంలో ఐదు లక్షల మంది రోజు అనేక వస్తువులు ఎగుమతి దిగుమతులు చేస్తున్నారని వారికి కనీస వేతనాల చట్టం, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని రవి డిమాండ్ చేశారు. రెక్కలు ముక్కలు చేసుకుని పొద్దంతా కష్టపడ్డ కార్మికునికి కనీస కూలి గిట్టుబాటు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాల వల్ల నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగి వచ్చే కూలి జీతం సరిపోవటం లేదని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లు తీసుకొచ్చి కార్మిక వర్గ సమస్యలపై పుండు మీద కారం చల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం అందించాలని తదితర డిమాండ్లపై ఈనెల 31న జిల్లా కేంద్రాలలో జరుగు నిరసన ప్రదర్శన జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ నాయకులు గుగులోత్ సురేష్, రవీందర్, వెంకన్న ఎల్లయ్య, రాములు, లక్ష్మయ్య, మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

# దొర్నిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్తపల్లి గ్రామంలో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్



**ఆళ్లగడ్డ ప్రతినిధి జూలై 26 పల్లెవెలుగు** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ డిఎస్పీకే ప్రమోద్ సూచనల మేరకు దొర్నిపాడు మండలం డబ్ల్యూ కొత్తపల్లి గ్రామంలో ఆళ్లగడ్డ గ్రామీణ సీఐ మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ ఎస్ఐలు వరప్రసాద్ నగీన, జయప్ప, చాగలమరి ఎస్సై సురేష్ 40 మంది పోలీస్ సిబ్బందితోసోదాలతో గ్రామాన్ని జల్లెడ పట్టారు. వాహనాలు తనిఖీలు, సోదాలు, ఎంవి యాక్టివ్, రోడ్డు భద్రత,సైబర్ క్రైమ్ తదితర సంబంధించిన అవేర్నెస్ కార్యక్రమాలను గురించి తెలుపుతూ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని గ్రామస్తులకు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ ఆళ్లగడ్డ రూరల్ లోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో శాంతి భద్రతల పరిరక్షణ మరియు నేరాలను నివారించడమే ముఖ్య లక్ష్యంగా గ్రామాలలో ఎలాంటి గొడవలు అల్లర్లు జరగకుండా నివారించుటకు పోలీసులు ప్రజల కొరకు ఉన్నారని భరోసా కల్పించడం కొరకు కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించామన్నారు ఈ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయి అన్నారు. డబ్ల్యూ కొత్తపల్లి గ్రామంలో పోలీసు సిబ్బందితో సోదాలు నిర్వహించామని ఈ తనిఖీల్లో ఎలాంటి పత్రాలు లేని 3 ట్రాక్టర్లు,5మోటార్ సైకిల్ సీజ్ చేసినట్లు 19 మంది పైన మోటార్ వెహికల్ చట్టం ఉల్లంఘన పై జరిమానా విధించినట్లు సీఐ మురళీధర్ రెడ్డి తెలిపారు.

# సత్య సాయి జిల్లా ఎస్పీ ని కలిసిన ఏ. పి. జె. ఎస్. ఏ నాయకులు




**అనంతపురం చీఫ్ బ్యూరో , జూలై 27: పల్లెవెలుగు** ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఓబులం ప్రసాద్ గౌరవ అధ్యక్షులు బోళ్ల సతీష్ బాబు, ప్రధాన కార్యదర్శి వేణు, ట్రెజరర్ రెడ్డప్ప, ప్రచార కార్యదర్శి నాగ లింగస్వామి సూచనల మేరకు,సత్య సాయి జిల్లా ఆంధ్ర ప్రదేశ్ జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ నాయకులు జిల్లా ఎస్పీ వి రత్నను మర్యాద పూర్వకంగా కలిశారు. శనివారం జిల్లా కేంద్రం లోని సాయి ఆరామం లో కలిసి క్రీడ పోటీలు నిర్వహణకు గుర్తుగా మొమెంటు ను అందజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఓబుళంపల్లి రామకృష్ణ, పుటపర్తి నియోజకవర్గం అధ్యక్షులు చాపిరెడ్డి హరీ ప్రసాద్, గౌరవ అధ్యక్షులు సివిఆర్ సూరి,, ప్రధాన కార్యదర్శి డి. కేశవయ్య, ధర్మవరం నియోజకవర్గం నాయకులు మేడాపురం కేశవ,కనుముక్కల చిరంజీవి ,అనంతశిఖరి మురళి కృష్ణ, ఉపాధ్యక్షులు షేక్షావలి ప్రచార కార్యదర్శి నూర్ భాషా కోశాధికారిఎన్ ఎన్ నరసింహులు కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు గూడా శ్రీనివాసులు గంగాధర్ అంజి షేక్ గౌస్ బాషా,నాగరాజు,మహేష్, అంజి,గూడ శ్రీనివాసులు, షేక్ భాషా,మహేష్,, తదితరులు కలిసిన వారి లో ఉన్నారు. ఈ సందర్భంగా అన్ని శాఖల ఉద్యోగులతో కలుపుకొని ఆటవిడుపుగా ఈ స్పోర్ట్స్ మీట్ నిర్వహించడం జరుగుతుందని, అంతేకాకుండా అన్ని శాఖల ఉద్యోగులు వృత్తిరీత్యా బిజీబిజీగా గడపడమే కాకుండా ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అందుకోసం క్రీడ పోటీలు నిర్వహించడం మా ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ముఖ్య ఉద్దేశ్యంగా ఏర్పాటు చేశామని తెలిపారు. ఇందులో పోలీస్ అధికారులు కూడా భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఎస్పీ వి. రత్న ని వారు కోరారు. ఇందుకు ఎస్పీ సానుకూలంగా స్పందించి పోలీస్ శాఖ నుంచి ఖచ్చితంగ క్రీడల్లో పాల్గొంటామని హామీ ఇచ్చారు.

# గిరిజన యూనివర్సిటీ భూములను వ్యాపార సముదాయాలకు కేటాయిస్తే ఊరుకునేది లేదు

## అలాంటి ప్రయత్నాలను విరమించుకోవాలి

## అవసరమైతే న్యాయ పోరాటాలకు సిద్ధమవుతాం

## ఎన్ హెచ్ ఆర్ సి. రాష్ట అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య



**ములుగు జిల్లా బ్యూరో ( పల్లెవెలుగు జులై 26 :** ములుగు జిల్లా గిరిజన విశ్వవిద్యాలయానికి సేకరించిన భూములను విశ్వవిద్యాలయానికి మాత్రమే ఉపయోగించుకోవాలని ఇతర వ్యాపార సముదాయాలకు కేటాయిస్తే ఊరుకునేది లేదని అలాంటి ప్రయత్నాలను విరమించుకోవాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. యూనివర్సిటీకి సంబంధించిన భూములలో పెట్రోల్ బంకు లాంటి వ్యాపార సముదాయాలు నిర్మించే ప్రయత్నాలు చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. గిరిజన యూనివర్సిటీ కోసం సేకరించిన భూముల విషయంలో చాలామంది దళిత, గిరిజన నిరుపేదలు కూడా తమకున్న భూములను ఇచ్చి ప్రభుత్వానికి సహకరించారని ఆయన అన్నారు. తమ ప్రాంతంలో ఒక గొప్ప విశ్వవిద్యాలయం ఏర్పాటు కావడం కోసం ములుగు జిల్లాలోని ప్రతి ఒక్కరూ గర్వంగా భావించారని, ఎంతోమంది నిరుపేదలకు ఉపాధి లభిస్తుందనే ఆశలు జిల్లా ప్రజల్లో ప్రబలంగా ఉన్నాయని ఆయన అన్నారు. యూనివర్సిటీ కోసం సేకరించిన భూములను విశ్వవిద్యాలయం కోసం కాకుండా ఇతర వ్యాపార సముదాయాలైన పెట్రోల్ బంకులు లాంటి నిర్మాణ ప్రయత్నాలను విరమించుకోవాలని ఆయన సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు. విశ్వవిద్యాలయం పూర్తిస్థాయి రూపాంతరం చెందిన తర్వాత మిగులు భూములను ప్రభుత్వం అక్కడ పరిస్థితులు బట్టి ఉపయోగించుకోవచ్చని ఆయన సూచించారు. ఆలు లేదు చూలు లేదు అన్నట్లు పూర్తి నిర్మాణాలు కాకముందే వ్యాపార సముదాయాలకు కేటాయించడానికి ప్రయత్నాలు చేయడం సరైన నిర్ణయం కాదని ఆయన అన్నారు. ఈ విషయంలో న్యాయపోరాటం కోసం అవసరం అయితే సుప్రీంకోర్టు మెట్లు ఎక్కడానికి కూడా సిద్ధంగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. కొంతమంది స్వార్థం కోసం విశ్వవిద్యాలయానికి సంబంధించిన భూములను ఎవరికి అప్ప చెప్పవద్దని ఆయన అధికారులను వేడుకున్నారు. గిరిజన విశ్వవిద్యాలయ పనులు ఎంత వరకు జరిగాయో వాటికి సంబంధించిన శ్వేత పత్రం విడుదల చేయాలని, ప్రజలకు జవాబు దారీగా ఉండాలని సంబంధించిన అధికారులను కోరారు. ఈ విషయంలో గౌరవ ములుగు జిల్లా కలెక్టర్, యూనివర్సిటీ వీసీ స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఆర్ సి ములుగు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి.. ఎస్సై ఎస్. లక్ష్మీనారాయణ



**జూపాడుబంగ్లా జూలై 26 పల్లెవెలుగు** మండల కేంద్రంలోని గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు వ్యతిరేకముగా విద్యార్థులతో కలిసిఎస్సై ఎస్. లక్ష్మీనారాయణ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ఎస్. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ వినియోగం పెరగడం విద్యార్థులు యువత వాటి బారిన పడటం ఆందోళనకరమని పేర్కొన్నారు. లాంటి మత్తు పదార్థాలను సేవించి తమ భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని విద్యార్థులకు సూచించారు. మత్తు పదార్థాలు వినియోగం ద్వారా నేడు యువత భవిష్యత్తు ప్రమాదంలో ఉందని. ఈ ప్రమాదం బారిన పడకుండా యువత అప్రమత్తంగా ఉండాలని. కేవలం క్షణికానందం కోసం మత్తు పదార్థాలు చవించడం ద్వారా మీరు అనుకున్న లక్ష్యాలను సాధించడం ఒక కలగానే మిగిలిపోతుంది అన్నారు. ఎన్నో ఆశలతో మిమ్మల్ని ఉన్నత చదువులు చదివించి మీ బంగారు భవిష్యత్తుకై ఎదురుచూసే తల్లిదండ్రులకు తమ పిల్లలు మత్తు పదార్థాలకు బానిసలు మారడంతో తల్లిదండ్రు ఇలాంటి వేదనకు గురవుతున్నారు. ప్రతి ఒక్కరూ మీ తల్లిదండ్రుల గురించి ఒకసారి ఆలోచించండి మత్తు పదార్థాల వినియోగం ద్వారా ఆర్థికంగా నష్టపోవడంతో పాటు, ఎన్నో ఆరోగ్య సమస్యలు చుట్టుముడతాయని యువత గ్రహించాలని అన్నారు. మత్తు పదార్థాల వల్ల యువత శారీరకంగాను మానసికంగాను తీవ్రంగా బలహీన పడిపోతారని భవిష్యత్తు నాశనం అవుతుందని అటువంటి దురలవాట్లకు దూరముగా ఉండాలని హితువు పలికారు .ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మిన, సేవించిన సమాచారం అందించడం ద్వారా వారిపై తగిన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీనిని తరిమి కొట్టవలసిన బాధ్యత యువత, విద్యార్థులపై ఉందని పేర్కొన్నారు. గంజాయి మత్తు పదార్థాల పాల్పడే వారి సమాచారాన్ని ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యముగా ఉంచడం జరుగుతుందన్నారు.ఎస్సై ఎస్ లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



# పాఠశాలల్లో బాలల గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలి: మండల విద్యాధికారి కాలేరు యాదగిరి.

**కేసముద్రం, జులై 26( పల్లెవెలుగు** బాలల గ్రంథాలయాలను ప్రతి పాఠశాలలో ఏర్పాటు చేయాలని కేసముద్రం మండల విద్యాధికారి కాలేరు యాదగిరి అన్నారు. ఉపాధ్యాయులకు కూడా పఠన నైపుణ్యాలను మెరుగుపరుచుకునేందుకు గ్రంథాలయాలు బోధపడతాయని తెలిపారు. శనివారం కేసముద్రం స్టేషన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, తాళ్లపూస పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న పాఠశాల సముదాయాలు సమావేశంలో కేసముద్రం, ఇనుగుర్తి మండల విద్యాధికారులు పాల్గొన్నారు. గ్రంథాలయాలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపయోగపడతాయని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. పాఠశాలలో గ్రంథాలయాల ఏర్పాటు ఉపాధ్యాయుల పాత్ర, బాలల గ్రంథాలయ కమిటీల ఏర్పాటు తదితర విషయాలను రిసోర్స్ పర్సన్ లు ఉపాధ్యాయులకు వివరించారు. ఈ సమావేశాల్లో ఇనుగుర్తి మండల విద్యాధికారి జంగా రూపారాణి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బందెల రాజు, కోట కనకయ్య, చీకటి వెంకట్రాం నరసయ్య, ఆర్పీలు వట్నాల సత్యనారాయణ, ఎం సురేష్ నాయుడు, వి భాస్కరరావు, రాజ్ కుమార్, సిఆర్పీలు సుల్తానా, స్వాతి, సరిత, నాగవాణి, పద్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఆకస్మికంగా విమల పాఠశాల సందర్శన

## విద్యార్థులకు ట్రాఫిక్ పై హెల్మెట్ పై అవగాహన కల్పించారు: సీఐ, ఎస్ఐ, మరియు సిహెచ్ఓ:





**శిరివెళ్ళ( పల్లెవెలుగు** నంద్యాల జిల్లా :-శిరివెళ్ళ మండల పరిధిలోని యర్రగుంట్ల సమీ పంలో విమల పాఠశాలను శిరివెళ్ళ సబ్ డివిజన్ పరిధిలో ని ఎరగుంట్ల ఎస్హెచ్ఓ మరియు సీఐ దస్త గిరి బాబు ఎస్సై ఫీరయ్యలు కలిసి శనివారం 26వ తేదీన సందర్శించారు. ఈ సంద ర్భంగా పాఠశాల విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు మరియు హెల్మెట్ ధరించే అవసరం, మత్తు పదార్థాల వాడకం దుష్పరిణామాలు, బాల్య వివాహాల తీవ్రత, పి ఓ సి ఎస్ ఓ చట్టం పరిధిలో వచ్చే నేరాల గురించి అవగాహన, మరియు 'శక్తి' మొబైల్ యాప్ వినియోగం గురించి విస్తృతంగా అవగా హన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహం గా పాల్గొన్నారు. మరియు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రశ్నలు అడిగి సమాధానాలు పొందారు. విద్యార్థుల్లో చట్టపరమైన అవగాహన పెంపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ తరహా కార్యక్రమాల ద్వారా యువతను నేరాల నుండి దూరంగా ఉంచడం, సమాజంలోని హాని కర పరిస్థితులపై ముందస్తు జాగ్రత్త తీసుకోవడం సాధ్యమవుతుందని శిరివెళ్ళ -సి ఐ దస్తగిరి బాబు తెలిపారు.

# కూటమి పాలనలో పేదల ప్రజల జీవితాల్లో వెలుగులు.




## అభివృద్ధిని సంక్షేమాన్ని అడ్డుకునేందుకు జగన్ కుతంత్రలు టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్.

**నంద్యాల ప్రతినిధి. జులై 25. పల్లెవెలుగు :** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా నంద్యాల టౌన్ 32 వార్డ్ ఉడుమాల్పురం నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొన్నారు. అనంతరం నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి స్థానిక ప్రజల సమస్యలు తెలుసుకుని, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు సాధించిన ప్రగతిని వివరించారు. అనంతరం ప్రభుత్వ పనితీరును పై టిడిపి యాప్ నందు నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ జగన్ ఎన్ని కుతంత్రాలు చేసినా రాష్ట్రంలో అభివృద్ధిని ఆపలేరని, చంద్రబాబు గారి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ ఏడాదిలో అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. కూటమి పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. గత ఐదేళ్లలో వైసీపీ అసమర్థ, అరాచక, అవినీతి పాలనకు ప్రజలు భీతి చెందారన్నారు. జగన్ పాలన నచ్చకే ప్రజలు వైసీపీని 11 సీట్లే కే పరిమితం చేశారని అయినా బుద్ధి రాలేదని మండిపడ్డారు. చంద్రబాబుగారి పాలనానుభవంతో రాష్ట్రానికి రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని, రానున్న మూడేళ్లలో 10 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ను స్వర్ణాంధ్ర గా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్, డీఎస్సీ, త్వరలో మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం అమలు చేస్తున్నామన్నారు. జగన్ హయాంలో రాష్ట్రం ఆర్థిక పతనానికి గురైందనీఅన్నారు. ఇలాంటి వైసీపీ మళ్ళీ వస్తే రాష్ట్రం అభివృద్ధి చెందదని ప్రజలే చెబుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉడుమాల్పురం టీడీపీ ఇంచార్జ్ కళ్యాణ్ కుమార్, లోకేశ్వర్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జె నాగేంద్రుడు, కే సుధాకర్ రెడ్డి మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు మృతి చెందిన ఎద్దు

## నష్టపోయిన రైతు జాలవాడి గుడిపి సునీల్ కుమార్,....




**పెద్దకడబూరుపల్లెవెలుగు జూలై 26** పెద్దకడబూరు మండలం కేంద్రమైన జాలవడి గ్రామంలో ఎద్దు మృతి రోదిస్తున్న రైతు జి సునీల్ కుమార్ తండ్రి సాల్మన్ , శనివారం రోజున నాకు ఉన్న రెండు ఎద్దులతో , మా గ్రామంలో ఉన్న , బోయ సుంకేసుల ఈరన్న కుమారుడు చంద్ర, అనే వ్యక్తి ప్రత్తి పొలం లో గుంటక పనులు కోసం వెళ్ళాను పనులు పూర్తి చేసిన తరువాత, దాదాపు మూడు గంటల సమయంలో నా యొక్క రెండు ఎద్దులను గడ్డి ఉన్న ఒకేచోట రెండు ఎద్దులను కట్టి వేశాను, నేను ఒక అరగంట సమయంలోనే అన్నం తిని నా ఎద్దుల దగ్గరికి వెళ్లి చూస్తే నా రెండు ఎద్దులలో ఒక ఎద్దు, ప్రమాదవశాత్తు చనిపోవడం జరిగినది , అది ఎందు వలన చనిపోయినదో నాకు అర్థం కావట్లేదు , నేను మొన్ననే అనగా నేల క్రితం నా యొక్క జీవనార్థం కోసం, అప్పు చేసి ఒక లక్ష ఇరవై వేల రూపాయలు ఈ రెండు ఎద్దులను కొన్నాను, నా యొక్క జీవనం కోసం నేను తీసుకున్నాను కానీ ఎద్దు చనిపోవడంతో నా యొక్క బాధ ఏమి చేయాలో, నా కుటుంబం అస్తవ్యస్తమైపోతుంది , ఈ ఎద్దును నేను మరలా కొనలేను ఇప్పుడే నా పరిస్థితి బాగాలేదు నా కుటుంబ పోషణ కూడా చాలా దుర్భరమైన స్థితిలో ఉన్నాను, కనుక ఈ ఎద్దుకు ప్రభుత్వం తరుపున ఆర్థిక సహాయం మంజూరు చేయగలరని కోరుచున్నాను.

# పట్టపగలు దొంగతనం

## వృద్ధ దంపతులను బురిడీ కొట్టించి నగలతో పరార్

**ప్రొద్దుటూరు జూలై 26 పల్లెవెలుగు** ప్రొద్దుటూరు స్థానిక నెహ్రూ రోడ్డు నందు నివాసం ఉంటున్న బద్వేలు గురివిరెడ్డి, లక్ష్మీదేవి దంపతులు సచివాలయ సిబ్బందినంటూ వృద్ధ దంపతుల ఆధార్ అప్డేట్ చేయాలంటూ బురిడీ భర్త గురువు రెడ్డికి మాయ మాటలు చెప్పి మున్సిపల్ కార్యాలయానికి పంపించిన కేటుగాడు పెన్షన్ ఆధార్ అప్డేట్ కోసం లక్ష్మీదేవి మెడలో అలాగే చేతిలో ఎటువంటి బంగారు ఆభరణాలు ఉండకూడదని మాయమాటలు చేతిలోని గాజులు మెడలోని సరుడు టేబుల్ మీద పెట్టిన లక్ష్మీదేవి హాల్లో వెలుతురు సరిగాలేదని బెడ్ రూమ్ లోకి వెళ్ళమని చెప్పిన కేటుగాడు బెడ్ రూమ్ లోకి వెళ్ళగానే బయటనుంచి వాకిలి గడియ వేసి బంగారు నగలతో కేటుగాడు మాయం లబోదిబోమంటున్న బాధితులు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు... దర్యాప్తు చేస్తున్న పోలీసులు...



# మాజీ ఎమ్మెల్యే రఘురాం రెడ్డి కామెంట్స్

## రెడ్ బుక్ రాజ్యాంగం ఎలా నడుస్తుంది అనేదానికి నిదర్శనమే ఈ ఇడమడక గ్రామం వద్ద జరిగిన సంఘటనలు



**దువ్వూరు మండలం జులై 26 పల్లెవెలుగు** 40 సంవత్సరాలుగా ఎవరికి అభ్యంతరం లేకుండా జీవనం సాగిస్తున్న రెండు కుటుంబాలపై రాజకీయ కక్షతో ఆర్థికంగా నష్టపరచాలని ఉద్దేశంతోనే సుధాకర్ యాదవ్ అధికార దర్పంతో రెవెన్యూ పోలీసు అధికారులతో కూల్చివేశారు. అధికారులు జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని కేసీ కెనాల్ మరియు జాతీయ రహదారి ఆక్రమణలను అన్నింటినీ గుర్తించి ఖాళీ చేపించండి. వైఎస్ఆర్సిపి పార్టీ వారు చేసిన ఆక్రమణలను స్వచ్ఛందంగా ఖాళీ చేస్తాము. కేవలం వైఎస్ఆర్సిపి వారి ఆక్రమణలపైనే చర్యలు తీసుకోవడం అధికారులకు పద్ధతి కాదు. టిడిపి నాయకులు నిర్దాక్షిణ్యంగా ప్రవర్తిస్తున్నారు. మా జీవన భృతి పోతుంది కూల్చివేస్తే మందు తాగి చస్తామంటే పక్కకు వెళ్లి చావండి అని అనడం దారుణం రైతులకు యూరియా కొరత ఉంది.. ఇప్పుడు పంట పండించుకునే సమయం..జిలుగలు కావాలని రైతులు అడుగుతున్నారు.. మా ప్రభుత్వంలో విత్తనాల కొరతలేదు..ప్రస్తుతం వరికి గిట్టుబాటు ధర లేదు.. యూరియా దొరకడం లేదు.. మందు పుష్కలంగా దొరుకుతోంది..ఎవరైనా ఏదైనా మాట్లాడితే కక్ష సాధింపు తప్పుడు కేసులు పెడుతున్నారు.. కక్ష సాదింపు తో ఒకరి మాటలు విని అధికారులు తప్పు చేస్తే అనుభవించాల్సింది మీరే..తప్పు చేస్తే చర్యలు తీసు కోండి..మంత్రి అచ్చం నాయుడు ఆడబిడ్డ నిధి ఇవ్వాలంటే రాష్ట్రాన్ని అమ్మాలి అంటు న్నాడు..నిరుద్యోగ భృతి అన్నారు ఒకరికైనా ఇచ్చారా..మా ప్రభుత్వంలో ప్రతి నెల పింఛన్లు వాలంటీర్లు ఇచ్చేవారు.. నేడు ముఖ్యమంత్రి ఇస్తున్నాడు..ప్రభుత్వం 14 మాసాలలో 1,85,000 కోట్లు అప్పు చేసింది..గత ప్రభుత్వంలో జగన్ అప్పు చేస్తే శ్రీలంక అవుతుందనే వారు.. లక్షల కోట్లు ప్రజలకు పంచారు..అభివృద్ధి సంక్షేమం లేదు కక్ష సాధింపు మాత్రమే జరుగుతుంది..ప్రజల్లో తిరుగుబాటు రాబోతోంది.. మేము కాదు చెప్పేది టిడిపి నాయకులే తర్జనభజనలు పడుతున్నారు..ప్రభుత్వం సుపరిపాల నా అని ప్రజల్లోకి వెళ్ల లేకపోతున్నారు.. కొద్ది రోజులు పోతే ప్రజలు నిలేసే రోజులు వస్తాయి. .ప్రజా సమస్యలపై పోరాడేందుకు సిద్ధంగా ఉన్నాం..

# పల్లెనిద్ర కార్యక్రమం




**సిరివెళ్ల పల్లెవెలుగు** సిరివెళ్ల మండల పరిధిలోని గోవిందపల్లి గ్రామంలో శనివారం సాయంత్రం ఆళ్లగడ్డ డిఎస్పి, సిరివెళ్ల సిఐ, సిరివెళ్ల ఎస్ఐ మరియు పోలీస్ సిబ్బందితో కలిసి పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పి ప్రమోద్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఫ్యాక్షనిజం వలన సంభవించే ప్రమాదాల గురించి మరియు ప్రాణ నష్టం, కుటుంబాల వినాశనం వంటి విషయాలపై అవగాహన కలిగించారు. ఫ్యాక్షన్ కలహాలకు దూరంగా ఉండాలని శాంతియుత జీవనం కొనసాగించాలని సూచించారు. గ్రామంలో ఉన్న రౌడీ షీటర్లకు మళ్లీ నేర కార్యకలాపాల్లో పాల్గొంటే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన వ్యవసాయాధికారులు.




**కేసముద్రం, జులై 26 పల్లెవెలుగు** మండలం లోని పలు ఎరువుల దుకాణాలలో మండల వ్యవసాధికారులు శనివారం తనిఖీలు నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్, జిల్లా వ్యవసాయ అధికారుల ఆదేశాలతో కేసముద్రం మండలంలోని ఎరువుల దుకాణాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాలను తనిఖీ చేసినట్లు కేసముద్రం మండల వ్యవసాయాధికారి బి వెంకన్న తెలిపారు. పలు దుకాణాలలో ఉన్న యూరియా నిలువలు, లైసెన్స్, పిఓఎస్ మిషన్ బ్యాలెన్స్, స్టాక్ బోర్డు, స్టాక్ రిజిస్టర్ బ్యాలెన్స్, గోదాం బ్యాలెన్స్ లను తనిఖీ చేశారు. కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి వెంకన్న మాట్లాడుతూ, కేసముద్రం మండలంలోని ఎరువుల డీలర్లు, ప్రాపర్ గా, స్టాక్ బోర్డు, గోదాం బ్యాలెన్స్, స్టాక్ రిజిస్టర్ బ్యాలెన్స్, పిఓఎస్ బ్యాలెన్స్ మెషిన్ తో సమానంగా ఉండేటట్లుగా ప్రతిరోజు అప్డేట్ చేసుకోవాలని సూచించారు. ఎరువుల డీలర్లు ప్రతి రైతుకు విధిగా బిల్లులు ఇవ్వాలని, బిల్లుల మీద రైతు సంతకాలు తీసుకోవాలని, ఎవరైనా డీలరు బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడిన, అధిక ధరలకు విక్రయించిన, నిత్యావసర వస్తువుల చట్టం 1955, ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్ బుక్ జిరాక్స్ లు తీసుకువెళ్లి యూరియా, ఇతర ఎరువులను కొనుగోలు చేయాలని సూచించారు. యూరియాకు బదులుగా నానో యూరియా వాడకాన్ని రైతులు అలవాటు చేసుకోవాలని, అది కూడా గ్రాన్యులర్ యూరియా వలె పని చేస్తుందని తెలిపారు. కేసముద్రం మండలంలో యూరియా నిల్వలు 389 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందని, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఆగ్రో రైతు సేవ కేంద్రాల వద్ద 210 మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ దుకాణాల వద్ద 179 మెట్రిక్ టన్నులు యూరియా రైతులకు అందుబాటులో ఉన్నందున రైతులు ఎవరు ఆందోళన చెందువద్దని, విడతలవారీగా మండలానికి యూరియా వస్తున్నందున రైతులు పత్తి, మొక్కజొన్న ఇతర పంటలకు మోతాదులో మాత్రమే వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి వెంకన్న, ఆయా క్లస్టర్ల వ్యవసాయ విస్తరణ అధికారులు లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పరపల్లి హత్య కేసులో నిందితుల అరెస్ట్.

## వివరాలను వెల్లడించిన డిఎస్పి తిరుపతిరావు.



**కేసముద్రం, జులై 26 పల్లెవెలుగు :** భూమి తగాదాల విషయంలో సొంత బావను హత్య చేసిన బావమరిది, హత్యకు సహకరించిన నిందితుడి భార్యను పోలీసులు అరెస్ట్ చేశారు. శనివారం మహబూబాబాద్ రూరల్ సర్కిల్ కార్యాలయంలో సిఐ సర్వయ్య అధ్యక్షతన నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో డిఎస్పి తిరుపతిరావు హత్యకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఉప్పరపల్లి గ్రామానికి చెందిన నేరస్థుడు కొనకొండ మల్లేష్ తన భార్య ఉమా ఇద్దరూ కలిసి మల్లేష్ బావ అయిన కంకల ఉప్పలయ్య(50) మల్లేష్ తండ్రి పేరు మీద ఉన్న మూడు ఎకరాల 10 గుంటల భూమిని మల్లేష్ కు తెలియకుండా ఉప్పలయ్య పేరుమీద, అతని భార్య పేరు మీద, మల్లేష్ అక్కల పేరుమీద రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, ఈ విషయంలో తరచూ వాళ్ళ మధ్య గొడవలు జరుగుతుండేవని డి.ఎస్.పి తెలిపారు. ఈ గొడవలను దృష్టిలో పెట్టుకొని నిందితుడు మల్లేష్, అతని భార్య ఉమ తమ వెంట తెచ్చుకున్న స్టీల్ రాడ్, కత్తి, సలాక్ లతో ఈనెల 23న ఉప్పరపల్లి శివారులో గొర్రెలను మేపుతున్న ఉప్పలయ్యను ఒంటరిగా ఉన్న సమయం చూసి తల మీద గట్టిగా కొట్టడంతో ఉప్పలయ్య అక్కడికక్కడే కిందపడి చనిపోయాడు. ఉప్పలయ్య చనిపోయిన విషయం నిర్ధారించుకొని మారణాయుధాలతో ద్విచక్ర వాహనంపై వెళ్తూ ఊరు చివరన ఉన్న గడ్డివాములో మారణాయుధాలను దాచిపెట్టి వరంగల్ వైపు పారిపోయారని, శనివారం తమ గొడ్డు, గోదా చూసుకోవడానికి ఉప్పరపల్లిలోని వాళ్ళ ఇంటికి వెళ్తుండగా ఉప్పరపల్లి క్రాస్ రోడ్ వద్ద వారిద్దరిని అరెస్టు చేసి, వారి వద్ద నుండి బైక్, ఫోన్, స్టీల్ రాడ్, కత్తి, ఇనుప సువ్వాలను స్వాధీనం చేసుకున్నట్టు డిఎస్పి తెలిపారు. ఈ కేసులో నేరస్తులను సకాలంలో పట్టుకున్న రూరల్ సీఐ సర్వయ్య, కేసముద్రం ఎస్సైలు నరేష్, కరుణాకర్, రవి కిరణ్, దీపిక, పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ అభినందించారు.

# తెలంగాణ జాగృతి సమావేశానికి హాజరైన నాయకులు.



**కేసముద్రం, జులై 26 పల్లెవెలుగు** హైదరాబాద్ లోని కొంపల్లి శ్రీ కన్వెన్షన్ హాల్లో శనివారం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన లీడర్ల సమావేశానికి కేసముద్రం జాగృతి నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత యువతకు లీడర్ లక్షణాలు, బాధ్యతలు, రాజకీయాల గురించి వివరించారు. యువత అంతా ముందుకు రావాలని, రానున్న స్థానిక ఎన్నికలలో యువతే ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా ఉపాధ్యక్షులు, బిఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు గిరగాని శ్యాంసుందర్ గౌడ్, మహబూబాబాద్ జిల్లా బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు గంధసిరి వేణు గౌడ్, బిఆర్ఎస్ యూత్ జిల్లా నాయకులు తొనుపునూరి సాయికృష్ణ, నల్ల కిరణ్, వాంకుడోత్ వెంకట్, కళ్యాణ్, తెలంగాణ జాగృతి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు రూ.5 లక్షలు ఆర్థిక సాయం



**వచ్చేనెల 15లోగా ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలి**

**ఇందిరమ్మ ఇండ్ల సమస్యలు, ఫిర్యాదుల పరిష్కారానికి టోల్ ఫ్రీ నెంబర్**

**వరంగల్ సమగ్రాభివృద్ధికి ప్రత్యేక చర్యలు**

**రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ , ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్-చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

హైదరాబాద్ న్యూస్ టుడే( పల్లెవెలుగు - ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఇండ్ల స్థలాలు లేని అర్హత కలిగిన లబ్దిదారులకు అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వచ్చే నెల 15వ తేదీలోగా కేటాయించాలని, ఇందుకు అర్హులైన లబ్దిదారుల ఎంపికను వెంటనే చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అంపూర్తిగా ఉన్న ఇండ్లను పూర్తిచేసుకోవడానికి ప్రభుత్వమే లబ్దిదారులకు 5 లక్షల రూపాయిలు ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని ప్రకటించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు దరఖాస్తు ఎప్పుడు చేసుకున్నారనేది ముఖ్యం కాదని నిరుపేదలకు ఇండ్లు ఇవ్వడమే ప్రధానమన్నారు. ఇప్పుడు దరఖాస్తు చేసుకున్నాకూడా వాటిని పరిశీలించాలని కలెక్టర్లకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఇసుక, చెల్లింపులు, లబ్దిదారుల ఎంపికలో ఎలాంటి సమస్యలు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శ్రావణ మాసం మొదలైన నేపథ్యంలో త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలు కూడా ఉంటాయని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఫిర్యాదులు, సందేహాలు, సమస్యల పరిష్కారానికి హైదరాబాద్‌లోని హౌసింగ్ కార్యాలయంలో త్వరలో ఒక టోల్ ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటు చేస్తామని తెలపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల ప్రకారం శాసనసభ్యులను భాగస్వామ్యం చేసి ప్రతి మండలంలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలని ఇందుకు సంబంధించిన ప్రణాళికను రూపొందించుకోవాలని కలెక్టర్లకు సూచించారు. వరంగల్ నగర సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా అధికారులు పని చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్-చార్జ్ మంత్రి, రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో శనివారం నాడు వరంగల్ నగర అభివృద్ధిపై పంచాయితీరాజ్ శాఖ మంత్రి శ్రీమతి సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ , ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కలిసి వరంగల్ విమానాశ్రయం, మెగా టెక్స్‌టైల్ పార్క్, భద్రకాళి దేవస్థానం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఔటర్‌రింగ్ రోడ్డు, రైల్వే తదితర అంశాలపై సమీక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనకు అనుగుణంగా చారిత్రాత్మక వరంగల్ నగరాన్ని తెలంగాణ రెండవ రాజధానిగా చేయాలన్ని సంకల్పంతో పనిచేస్తున్నామని గతంలో ఎన్నడూ లేని విధంగా వరంగల్ నగరాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ప్రభుత్వ ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకొని అధికార యంత్రాంగం పనిచేయాలన్నారు. వరంగల్ అభివృద్ధికి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన డి.పి.ఆర్. టెండర్, పనులు ప్రారంభించడానికి, పూర్తి చేయడానికి ఒక లక్ష్యాన్ని నిర్ధేశించుకొని పనిచేయాలని సూచించారు. వరంగల్ ప్రాంత చిరకాల స్వప్నమైన మామునూరు ఎయిర్ పోర్ట్ కల త్వరలో సాకారం కానుందని అయితే ఎయిర్ పోర్ట్‌కు అవసరమైన భూ సేకరణ యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భూ సేకరణకు ఎలాంటి ఆర్ధిక ఇబ్బందులు లేవని రెండు రోజుల క్రితం 205 కోట్ల రూపాయిలను విడుదల చేయడం జరిగిందని ఈ భూ సేకరణకు గ్రీన్ ఛానల్ ద్వారా నిధులు విడుదల చేస్తామన్నారు. కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ కు సంబంధించి అక్కడ రాజీవ్ గాంధీ టౌన్ షిప్‌లో ఆర్ %ఽ% ఆర్ ప్యాకేజీ కింద 1398 మంది లబ్దిదారులను గుర్తించి 863 ప్లాట్లు కేటాయించడం జరిగిందని తెలపారు.



ఈ కాలనీకి సంబంధించి సెప్టెంబర్ నెలాఖరు నాటికి మౌలికసదుపాయాల కల్పన పూర్తికావాలని ఆదేశించారు. అలాగే వెటర్నరీ హాస్పిటల్, ప్రాథమిక పాఠశాల, గ్రామ పంచాయితీ కార్యాలయ భవనం నిర్మించాలని, మెగా టెక్స్‌టైల్ పార్క్‌లో స్థానిక యువతకు ఉపాధి, ఉద్యోగ కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రూ. 4170 కోట్లతో 2057 జనాభాను దృష్టిలో పెట్టుకొని వరంగల్ పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని పనులను వీలైనంత త్వరగా ప్రారంభించడానికి వీలుగా పనులను విభజించుకొని దశల వారీగా చేపట్టాలని సూచించారు. భద్రకాళి ఆలయ మాడవీధులతోపాటు కల్యాణ మండపం, పూజారి నివాసం , విద్యుత్ అలంకరణలను వచ్చే దసరా నాటికి అందుబాటులోకి తెచ్చేవిధంగా ప్రణాళికను రూపొందించుకొని పనిచేయాలని ఆదేశించారు. అమ్మవారి ఆలయ అభివృద్ధి పనుల పర్యవేక్షణకు తానే స్వయంగా వస్తానని చెప్పారు. రోప్‌వే, గ్లాస్‌బ్రిడ్జి తో సహా అన్ని పనులు వచ్చే డిసెంబర్ కల్లా పూర్తిచేయాలన్నారు. భద్రకాళి చెరువు ప్రాంతంలో ఇంతవరకు 3.5 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని తరలించామని, 2.06 కోట్ల రూపాయిల మట్టిని విక్రయించామని అధికారులు తెలిపారు. ఈ వర్షాకాలం పూర్తయిన వెంటనే ఈ చెరువు మట్టిని తరలించాలని మంత్రి సూచించారు. ఆలయంలో యంత్రాల సాయంతో భోజన తయారీ కార్యక్రమాన్ని చేపడతామని దీనికి తగ్గట్టుగా నిర్మాణాలు చేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటనకు అనుగుణంగా వరంగల్ జిల్లాలో క్రికెట్ స్టేడియానికి అవసరమైన భూమిని గుర్తించాలని సూచించారు. హాస్టల్ లో విధ్యార్థులకు, హాస్పిటల్ లో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందేలా చూడడానికి మండలానికి సంబంధించిన ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని తెలిపారు. ఈ సమావేశంలో పార్లమెంట్ సభ్యులు శ్రీ బలరాం నాయిక్, శాసన సభ్యులు శ్రీ కడియం శ్రీహరి, శ్రీ రేవూరి ప్రకాష్ రెడ్డి, , శ్రీ కె.నాగరాజు, శ్రీ గండ్ర సత్యనారాయణ, నాయని రాజేందర్, శాసనమండలి సభ్యులు శ్రీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, శ్రీ బస్వరాజు సారయ్య, శ్రీ అంజిరెడ్డి, శ్రీ బండ ప్రకాష్, వరంగల్ మేయర్ శ్రీమతి గుండు సుధారాణి వివిధ శాఖలకు సంబంధించిన రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు, ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన కలెక్టర్లు, ఎస్పీలు, తదితరులు పాల్గొన్నారు

# జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షుడితో అత్యవసర భేటీ

**రాష్ట్ర కార్యదర్శి ఓడేటి చంద్రశేఖర్**

**ఎన్ హెచ్ ఆర్ సి. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్యతో భేటీ అయిన రాష్ట్ర కార్యదర్శి ఓడేటి చంద్రశేఖర్**



ములుగు జిల్లా బ్యూరో ( పల్లెవెలుగు జూలై 26 : ములుగు జిల్లా లోని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్యను రాష్ట్ర కార్యదర్శి ఓడేటి చంద్రశేఖర్ ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం కేశవాపూర్ గ్రామంలోని వారి నివాసములో భేటీ అయ్యారు. ఇటీవల గుజరాత్, రాజస్థాన్ రాష్ట్ర కమిటీల కార్యక్రమాలకు హాజరై తిరిగి వచ్చిన సందర్భంలో వారిని అభినందించారు. త్వరలో తెలంగాణ రాష్ట్ర కమిటీలో కూడా మార్పు చేర్పులు చేయాలని నిర్ణయించారు. పలు సామాజిక అంశాలపై, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. దేశంలో, రాష్ట్రంలో సంస్థ బలోపేతంపై చంద్రశేఖర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తన నివాసానికి వచ్చిన రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డికి చిరు సత్కారం చేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షులు పేట్టెం రాజు, నాయకులు కోడిపాక రవి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు, ములుగు, వెంకటాపూర్ మండలాల అధ్యక్షులు వీరమల్ల రాము, ఎనబోతుల రాజు, ఓరుగంటి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ 'రెండో అంబేద్కర్' అన్న కాంగ్రెస్ నేత... బీజేపీ విమర్శలు

రాహుల్ గాంధీని 'రెండో అంబేద్కర్' అని అభివర్ణించిన కాంగ్రెస్ ఓబీసీ నేత ఉదిత్ రాజ్ వ్యాఖ్యలపై బీజేపీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. ఈ వ్యాఖ్యలు రాహుల్ గాంధీ ప్రతిష్ఠను పెంచడానికి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రయత్నాలని విమర్శించింది. ఉదిత్ రాజ్, ఒక ప్రముఖ దళిత నాయకుడు, మాజీ ఐపీఎస్ అధికారి, రాహుల్ గాంధీ దేశంలో సామాజిక న్యాయం కోసం చేస్తున్న పోరాటాన్ని నాటి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రస్థానంతో పోల్చారు. "రాహుల్ గాంధీ అంబేద్కర్ వారసత్వాన్ని ముందుకు తీసుకుపోతున్నారు. పేదల, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన అవిశ్రాంతంగా పోరాడుతున్నారు. ఆయన రెండో అంబేద్కర్ అవుతారు" అని రాజ్ వ్యాఖ్యానించారు. అయితే, ఈ వ్యాఖ్యలను బీజేపీ తీవ్రంగా ఖండించింది. బీజేపీ నాయకులు రాజ్ వ్యాఖ్యలను హాస్యాస్పదం అని కొట్టిపారేశారు. ఈ వ్యాఖ్యలతో అంబేద్కర్ ను అవమానించడమే అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. "అంబేద్కర్ ఒక మహోన్నత వ్యక్తి. ఆయన రాజ్యాంగాన్ని రచించి దేశానికి మార్గదర్శనం చేశారు. రాహుల్ గాంధీని ఆయనతో పోల్చడం కేవలం ఓటు రాజకీయాల కోసం చేస్తున్న ప్రయత్నం" అని ఒక బీజేపీ నాయకుడు వ్యాఖ్యానించారు.

# బండారుపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు





ములుగు జిల్లా బ్యూరో, ( పల్లెవెలుగు జూలై 26:

ములుగు జిల్లా రాయిని గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బండారుపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆరోగ్య సిబ్బందితో మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే వ్యాధుల చికిత్సకు సరిపడే మందులను నిల్వ ఉండేటట్లు చూసుకోవాలని, జ్వరంతో బాధపడుతూ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రతి వ్యక్తికి మలేరియా, డెంగ్యూ ఆర్డిటి టెస్టులతో పాటు రక్త పూత నమూనాలను కూడా తీసుకొని పరీక్షించాలని, నీటి నిల్వలలో దోమల లార్వాను గుర్తించి ఆ నీటిని తొలగించాలని, నీటినిలువలపై మూతలు పెట్టుకోవాలని ఇంటి సందర్శన గావించినప్పుడు ఆ ఇంటి యజమానికి అవగాహన కల్పించాలని తెలిపారు. ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు హై రిస్ గర్భిణీ స్త్రీలపై ప్రత్యేక దృష్టిని సారించి, గృహ సందర్శన గావించి, గర్భిణీ స్త్రీలకూ పోషక ఆహార ప్రాముఖ్యతను, ఐరన్ మాత్రలను వాడేటట్లు అవగాహన కలిగించాలని, ఏ. యన్. సి క్లినిక్లను నిర్వహించి వారికి బిపి, బరువు, హిమోగ్లోబిన్ పరీక్షలను నిర్వహించి, సాధారణ ప్రసవాలవల్ల కలిగే లాభాలను, సిజేరియన్ ఆపరేషన్ వల్ల కలిగే నష్టాలను , తల్లిపాల ప్రాముఖ్యతను వివరించాలని తెలిపారు. అటు తరువాత వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించి సరియైన కాలంలో పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలను ఇప్పించి , పిల్లలను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దే ముఖ్యమైన బాధ్యత ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలదే అని, టీకాలు వేసిన పిమ్మట వాటి వివరాలను ఎంసిఎచ్ పోర్టల్ లో నమోదు చేయాలని సిబ్బందికి చెప్పారు. కార్యక్రమంలో డెమో సంపత్ ఎం సి హెచ్ సూపర్వైజర్ సురేష్ బాబు ఆరోగ్య కార్యకర్తలు సత్యనారాయణమ్మ ఉష మరియు ఆశా కార్యకర్త మంజుల పాల్గొన్నారు.

# లింగాపురం ఏ జి ఆర్ బ్యాంక్ చైర్మన్ గా సిద్ధారెడ్డి నాగముని రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి

**కొండారెడ్డి మాట్లాడుతూ లింగాపురం ఏ జి ఆర్ బ్యాంక్ చైర్మన్ గా సిద్ధారెడ్డి నాగముని రెడ్డి మరియు డైరెక్టర్లుగా లక్ష్మీనారాయణమ్మ,రామకృష్ణ గారికి శుభాకాంక్షలు తెలియజేసి సొసైటీని అభివృద్ధి చేసి మంచి పేరు తెచ్చుకోవాలని తెలియజేయడం జరిగింది.**



ప్రొద్దుటూరు మండలం జులై 26 పల్లెవెలుగు లింగాపురం ఏ జి ఆర్ బ్యాంక్ చైర్మన్ గా సిద్ధారెడ్డి నాగముని రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి గారు,మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య గారు,మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి గారు,మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామి రెడ్డి గారు,నాయకులు బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి గారు,నంద్యాల ఆనంద్ భార్గవ్ రెడ్డి గారు,కొత్తపల్లె పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి గారు,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ అన్నవరం రాంమోహన్ రెడ్డి లిలింగాపురం ఏజిఆర్ బ్యాంక్ చైర్మన్ గా సిద్ధారెడ్డి నాగముని రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి కొండారెడ్డి మాట్లాడుతూ లింగాపురం ఏజిఆర్ బ్యాంక్ చైర్మన్ గా సిద్ధారెడ్డి నాగముని రెడ్డి మరియు డైరెక్టర్లుగా లక్ష్మీనారాయణమ్మ,రామకృష్ణ గారికి శుభాకాంక్షలు తెలియజేసి సొసైటీని అభివృద్ధి చేసి మంచి పేరు తెచ్చుకోవాలని తెలియజేయడం జరిగింది. ప్రొద్దుటూరు మండలం లింగాపురం ఏజిఆర్ బ్యాంక్ చైర్మన్ గా సిద్ధారెడ్డి నాగముని రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి ,మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య ,మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి ,మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామి రెడ్డి ,నాయకులు బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి ,నంద్యాల ఆనంద్ భార్గవ్ రెడ్డి ,కొత్తపల్లె పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి ,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ అన్నవరం రాంమోహన్ రెడ్డి గారు,టౌన్ బ్యాంక్ చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి గారు,లింగాపురం సొసైటీ అధికారులు పాల్గొన్నారు.,టౌన్ బ్యాంక్ చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి ,లింగాపురం సొసైటీ అధికారులు పాల్గొన్నారు.లి



# ముంబై-పుణే హైవేపై ట్రక్కు బీభత్సం.. 20 కార్లు నుజ్జునుజ్జు!

**రాయ్‌గఢ్ జిల్లాలోని ఖోపోలి సమీపంలో ఘటన**

**అదపుతప్పిన కంటైనర్ ట్రక్కు బ్రేకులు ఫెయిలవడంతో నియంత్రణ కోల్పోయిన వైనం**




ముంబై-పూణె ఎక్స్‌ప్రెస్‌వేపై శుక్రవారం సాయంత్రం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో కనీసం 19 మందికి గాయాలయ్యాయి. రాయ్‌గఢ్ జిల్లాలోని ఖోపోలి సమీపంలో ఒక కంటైనర్ ట్రక్కు అదుపుతప్పి దాదాపు 20 కార్లను ఢీకొట్టడంతో ఈ ప్రమాదం సంభవించింది. గాయపడిన వారందరినీ వెంటనే నవీ ముంబైలోని వివిధ ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించారు. అయితే, అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని అధికారులు తెలిపారు. ఈ ప్రమాదం ముంబై వైపు వెళ్లే మార్గంలో, కొత్త సొరంగం దాటిన తర్వాత ఫుడ్ మాల్ హొటల్ ప్రాంతానికి సమీపంలో జరిగింది. సాయంత్రం రద్దీ సమయంలో జరిగిన ఈ ఘటనతో హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. పోలీసుల ప్రాథమిక విచారణ ప్రకారం, లోనావాలా ఘాట్ నుంచి కిందకు వస్తున్న ఒక భారీ కంటైనర్ ట్రక్కు బ్రేకులు ఫెయిల్ అవ్వడంతో దాని నియంత్రణ కోల్పోయింది. వేగంగా దూసుకొచ్చిన ట్రక్కు ముందు వెళుతున్న అనేక వాహనాలను వరుసగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు సుమారు 20కి పైగా కార్లు, ఎస్‌యూవీలు ఒకదానికొకటి ఢీకొని నుజ్జునుజ్జు అయ్యాయి. దెబ్బతిన్న వాహనాల్లో బీఎమ్‌డబ్ల్యూ, మెర్సిడెస్ బెంజ్ వంటి కొన్ని ఖరీదైన లగ్జరీ కార్లు కూడా ఉన్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ప్రమాదం జరిగిన తీరును బట్టి వాహనాల ముందు భాగాలు, వెనుక భాగాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. కొన్ని వాహనాలు రోడ్డు పక్కకు దూసుకెళ్లగా, మరికొన్ని వాహనాలు ఒకదానిపై ఒకటి పడిపోయాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానిక పోలీసులు, హైవే పెట్రోలింగ్ బృందాలు, అత్యవసర సేవల సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించడంతో పాటు, దెబ్బతిన్న వాహనాలను రోడ్డుపై నుంచి తొలగించడానికి క్రేన్‌లను ఉపయోగించారు. ప్రమాదం కారణంగా నిలిచిపోయిన ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడానికి అధికారులు తీవ్రంగా శ్రమించారు. ట్రక్కు డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతనికి నిర్వహించిన

వైద్య పరీక్షల్లో మద్యం సేవించలేదని నిర్ధారణ అయ్యింది. ట్రక్కు బ్రేకులు ఎందుకు ఫెయిల్ అయ్యాయి, మరే ఇతర సాంకేతిక లోపాలు ఉన్నాయా అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాదంపై మరింత సమాచారం వెల్లడికావాల్సి ఉంది.

# అభివృద్ధి అంటేనే చంద్రబాబు

అభివృద్ధి పేరు చెబితేనే రాష్ట్ర ప్రజలకు ముఖ్య మంత్రి చంద్రబాబు గుర్తుకొస్తారని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. ఏలూ రులో శుక్రవారం సుపరి పాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతి?థిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులంతా ప్రజలకు అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో తొలిఅడుగు కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారన్నారు. రాష్ట్రంలో 20 వేల కోట్లతో పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ సుస్థిర పాలనే ధ్యేయంగా సీఎం పని చేస్తున్నారన్నారు. మేయర్ నూర్జహాన్ ఏడాది కూటమి పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరించారు. అనంతరం సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యేతో కలిసి మంత్రి అందజేశారు. ఒక మహిళకు వ్యాపారం నిమిత్తం ఎమ్మెల్యే సొంతఖర్చులతో తోపుడు బండిని అందజేశారు. ఏపీ అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, పార్టీ పరిశీలకుడు వల్లి, ఏపీ మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, ఇడా చైర్మన్ శివప్రసాద్, ఏఎంసీ చైర్మన్ పార్థసారథి, డిప్యూటీ మేయర్ దుర్గాభవాని, నగర అధ్యక్షుడు చోడే వెంకటరత్నం, కోఅప్షన్ సభ్యుడు పెదబాబు, పాల్గొన్నారు.



## కేటీఆర్, ఎంపీ సీఎం రమేష్ ఎపిసోడ్‌పై రఘునందన్ ఏమన్నారంటే..

మాజీ మంత్రి కేటీఆర్ ఆంధ్రప్రదేశ్ ఎంపీ సీఎం రమేష్ ఎపిసోడ్‌పై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు (%ఘస్త్రఫ్రబఋఖఅఋఖఅ ఘశీ%) స్పందించారు. ఈ సందర్భంగా కేటీఆర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ అధిష్ఠానంతో చర్చించి ఈ విషయంపై ఓ నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. కేటీఆర్ హెచ్‌సీయూ భూముల విషయంలో బీజేపీ ఎంపీలపై బట్ట కాల్చిమీద వేశారని మండిపడ్డారు. హెచ్‌సీయూ విషయంలో కేటీఆర్ మొదట కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఆ తర్వాత తనపై ఆరోపణలు చేశారని ధ్వజమెత్తారు. ఇవాళ(శనివారం) సంగారెడ్డిలో బీజేపీ ఎంపీ రఘునందన్ రావు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. గత మూడు రోజులుగా ఎక్కడ చూసినా బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ నేతలు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని రఘునందన్ రావు ధ్వజమెత్తారు. నాలుగున్నర దశాబ్దాల్లో బీజేపీ బీసీలకు ఏం చేసిందో తాను చెబుతానని... మరి బీసీలకు కాంగ్రెస్ ఏం చేసిందో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చెబుతారా అని ప్రశ్నించారు. తమ గణాంకాలతో తాను చర్చకు వస్తానని..



ఎక్కడకు రమ్మంటే అక్కడకి వస్తానని సవాల్ విసిరారు. కాంగ్రెస్‌కి చిత్తశుద్ధి ఉంటే మంత్రివర్గం మళ్లీ ఏర్పాటు చేయాలని సూచించారు. 56 శాతం బీసీలు ఉంటే ముగ్గురికి మంత్రి పదవులు ఇవ్వడం కరెక్టేనా అని ప్రశ్నించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి 250 మందిని కాంగ్రెస్ సీఎంలను చేస్తే అందులో 43 మంది ఓబీసీలు ఉన్నారని గుర్తుచేశారు రఘునందన్ రావు. బీజేపీ 68 మంది సీఎంలను చేస్తే అందులో 21 మంది ఓబీసీలు ఉన్నారని రఘునందన్ రావు స్పష్టం చేశారు. 31 శాతం ఓబీసీలను బీజేపీ సీఎంలుగా చేసిందని క్లారిటీ ఇచ్చారు. 17 శాతం మందిని మాత్రమే కాంగ్రెస్ సీఎం చేసిందని చెప్పుకొచ్చారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా లక్ష్మణ్ ఉన్నపుడు కాంగ్రెస్‌లో ఉత్తమ్ కుమార్ రెడ్డి టీపీసీసీ చీఫ్‌గా ఉన్నారని గుర్తుచేశారు. అలాగే బండి సంజయ్ బీజేపీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు రేవంత్‌రెడ్డి టీపీసీసీ చీఫ్‌గా ఉన్నారని తెలిపారు. ఎన్డీఏ కూటమిలో 20 మంది సీఎంలు ఉంటే ఐదుగురు ఓబీసీ, ముగ్గురు ఎస్టీలు, ఇద్దరు మైనార్టీలు సీఎంలుగా ఉన్నారని వెల్లడించారు. మన్మోహన్ సింగ్ కేబినెట్‌లో కేవలం ఇద్దరు ఓబీసీలు మంత్రులుగా ఉన్నారని గుర్తుచేశారు. మోదీ కేబినెట్‌లో 21 మంది ఓబీసీలు మంత్రులుగా ఉన్నారని.. దేశానికి రాష్ట్రపతిగా దళితులను, గిరిజనులను చేసిన ఘనత బీజేపీదని ఉద్ఘాటించారు. తెలంగాణకి రెండు కేంద్ర మంత్రి పదవులు ఇస్తే ఓ బీసీకి మంత్రి పదవి ఇచ్చామని ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు.

# కశ్మీర్‌కు న్యాయం జరిగేదెన్నడు

సరిగ్గా పది సంవత్సరాల క్రితం నేను కశ్మీర్ లోయను సందర్శించాను. విభిన్న జీవన రంగాలకు చెందినవారితో మాటా మంతీ జరిపాను. జర్నలిస్ట్ షుజాత్ బుఖారీ వారిలో ఒకరు. జనవరి 2015లో నేను యాదృచ్ఛికంగా ఢిల్లీలోని ఒక బుక్ షాప్‌లో బుఖారీని కలుసుకోవడం జరిగింది. తన స్వరాష్ట్రాన్ని సందర్శించాలని ఆయన నన్ను కోరారు. అదే ఏడాది ద్వితీయార్ధంలో నేను శ్రీనగర్‌కు వెళ్లాను. ఆ సందర్భంలో కశ్మీర్ గతం, వర్తమానంపై మా ఇరువురి మధ్య సుదీర్ఘంగా చర్చ జరిగింది. ఆ బాధాతప్త భూమి చరిత్రపై నా అవగాహన నిశితమూ ప్రగాఢమూ అయింది. జూన్ 2018లో షుజాత్ బుఖారీ హత్యకు గురయ్యారు. హంతకులు ఎవరు, ఏ ఉద్దేశాలతో వారు ఈ క్రూర చర్యకు పాల్పడింది ఇప్పటికీ వెల్లడి కాలేదు. మరుసటి సంవత్సరం మోదీ ప్రభుత్వం కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పిస్తున్న అధికరణ 370ని రద్దు చేసింది. భారత గణతంత్ర రాజ్య చరిత్రలో ఒక సంపూర్ణ రాష్ట్రాన్ని ఒక కేంద్ర పాలిత ప్రాంతంగా కుదించివేయడం అదే మొదటిసారి. ఆ తరువాత కేంద్ర హోం మంత్రిత్వశాఖ బీజేపీకి పరమ విధేయుడు అయిన ఒకరిని కశ్మీర్‌కు లెఫ్టినెంట్ గవర్నర్‌గా నియమించింది. అధికరణ 370 రద్దు, జమ్మూ%–%కశ్మీర్ ప్రజలకు రాజ్యాంగబద్ధంగా ఇచ్చిన హామీని ఉల్లంఘించడమే. రాజ్యాంగ ద్రోహమది. అయితే న్యూఢిల్లీలో అధికారంలో ఉన్నది భారతీయ జనతా పార్టీ కనుక ఆ చర్య అనూహ్యమైన విషయమేమీ కాదు. కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని రద్దుచేయాలని బీజేపీ దశాబ్దాలుగా డిమాండ్ చేస్తున్నది. ముఖ్యంగా చెప్పవలసిన విషయం ఒకటి ఉన్నది: అధికరణ 370ని రద్దు చేస్తూ జమ్మూ%–%కశ్మీర్‌కు పూర్తి స్థాయి రాష్ట్ర ప్రతిపత్తిని పునరుద్ధరిస్తామని మోదీ ప్రభుత్వం పార్లమెంటులో హామీ ఇచ్చింది. ఆ హామీ ఇచ్చి ఇప్పటికి దాదాపుగా ఆరు సంవత్సరాలు గడిచిపోయాయి. అయితే కశ్మీర్‌కు రాష్ట్ర ప్రతిపత్తి పునరుద్ధరణకు మోదీ ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్టు సూచనలేవీ కానరావడం లేదు. ఉద్యోగిస్వామ్య ఉదాసీనత కారణంగా ఈ జాప్యం జరగడం లేదు, హానికరమైన రాజకీయ ఉద్దేశమే దాని వెనుక ఉన్నదని చెప్పక తప్పదు. బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు నెల రోజులు గడువు మాత్రమే ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం బిహార్ జనాభాలో పదో వంతు మాత్రమే ఉన్న జమ్మూ%–%కశ్మీర్‌లో ఎన్నికల నిర్వహణకు ఐదేళ్ల వ్యవధిని తీసుకున్నది. శాసనసభ నియోజకవర్గాలను పునర్విభజించారు. ఈ చర్య హిందువులు అధికంగా ఉన్న జమ్మూకు అనుకూలంగాను, ముస్లింలు అధికంగా ఉన్న కశ్మీర్‌కు ప్రతికూలంగాను పర్యవసించింది. కశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్‌కు, పీపుల్స్ డెమొక్రాటిక్ పార్టీకి ప్రత్యామ్నాయంగా మూడవ పార్టీనే కాకుండా నాల్గవ పార్టీని సైతం ప్రోత్సహించేందుకు బీజేపీ ప్రయత్నించింది. కశ్మీర్‌లో పత్రికా స్వేచ్ఛను అణచివేశారు. స్వతంత్ర వైఖరితో నిష్పాక్షికంగా వ్యవహరించే పాత్రికేయులను పోలీసులు పలు విధాల వేధించారు, అరెస్ట్ చేశారు, ప్రవాసానికి వెళ్లిపోయేలా బలవంతపెట్టారు. ఎన్నికల ప్రక్రియను తన రాజకీయ ప్రయోజనాలకు వాడుకునేందుకు బీజేపీ చేసిన ఈ ప్రయత్నాలన్నీ అంతిమంగా విఫలమయ్యాయి. నేషనల్ కాన్ఫరెన్స్ విజయం సాధించింది. వాజపేయి నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న ఈ పార్టీని ఇప్పుడు మోదీ నాయకత్వంలోని బీజేపీ తిరస్కరిస్తోంది. కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకు చాలా నెలల ముందు జమ్మూ%–%కశ్మీర్‌కు రాష్ట్ర ప్రతిపత్తిని పునరుద్ధరించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. అయితే ఎన్నికల అనంతరం బీజేపీ అక్కడ ప్రతిపక్షంగా మిగిలిపోవడంతో సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాన్ని పాటించేందుకు మోదీ ప్రభుత్వం శ్రద్ధ చూపడం లేదు. జమ్మూ%–%కశ్మీర్‌కు ఇప్పుడు ప్రజలు ఎన్నుకున్న ముఖ్యమంత్రి%–% ఒమర్ అబ్దుల్లా ఉన్నారు. నేషనల్ కాన్ఫరెన్స్ తమ ఏకైక హిందూ ఎమ్మెల్యేను ఉపముఖ్యమంత్రిగా నియమించింది. ఇది ప్రతీకాత్మక చర్యే అయినప్పటికీ చాలా ప్రాధాన్యమున్న అంశం. అయితే ప్రభావశీల నిర్ణయాలు తీసుకునే అధికారాలు అన్నీ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికకాని లెఫ్టినెంట్ గవర్నర్‌కు మాత్రమే ఉన్నాయి. జమ్మూ%–%కశ్మీర్‌లో శాంతి సామరస్యాల స్థాపనకు, ఆర్థికాభివృద్ధికి ముఖ్యమంత్రి, ఆయన కేబినెట్ చేయగలిగేది ఏమీ లేదు. ఒమర్ అబ్దుల్లా ముఖ్యమంత్రి పదవీ బాధ్యతలు చేపట్టిన క్షణం నుంచి కేంద్రంతో ఘర్షణపడడం కాకుండా రాజీ వైఖరితో, చాలా నమ్రతతో కూడా వ్యవహరిస్తున్నారు. లెఫ్టినెంట్ గవర్నర్‌ను నేరుగా విమర్శించకుండా చాలా జాగ్రత్త పడుతున్నారు. కశ్మీర్‌కు రాష్ట్ర ప్రతిపత్తి పునరుద్ధరించాలని చాలా సౌజన్యశీలంగా కేంద్రానికి పదే పదే విజ్ఞప్తి చేస్తున్నారు. అయితే ఈ నెల ప్రథమార్ధంలో లెఫ్టినెంట్ గవర్నర్‌తో ఆయన నేరుగా తలపడడం అనివార్యమయింది. 13 జూలై 1931న మహారాజా హరిసింగ్ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా కశ్మీరీలు నిరసన ప్రదర్శన నిర్వహించారు. నిరసనకారులపై మహారాజా పోలీసులు జరిపిన కాల్పుల్లో 21 మంది చనిపోయారు. వారి స్మృత్యర్థం ప్రతి ఏటా జూలై 13న కశ్మీర్ లోయ అంతటా అమరవీరుల సంస్మరణ దినంను పాటించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ జూలై 13న అన్ని రాజకీయ పార్టీలకు చెందిన కశ్మీరీలు ఆ 'అమరవీరుల సంస్మరణ దినం'ను పాటించడాన్ని నిరోధిస్తూ లెఫ్టినెంట్ గవర్నర్ ఆదేశాలు జారీ చేశారు. ఆ రోజున ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాను గృహ నిర్బంధంలో ఉంచారు. మరుసటి రోజు ఆ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించేందుకు ఒమర్ అబ్దుల్లా వారిని ఖననం చేసిన శ్మశానానికి గోడదూకి వెళ్లారు. 5 ఆగస్టు 2019 దాకా జమ్మూ%–%కశ్మీర్‌లో 13 జూలై ఒక సాధారణ సెలవుదినంగా ఉండేది. కేంద్ర పాలిత ప్రాంతంగా కుదించివేయబడిన తరువాత సాధారణ సెలవు దినాల జాబితా నుంచి జూలై 13ను తొలగించారు. అందుకు బదులుగా మహరాజా హరిసింగ్ పుట్టిన రోజును సెలవుదినంగా ప్రకటించారు. ఇది ద్వేషపూరిత చర్య. బహుశా, ముస్లింలకు మనస్తాపాన్ని కలిగించేందుకు ఉద్దేశపూర్వకంగా తీసుకున్న మెజారిటీవాద నిర్ణయం. అమరవీరుల సమాధులను సందర్శించేందుకు అనుమతి నిరాకరింపబడిన తరువాత ఒమర్ అబ్దుల్లా ఇలా ట్వీట్ చేశారు:

'జూలై 13 హత్యాకాండ మన జలియన్ వాలా బాగ్. ఆ రోజున తమ ప్రాణాలు అర్పించినవారు బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ప్రాణత్యాగం చేశారు. అప్పుడు కశ్మీర్, బ్రిటిష్ సార్వభౌమాధికార పాలనలో ఉన్నది. ఎంత సిగ్గు చేటు! బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడినవారు ముస్లింలు అయిన కారణంగా గౌరవార్హులు కానివారుగా పరిగణిస్తున్నారు'. ఒమర్ అబ్దుల్లా ట్వీట్‌లో మొదటి వాక్యం కాసింత అతిశయోక్తి అయినా మిగతా వాక్యాలన్నీ సత్యాన్ని చాటాయి. 1857, 1947 మధ్య మహారాజాలు, నవాబులు అందరూ ఎటువంటి మినహాయింపు లేకుండా బ్రిటిష్ పాలకుల కాకారాయుళ్లు. ఆనాటి సంస్థానాల పాలనా ప్రమాణాల ప్రకారం చూసినా మహరాజా హరిసింగ్ క్రూరుడైన నిరంకుశ పాలకుడు. ఆయన పాలనను వ్యతిరేకించిన వారిలో అత్యధికులు ముస్లింలే అయిన కారణంగా జూలై 13ను సెలవు దినాల జాబితా నుంచి తొలగించి ఉంటారని భావించవచ్చు.

కశ్మీర్‌కు రాష్ట్ర ప్రతిపత్తిని పునరుద్ధరించకపోవడం ఒక పవిత్ర హామీని మోదీ ప్రభుత్వం ఉల్లంఘించడమే. కశ్మీరీలను అగౌరవపరచడం ఈ ఒక్క అంశానికి మాత్రమే పరిమితమైనది కాదు. ప్రభుత్వంలో భాగం కాని భారతీయులు సైతం కశ్మీరీలకు జరుగుతున్న అవమానాలకు బాధ్యులే. 12 ఆగస్టు 2019న కశ్మీర్ లోయ పెట్టుబడులు పెట్టే విషయమై తమ గ్రూపు ఒక ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను నియమించనున్నదని రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేశ్ అంబానీ ప్రకటించారు. ఇది ఇంతవరకు కార్యరూపం ధరించనే లేదు. కశ్మీరీల దుస్థితికి మీడియాను కూడా తప్పుపట్టవలసి ఉన్నది. ముఖ్యంగా జాతీయ రాజధాని ప్రాంతంలోని పత్రికలు, టీవీ ఛానెల్స్ ప్రభుత్వానికి విధేయంగా వ్యవహరిస్తూ కశ్మీర్‌లో సంభవిస్తున్న సంఘటనలపై వాస్తవాలు వెల్లడించడంలేదు. 5 ఆగస్టు 2019 నుంచి మోదీ ప్రభుత్వం చేపట్టిన లేదా చేపట్టని చర్య ప్రతిదీ స్వేచ్ఛాయుత, ఆత్మగౌరవ పౌరులుగా కాకుండా పూర్తి విధేయతతో వ్యవహరించాలని కశ్మీరీలకు స్పష్టం చేస్తోంది. కశ్మీర్ వెలుపల సువిశాల భారతదేశంలోని ఆమ్ ఆద్మీలు సైతం కశ్మీర్ పట్ల శతృత్వ వైఖరిని ప్రదర్శిస్తున్నారు. కశ్మీరీ విద్యార్థులను వేధింపులకు లోను చేస్తూ విద్యాభ్యాసాన్ని విరమించుకుని వెళ్లిపోయేలా చేస్తున్నారు.

పహల్గామ్ హత్యాకాండలో కశ్మీరీలు తమ ప్రాణాలను లెక్కచేయకుండా సాహసోపేతంగా పర్యాటకులను కాపాడారన్న కృతజ్ఞతా భావం సగటు భారతీయులలో కానరాకపోవడం దురదృష్టకరం కాదా? సామాజిక మాధ్యమాలలో మన సహచర పౌరులు అయిన కశ్మీరీలను ముస్లింలు అయిన కారణంగా దేశభక్తి ప్రపూరితులు కారనే ప్రచారం జరుగుతోంది. కశ్మీర్ విషయంలో పాకిస్థాన్ వాదనకు ఒకప్పుడు స్వల్ప సానుకూలత ఉండేది. అయితే భారత్‌కు వ్యతిరేకంగా ఉగ్రవాదులకు మద్దతునిచ్చి, ఉగ్రవాద హింసాకాండను అదేపనిగా ప్రోత్సహించిన కారణంగా కశ్మీర్, కశ్మీరీలపై ఆ దేశానికి ఏదైనా హక్కు ఉంటే అది చాలా కాలం క్రితమే నైతికంగా రద్దయిపోయింది.

ఆ సుందరభూమిపై భారత్‌కు ఎటువంటి మినహాయింపులు లేని సార్వభౌమత్వం సమకూరాలంటే కశ్మీర్ ప్రజలకు కేంద్రంలోని ప్రభుత్వాలు చేసిన వాగ్దానాలు నెరవేర్చాలి. కశ్మీర్‌కు తక్షణమే రాష్ట్ర ప్రతిపత్తిని పునరుద్ధరించడం అందుకు విధిగా వేయవలసిన మొదటి అడుగు.

అదే సమయంలో, భారత గణతంత్ర రాజ్యంలో తాము ఎటువంటి వివక్షలకు గురికాని సంపూర్ణ, గౌరవప్రదమైన భాగస్వాములమనే భావన కశ్మీరీల మనసుల్లో నెలకొనేందుకు మనం మరెంతో చేయవలసి ఉన్నది.

## వరంగల్ నగరాన్ని తెలంగాణకు రెండో రాజధానిగా చేద్దాం: కొండా సురేఖ

**వరంగల్ నగర అభివృద్ధిపై సమీక్ష నిర్వహించిన మంత్రి కొండా సురేఖ**

**మామునూరు విమానాశ్రయానికి నిధులు కేటాయించినట్లు వెల్లడి**

**రెండో రాజధానిగా చేయాలన్న సంకల్పంతో పని చేయాలని సూచన**




తెలంగాణ రాష్ట్రానికి వరంగల్ నగరాన్ని రెండో రాజధానిగా చేద్దామని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ అధికారులకు సూచించారు. వరంగల్ జిల్లా ప్రగతికి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా సమీక్ష సమావేశంలో మంత్రి ఈ కీలక సూచనలు చేశారు. వరంగల్ నగర అభివృద్ధి, వరంగల్ విమానాశ్రయం, మెగా టెక్స్‌టైల్ పార్క్, భద్రకాళి దేవస్థానం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఔటర్ రింగ్ రోడ్డు, రైల్వే తదితర అంశాలపై మంత్రులు సంయుక్తంగా సమీక్షించారు. మామునూరు విమానాశ్రయానికి నిధులు కేటాయించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. విమానాశ్రయానికి అవసరమైన పనులపై దృష్టి సారించాలని మంత్రి సూచించారు. వెటర్నరీ ఆసుపత్రులను కలెక్టర్లు, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా పరిశీలించాలని మంత్రి అన్నారు. వరంగల్ నగర సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా అధికారులు పని చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా చారిత్రాత్మక వరంగల్ నగరాన్ని తెలంగాణ రెండవ రాజధానిగా చేయాలన్న సంకల్పంతో పనిచేయాలని మంత్రి కొండా సురేఖ అన్నారు. వరంగల్ నగర అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని ఆమె అన్నారు. వరంగల్ ప్రాంత ప్రజల చిరకాల స్వప్నమైన మామునూరు విమానాశ్రయం కల త్వరలో సాకారం కానుందని అన్నారు. భూసేకరణకు ఇబ్బందులు లేకుండా నిధులు విడుదల చేసినట్లు ఆమె తెలిపారు.

## శ్మశానం నుంచి మాయమవుతున్న మృతదేహాలు!

ఒడిశాలోని భద్రక్ జిల్లా భండారీ పీఎస్ పరిధిలో ఉన్న మణినాథ్ పూర్ గ్రామంలో విస్మయకర సంఘటనలు జరుగుతున్నాయి. ఇక్కడి శ్మశానం నుంచి మృతదేహాలు మాయమవుతున్నాయి. దీనిపై గ్రామస్థుల ఫిర్యాదుతో పోలీసులు రంగంలోకి దిగారు. గత కొన్ని వారాల వ్యవధిలోనే 4 మృతదేహాలు గల్లంతవడం అందరినీ ఆందోళనకు గురిచేస్తోంది. 2017 నుంచి చూస్తే, ఈ శ్మశానవాటికలో మొత్తం 15 మృతదేహాలు మాయమయ్యాయి. ఇటీవలే ఓ మహిళ చనిపోగా, ఆమెను పూడ్చిపెట్టారు. దశ దిన కర్మల కోసం 10వ రోజున కుటుంబ సభ్యులు వెళ్లి చూడగా, అక్కడ తవ్వకం జరిగి ఉండడం గమనించారు. మృతదేహం కనిపించకపోవడంతో వారు నివ్వెరపోయారు. అయితే, దీని వెనుక ప్రైవేటు వైద్య కళాశాలల మాఫియా ఉండొచ్చని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

## ఆసియా కప్ వేదిక ఖరారు... టోర్నీ ఎప్పుడు, ఎక్కడంటే...!

ఆసియా కప్ 2025 తేదీలు ఖరారయ్యాయి. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ 9న ప్రారంభమై సెప్టెంబర్ 28న ముగుస్తుంది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)లో ఈ టోర్నమెంట్ నిర్వహించనున్నారు. దుబాయ్, అబుదాబి నగరాలు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. ఈసారి ఆసియా కప్ ఆతిథ్య హక్కులు భారత్ వే అయినప్పటికీ... తటస్థ వేదికలో (యూఏఈ) ఈ ఈవెంట్‌ను నిర్వహించడానికి బీసీసీఐ అంగీకరించింది. ఆసియా కప్‌లో మొత్తం 8 జట్లు పాల్గొంటాయి. భారత్, శ్రీలంక, పాకిస్థాన్, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, హాంకాంగ్, యూఏఈ, ఒమన్ జట్లు ఈ టోర్నీలో తలపడనున్నాయి. ఈ టోర్నమెంట్ టీ20 ఫార్మాట్‌లో జరుగుతుంది. కాగా, ఈ టోర్నీలో చిరకాల ప్రత్యర్థులు భారత్ , పాకిస్థాన్ ఒకే గ్రూపులో ఉండే అవకాశం ఉంది. ఒకవేళ ఈ రెండు జట్లు ఒకే గ్రూప్ లో ఉంటే... లీగ్ దశలో ఒకసారి, సూపర్-4 రౌండ్‌లో మరోసారి తలపడతాయి. కుదిరితే ఈ రెండు జట్లే ఫైనల్లోనూ ఆడే అవకాశం ఉంది.

## ఏపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ఉభయ సభల సంయుక్త కమిటీల ఏర్పాటు...

ఆంధ్రప్రదేశ్ శాసనసభ, శాసనమండలి సంయుక్త కమిటీలను నేడు ప్రకటించారు. 2025-26 గానుఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కూడిన సంయుక్త కమిటీలను అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేను రాజు ప్రకటించారు. సదుపాయాల కమిటీ, వన్యప్రాణులు, పర్యావరణ పరిరక్షణ కమిటీ, అనసూచిత వర్ణముల సంక్షేమ కమిటీ, అనుసూచిత జాతుల సంక్షేమ కమిటీ, అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ కమిటీ, మహిళా శిశు సంక్షేమం, వికలాంగులు, మరియు వయోవృద్ధుల సంక్షేమ కమిటీ, అనుగత చట్ట నిర్మాణ కమిటీ, వెనుకబడిన వర్గాల సంక్షేమ కమిటీ, గ్రంథాలయ కమిటీలను ఏర్పాటు చేశారు.

**ఆయా కమిటీలకు చైర్మన్లు/చైర్ పర్సన్లు వీరే...** 1. సదుపాయాల కమిటీ- అయ్యన్నపాత్రుడు 2. వన్యప్రాణులు, పర్యావరణ పరిరక్షణ కమిటీ- అయ్యన్నపాత్రుడు 3. అనసూచిత వర్ణముల సంక్షేమ కమిటీ- కుమార్ రాజా వర్ల 4. అనుసూచిత జాతుల సంక్షేమ కమిటీ- మిరియాల శిరీషా దేవి 5. అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ కమిటీ- మహ్మద్ నజీర్ అహ్మద్ 6. మహిళా శిశు సంక్షేమం, వికలాంగులు, మరియు వయోవృద్ధుల సంక్షేమ కమిటీ- గౌరు చరితారెడ్డి 7. అనుగత చట్ట నిర్మాణ కమిటీ- తోట త్రిమూర్తులు 8. వెనుకబడిన వర్గాల సంక్షేమ కమిటీ- బీదా రవిచంద్ర 9. గ్రంథాలయ కమిటీ- పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి

## ఉపాధ్యాయులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త!

ఉపాధ్యాయ లోకానికి తెలంగాణ ప్రభుత్వం శుభవార్త అందించింది. ఉపాధ్యాయుల పదోన్నతులకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత ఫైలుపై సంతకం చేశారు. దీనితో ఎస్జీటీలు, స్కూల్ అసిస్టెంట్లకు త్వరలో పదోన్నతులు లభించనున్నాయి. రానున్న రెండు రోజుల్లో దీనికి సంబంధించిన షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్రంలో అర్హత కలిగిన పలువురు ఉపాధ్యాయులు పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పదోన్నతులు కల్పిస్తామని హామీ ఇచ్చింది. ఇప్పుడు ఆ హామీని నెరవేర్చే దిశగా అడుగులు వేస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 2,000 మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు లభించే అవకాశం ఉంది. స్కూల్ అసిస్టెంట్లు గెజిటెడ్ హెడ్‌మాస్టరుగా పదోన్నతి పొందనున్నారు. పదవీ విరమణల కారణంగా దాదాపు 750 గెజిటెడ్ హెచ్ఎం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ పోస్టులను స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతులు కల్పించడం ద్వారా భర్తీ చేయనున్నారు. తద్వారా ఖాళీ అయ్యే స్కూల్ అసిస్టెంట్ల పోస్టులను ఎస్జీటీలతో భర్తీ చేస్తారు.




printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com